జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శుక్రవారం 14 నవంబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 249 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , కార్తిక మాసము , దక్షిణాయణము , శరద్ రుతువు , సూర్యోదయం : 06:16 AM , సూర్యాస్తమయం : 05:51 PM. దిన ఆనందాది యోగము : సిద్ధి యోగము , ఫలితము: ధనప్రాప్తి , దైవ దర్శనము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## ఐదు రాష్ట్రాల్లో ఎన్ఐఎ సోదాలు

**అల్‌ఖైదాతో సంబంధం ఉన్న బంగ్లాదేశీయుల గుర్తింపు**

న్యూఢిల్లీ,నవంబర్13(ప్రజాజ్యోతి): జాతీయ దర్యాప్తు సంస్థ గురువారం ఐదు రాష్ట్రాల్లో దాడులు నిర్వహించింది. అల్ ఖైదా గుజరాత్ ఉగ్రవాద కుట్రలో అక్రమ బంగ్లాదేశ్ వలసదారుల ప్రమేయం ఉన్నట్లుగా

మిగతా1 2లో..

## ప్రభుత్వ టీచర్లు టెట్ పాస్ కావాల్సిందే

స్పష్టం చేసిన తెలంగాణ ప్రభుత్వం

హైదరాబాద్,నవంబర్13(ప్రజాజ్యోతి): టీచర్లకు ప్రభుత్వం షాక్ ఇచ్చింది. తెలంగాణలో ఇకపై సర్వీస్ టీచర్లు సైతం టెట్ క్వాలిఫై కావాల్సిందేనని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ

మిగతా 2లో..




## పెట్టుబడులకు గమ్యస్థానంగా

# హైదరాబాద్

### ఇక్కడ పెట్టుబడులకు భద్రతకు ప్రభుత్వం హామీ

- వేగవంతమైన వృద్ధి రేటుతో ఉన్న రాష్ట్రం తెలంగాణ
- అధికారంలో ఎవరున్నా వన్నె తగ్గని హైదరాబాద్ బ్రాండ్
- అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో ఫ్యూచర్ సిటీ నిర్మాణం
- ఆఫ్‌షోర్ క్యాంపస్‌లు ఏర్పాటుకు హైదరాబాద్ అనుకూలం
- హైదరాబాద్‌లో రోడ్లకు ప్రముఖ కంపెనీల పేర్లు
- ఢిల్లీ అమెరికన్- ఇండియా సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి



న్యూఢిల్లీ,నవంబర్13(ప్రజాజ్యోతి): హైదరాబాద్ ప్రపంచవ్యాప్త పెట్టుబడిదారులకు ఉత్తమ గమ్యస్థానమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. అంతర్జాతీయ స్థాయి మౌలిక వసతులు, పరిశ్రమలకు అనువైన వాతావరణం, భద్రతకు ఎటువంటి ఢోకా లేకుండా భౌగోళికంగా కేంద్ర స్థానంలో హైదరాబాద్ ఉందన్నారు. భారతదేశంలో పెట్టుబడులకు హైదరాబాద్ ముఖ ద్వారమని సీఎం తెలిపారు. జీసీసీలకు గృమస్థానంగా ఉన్న హైదరాబాద్‌లో పెట్టుబడులకు ముందుకు రావాలని సీఎం పారిశ్రామికవేత్తలను ఆహ్వానించారు. దేశంలోనే పెద్ద సంఖ్యలో యువత, వేగవంతమైన వృద్ధి రేటుతో ఉన్న రాష్ట్రం తెలంగాణ అని ముఖ్యమంత్రి అన్నారు. ఢిల్లిలో గురువారం జరిగిన అమెరికా సంయుక్త రాష్ట్రాలు– భారతదేశం వ్యూహాత్మక భాగస్వామ్య సదస్సులో ముఖ్యమంత్రి ప్రసంగించారు. తెలంగాణలో గత 35 ఏళ్లుగా కాంగ్రెస్‌తో పాటు అనేక పార్టీలు ప్రభుత్వాలకు సారథ్యం వహించినా పెట్టుబడులకు, పెట్టుబడిదారులకు అందరూ మద్దతుగా నిలిచారని ముఖ్యమంత్రి వివరించారు. మహిళా సాధికారిత, నాణ్యమైన విద్య, యువతకు నైపుణ్య శిక్షణ,

మిగతా 2లో..

## జూబ్లీహిల్స్ ఫలితంతో రాజకీయ పార్టీల

# భవిష్యత్

హోరాహోరీగా పోరాడిన కాంగ్రెస్, బీఆర్ఎస్, బిజెపి

గెలుపుపై ఎవరి అంచనాలు వారివే..

### ఎగ్జిట్ పోల్ సర్వేతో కాంగ్రెస్‌లో ఉత్సాహం



హైదరాబాద్,నవంబర్13(ప్రజాజ్యోతి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితం మరో 24 గంటల్లో తేలనుంది. అధికార, విపక్షాల మధ్య నువ్వా నేనా అన్నట్లు సాగిన సిట్టింగ్ స్థానాన్ని నిలుపుకోవాలని బీఆర్ఎస్, ఎలాగైనా జూబ్లీహిల్స్‌పై జెండా ఎగురవేయాలని కాంగ్రెస్ సర్వశక్తులూ ఒడ్డి పోరాడాయి. సుమారు నెలరోజుల పాటు పార్టీలు తమ నాయకత్వాన్ని నియోజకవర్గంలో మోహరించాయి. విమర్శలు, ప్రతివిమర్శలు, సవాళ్లు, ప్రతిసవాళ్లతో రాష్ట్ర వ్యాప్తంగా ఉత్కంఠ రేపిన జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో గెలిచేదెవరో శుక్రవారం తేలనుంది. ఎగ్జిట్ పోల్ సర్వేతో కాంగ్రెస్‌లో ఉత్సాహం నెలకొంది. పార్టీ అభ్యర్థి గెలుపు ఖాయమని ధీమాలో అధికార కాంగ్రెస్ ఉంది. అధికార, విపక్షాల మధ్య నువ్వా నేనా అన్నట్లు సాగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితం రాజకీయ పార్టీల

మిగతా 2లో..

## జూబ్లీహిల్స్ కౌంటింగ్‌కు ఏర్పాట్లు పూర్తి

- కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో లెక్కింపు
- పోస్టల్ బ్యాలెట్‌తో ఓట్ల లెక్కింపు ప్రారంభం
- 42 టేబుళ్లు ఏర్పాటు చేసినట్లు ఆర్వో కర్ణన్ వెల్లడి

హైదరాబాద్,నవంబర్13(ప్రజాజ్యోతి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఓట్ల లెక్కింపునకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని ఆర్వో కర్ణన్ తెలిపారు. యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలోని డీఆర్సీ సెంటర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. శుక్రవారం ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్‌తో ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది. 407 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన ఓట్లు లెక్కిస్తాం. మొత్తం 58 మంది అభ్యర్థులు ఉన్నందున ప్రత్యేక అనుమతి తీసుకుని లెక్కింపునకు 42 టేబుళ్లు ఏర్పాటు చేశారు. 10 రౌండ్లలో కౌంటింగ్ పూర్తిచేస్తామని తెలిపారు.. కౌంటింగ్‌కు మొత్తం

మిగతా 2లో..

## పేలుడు ఘటనలో 13కు చేరిన

# మృతుల సంఖ్య

### చికిత్స పొందుతూ మరొకరు మృతి

- ఎర్రకోట వద్ద ఎగిరిపడ్డ చేయి గుర్తింపు
- దాదాపు 300 మీటర్ల దూరంలో లభ్యం
- ఛిద్రమైన దేహాల గుర్తింపులో ఫోరెన్సిక్ విభాగం
- హైదరాబాద్‌లో హై అలర్ట్
- సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో ముమ్మర తనిఖీలు
- పర్యాటక ప్రాంతాలు, షాపింగ్ మాల్స్‌లోనూ సోదాలు



న్యూఢిల్లీ,నవంబర్13(ప్రజాజ్యోతి): దేశ రాజధాని ఢిల్లీలో పేలుడు ఘటనలో మృతుల సంఖ్య పెరిగింది. లోక్‌నాయక్ జయప్రకాష్ నారాయణ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరో వ్యక్తి మరణించారు. దీంతో పేలుడు ఘటనలో మరణించిన వారి సంఖ్య 13కి పెరిగింది. సోమవారం సాయంత్రం ఢిల్లీలోని చారిత్రక కట్టడం ఎర్రకోట సమీపంలో భారీ పేలుడు సంభవించిన విషయం తెలిసిందే. సాయంత్రం 7 గంటల సమయంలో భారీ శబ్దంతో పేలుడు జరిగింది. ఈ ఘటనలో అక్కడికక్కడే తొమ్మిది మంది మరణించారు.

మిగతా 12లో..

## తెలంగాణ టెట్ నోటిఫికేషన్ విడుదల

హైదరాబాద్,నవంబర్13(ప్రజాజ్యోతి): తెలంగాణలో టెట్ నోటిఫికేషన్ విడుదలయింది. నవంబర్ 15వ తేదీ నుంచి అభ్యర్థుల నుంచి ఈ దరఖాస్తులు స్వీకరిస్తారు. ఈ దరఖాస్తులు స్వీకరణకు తుది గడువు నవంబర్ 29వ తేదీతో ముగియనుంది. జనవరి 3 నుంచి

మిగతా 12లో..

## సుప్రీం ఆదేశాలను పాటించని

# స్పీకర్

- ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసులో పూర్తికాని విచారణ
- మరోమారు సుప్రీంలో కేసు వేసిన బిఆర్ఎస్
- సోమవారం విచారణ చేపడతామన్న సుప్రీం



న్యూఢిల్లీ,నవంబర్13(ప్రజాజ్యోతి): తెలంగాణ రాజకీయాల్లో మరోమారు ఉత్కంఠత మొదలయ్యింది. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ విచారణలో స్పీకర్ కోర్టు ధిక్కరణకు పాల్డ్దారని బిఆర్ఎస్ సుప్రీంలో కేసు దాఖలు చేసింది. అయితే అంతకు ముందే ఎమ్మెల్యేల ఫిరాయింపు విచారణపై స్పీకర్ సుప్రీంను గడువు కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. ఈ క్రమంలో పార్టీ మారిన ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసుతో పాటు అన్నింటిపై సోమవారం విచారణ జరుపుతామని సుప్రీంకోర్టు తెలిపింది. ఈ కేసు రాష్ట్ర రాజకీయ భవిష్యత్తును, శాసనసభ పటిష్టతను ప్రభావితం

మిగతా 2లో..

## కౌంటర్ దాఖలు చేయడంలో నిర్లక్ష్యం

ప్రభుత్వం తీరుపై మండిపడ్డ హైకోర్టు

హైదరాబాద్, నవంబర్13(ప్రజాజ్యోతి): తెలంగాణ ప్రభుత్వంపై హైకోర్టు సీరియస్ అయింది. చాలా కేసుల్లో నిర్దేశిత గడువులోపు.. కౌంటర్

మిగతా 12లో..

## నేడు బీహార్ ఎన్నికల ఫలితాలు

- ఎగ్జిట్ పోల్ ఫలితాలు ఫలిస్తాయా?
- మరోమారు నితీశ్ సిఎం అయ్యేనా!?
- ఎన్నికల ఓట్ల లెక్కింపుకు రంగం సిద్ధం
- 8గంటలకు పోస్టల్ బ్యాలెట్‌తో ప్రారంభం
- పలు రాష్ట్రాల్లో ఉప ఎన్నికల ఓట్ల లెక్కింపు

పాట్నా,నవంబర్13(ప్రజాజ్యోతి): దేశవ్యాప్తంగా ఉత్కంఠ రేపుతున్న బిహార్ ఎన్నికల ఫలితాలు శుక్రవారం విడుదల కానున్నాయి. సీఎం నితీశ్ కుమార్ తన

మిగతా 12లో..

## ప్రభుత్వ పాఠశాలల్లో ఫీజులు కడతా..

విద్యార్థుల టెన్త్ పరీక్ష ఫీజు చెల్లిస్తానన్న కిషన్ రెడ్డి

హైదరాబాద్, నవంబర్13(ప్రజాజ్యోతి): కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తన ఉదారతను చాటుకున్నారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న

మిగతా 12లో..

## పెరుగుతున్న

# చలి తీవ్రత

### సిర్పూర్‌లో అత్యంత కనిష్టంగా 7.1 డిగ్రీలు

### అప్రమత్తంగా ఉండాలని వైద్యుల హెచ్చరిక



హైదరాబాద్/ఆదిలాబాద్, నవంబర్13(ప్రజాజ్యోతి): రాష్ట్రంలో చలి తీవ్రత రోజురోజుకు పెరిగిపోతున్నది. రాత్రి వేళల్లో ఉష్ణోగ్రతలు పడిపోతుండటంతో చలిలో ప్రజలు వణికిపోతున్నారు. ఏజెన్సీ గ్రామాల్లో సింగిల్ డిజిట్‌కు ఉష్ణోగ్రతలు పడిపోయాయి. గురువారం ఉదయం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్‌లో రాష్ట్రంలోనే అత్యంత కనిష్ఠంగా 7.1 డిగ్రీలుగా నమోదయింది. ఇక తిర్యాణిలో 8.2 డిగ్రీలు నమోదయింది. దీంతో ప్రజలు ఇండ్ల నుంచి బయటకు రావాలంటేనే భయపడుతున్నారు. ఉదయం 8 గంటలు దాటినప్పటికీ చలి తీవ్రత తగ్గకపోవడంతో స్కూళ్లు, కార్యాలయాలు, రోజువారీ పనుల నిమిత్తం బయటకు వెళ్లేవారు ఇబ్బంది పడుతున్నారు. ఇక హైదరాబాద్‌లో అతితక్కువగా హెచ్‌సీయూలో 11.8 డిగ్రీలు రికార్డయింది. రాజేంద్రనగర్‌లో 12.9, మారేడుపల్లిలో 13.6 డిగ్రీల రికార్డయింది. ఉదయం 6 గంటల సమయంలో నగర శివార్లలోని ఇబ్రహీంపట్నలో 11.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు

మిగతా 2లో..

# సంపాదకీయం

## ఓటు బ్యాంకు రాజకీయాలతో ప్రమాదం !

భారతదేశ విచ్ఛిన్నమే ఉగ్రవాదుల లక్ష్యంగా ఉంది. దేశాన్ని మతపరంగా మరోమారు విభజించే కుట్రలు సాగుతున్నాయి. ఈ ప్రమాదం పసిగట్టి మన పాలన సాగాలి. ఒకవైపు పాక్ ఉగ్రదాడులను ఎగదోస్తుండగా, ఇప్పుడు బంగ్లాదేశ్ కూడా ఇందుకు తోడయ్యింది. అక్రమ వలసలను నిరోధించే చర్యలను అడ్డుకుంటున్న వారు దేశద్రోహ కుట్రలను గుర్తించడం లేదు. ఓటుబ్యాంక్ రాజకీయాల కోసం ఓట్ల సమీక్షను కూడా తప్పు పడుతున్నారు. ఓట్ల రాజకీయంలో దేశం ఎలా దెబ్బతింటున్నదో వీరికి అర్థం కావడం లేదు. సరిహద్దుల నుంచి అక్రమంగా వస్తున్న చొరబాటుదారులకు ఆధార్ కార్డులు వచ్చేస్తున్నాయి. ఓటర్లుగా నమోదు అవుతున్నారు. తరవాత రేషన్ కార్డులు కూడా వచ్చేస్తున్నాయి. ఇప్పుడు ఇలా లక్షల్లో మనదేశంలో తిష్టవేశారు. వీరందరిని గుర్తించి ఏరిపారేయాలి. వీరితో దేశంలో అస్థిరత ఏర్పడుతోంది. దీనిని సరిహద్దు రాష్ట్రాల పాలకులు అసలు సమస్యగా గుర్తించడం లేదు. దీనిని అడ్డుకోవాలని చూస్తే హిందుత్వవాదులుగా ముద్రవేసి విమర్శలు చేస్తున్నారు. దేశంలో రాజకీయ పార్టీలు అధికారమే లక్ష్యంగా రాజకీయ చదరంగం ఆడుతున్నాయి. ఎర్రకోట ఘటన నిఘా వైఫల్యమని, పార్లమెంటులో చర్చించాలని చెబుతున్న వారు గతంలో జరిగిన వాటికి సమాధానం చెప్పాలి. జాతి ఐక్యంగా ఉండాల్సిన సమయంలో రాజకీయ నేతల నీచ రాజకీయాలను ప్రతి ఒక్కరూ ఎండగట్టాల్సిందే. ఇకపోతే రాజధాని ఢిల్లీలోని చారిత్రాత్మక ఎర్రకోట సమీపంలో బాంబుపేలుడు ఘటనలో13 మంది ప్రాణాలు కోల్పోవడం, అనేక మంది క్షతగాత్రులు కావడం అత్యంత విషాదకరం. ఈ ఘటనపై ఇప్పుడు అనేక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. కేవలం భారతదేశాన్ని లక్ష్యంగా చేసుకుని ఉగ్రమూకలు ఇక్కడ మారణకాండకు తెగిస్తున్నాయన్నది సుస్పష్టం. వైద్యులుగా ప్రాణాలు పోయాల్సిన వారు దగుల్బాజీలుగా మారారు. అలాగే మహిళా వైద్యురాలు సహితం ఇందులో భాగస్వామ్యం అయ్యిందంటే వారు ఎంతటి దుర్మార్గులో అర్థం చేసుకోవాలి. ఇకపోతే ఆహార పదార్థాల్లో విషం కలిపి చంపాలని కూడా ప్రయత్నం చేసిన తీరు బయటపడింది. ఈ క్రమంలో దర్యాప్తు సంస్థలు కూపీ లాగుతున్నాకొద్దీ అనేక విషయాలు బయటకు వస్తున్నాయి. ఇస్లామిక్ టెర్రరిస్టులు మరాణ కాండకు తెగబడితే సహించాలన్న ధోరణిలో ఉన్నారు. ఈ దేశాన్ని ఇప్పటికే ముక్కలు చేశారు. భారత్ నుంచి విడివడ్డ పాక్, బంగ్లాదేశ్‌లో భారత వ్యతిరేక కార్యకలాపాలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇలాంటి వారిని మంచిచేసుకోవడం అన్నది అసాధ్యం. మతం ముసుగులో మారణహోమం చేయాలనుకున్న వారిని మార్చలేం. అలాంటి వారిని ఏరిపారుయడమే విధానం కావాలి. ఇక ఢిల్లీ పేలుళ్ల కుట్రలను శోధించిన కొద్దీ అనేక విషయాలు బయటకు వస్తున్నాయి. ఉగ్రవాదులకు శిక్షణ ఇచ్చి, ఆత్మాహుతి బాంబర్లుగా తయారు చేసి, రక్తపాతం సృష్టించడమే వారి మతవిధానంగా, ఆచారంగా భావిస్తున్నారు. ఫరీదాబాద్ ఉగ్రపథకంలో కుట్రదారులకు విదేశీ సంబంధాలపై అధికారులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా తాజాగా కీలక విషయం వెలుగులోకి వచ్చింది. తుర్కియేలోని 'ఉకాసా' అనే హ్యాండ్లర్‌తో ఈ మాడ్యూల్ టచ్‌లో ఉన్నట్లు నిఘా వర్గాలు కనుగొన్నాయి. ఈ మేరకు మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. ఉకాసా అంటే అరబిక్‌లో స్పైడర్. ఫరీదాబాద్ మాడ్యుల్, ఉగ్రసంస్థ జైషే మహ్మద్‌తో పాటు అన్సర్ ఘజ్వత్- ఉల్ హింద్ అనే సంస్థల నిర్వాహకులకు ఈ ఉకాసాతో ప్రత్యక్ష సంబంధాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఆన్‌లైన్ మెసేజింగ్ ప్లాట్‌ఫామ్‌లో డాక్టర్ ఉమర్‌తో పాటు అతడి సహచరులు ఈ ఉకాసా హ్యాండ్లర్‌తో సంభాషించి నట్లు నిఘా వర్గాలు గుర్తించాయి. డాక్టర్ ఉమర్ తో సహా పలువురు 2022లో తుర్కియేలో పర్యటించినట్లు అధికారులు గుర్తించారు. ఈ క్రమంలో అంకారాలో వారు రెండు వారాలు ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో ఈ హ్యాండ్లర్ కూడా అంకారాలో ఉన్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. అక్కడి నుంచే ఈ గ్రూప్‌ను నడపడంతో పాటు వారికి నిధులు కూడా సమకూర్చినట్లు భావిస్తున్నారు. మాడ్యూల్ భారత్‌లో బహుళ పేలుళ్లకు రూపొందించిన ప్రణాళిక వెనుక ఈ ఉకాసా కీలక పాత్ర పోషించినట్లు గుర్తించారు. హ్యాండ్లర్లతో చర్చించేటప్పుడు నిఘా వర్గాలకు దొరకకుండా ఉండేందుకు జాగ్రత్తలు తీసుకున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ మాడ్యూల్ వెనుక ఓ విదేశీ గ్రూప్ పనిచేస్తుందని స్పష్టంగా తెలుస్తోందని ఓ సీనియర్ అధికారి తెలిపారు. ఈ నెట్‌వర్క్ కార్యకలాపాల గురించి పూర్తిగా తెలుసుకునేందుకు నిందితులు చేసిన చాట్, కాల్ హిస్టరీలను అధికారులు పరిశీలిస్తున్నారు. ఉకాసా ను గుర్తించడంతో పాటు అతడికి పాక్ ఉగ్రవాద నిర్వాహకులతో ఉన్న సంబంధాల గురించి తెలుసుకునేందుకు విదేశీ నిఘా సంస్థల సహకారం తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. దేశవ్యాప్తంగా నాలుగు కీలక ప్రాంతాల్లో ఒకేసారి దాడులు జరపాలని నిందితులు ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. ఇందుకోసం ఐ20, ఎకోస్పోర్ట్‌తో పాటు మరో రెండు పాత కార్లను కూడా సిద్ధం చేయాలని వారు ప్లాన్ చేసినట్లు సమాచారం. ఇందులో ఐ20 కారులోనే ఎర్రకోట వద్ద పేలుడు జరగ్గా.. ఎకోస్పోర్ట్ కారును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మిగతా రెండు కార్ల కోసం అన్వేషణ కొనసాగుతోంది. ఇకపోతే ఈ ప్లాన్‌ను అమలుచేసేందుకు 8 మందిని సిద్ధం చేసినట్లు ఆ డైరీల సమాచారంతో అధికారులు గుర్తించారు. ఒక్కో ప్రాంతానికి ఇద్దరు చొప్పున వెళ్లి పేలుళ్లు జరపాలని వీరు పన్నాగం పన్నినట్లు దర్యాప్తు వర్గాలు వెల్లడించాయి. ఈ ఎనిమిది మందిలో ఉమర్, ముజమ్మిల్‌తో పాటు డాక్టర్ అదిల్, డాక్టర్ షాహీన్ కూడా ఉన్నట్లు తెలిపాయి. ఢిల్లీ పేలుడు ఘటన పై దర్యాప్తు చేపట్టిన అధికారులు హరియాణాలోని ఫరీదాబాద్‌లో గల అల్-ఫలా యూనివర్సిటీని జల్లెడ పడుతున్నారు. ఇక్కడి మెడికల్ కాలేజీలోని బాయ్స్ హాస్టల్ ఉండే 17వ నంబరు భవనం వీరి ఉగ్ర కార్యకలాపాలకు కేంద్రంగా ఉన్నట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. దీన్నిబట్టి చూస్తే వీరు దాడులకు పక్కా ప్రణాళిక రచించినట్లు దర్యాప్తు అధికారులు భావిస్తున్నారు. ఇజ్రాయిల్ తదితర ప్రాంతాల్లో కూడా ఇప్పటికే పెద్ద ఎత్తున మారణహోమం జరిగింది. ఇప్పుడు భారత్‌లో వారు ఆడిన ఆటలు సాగకపోవడం వల్లనే ఈ దాడులకు తెగిస్తున్నారు. కాశ్మీర్‌లో ప్రశాంత వాతావరణం రాకుండా చేశారు. ఇప్పుడు దేశంలో కూడా అలాగే చేయాలనుకుంటున్నారు. ఇలాంటి కుట్రదారులను ముందుగా రాజకీయాలకు అతీతంగా ఎదుర్కోవాలి.



## జూబ్లీహిల్స్ ఫలితంతో రాజకీయ పార్టీల
# భవిష్యత్

మొదటిపేజీ తరువాయి..

భవిష్యత్ తేల్చనుంది. సిట్టింగ్ స్థానాన్ని నిలుపుకోవాలని బీఆర్ఎస్ , ఎలాగైనా జూబ్లీహిల్స్‌పై జెండా ఎగురవేయాలని కాంగ్రెస్ సర్వశక్తులూ ఒడ్డి పోరాడాయి. బిజెపి కూడా గెలిచి తీరాలన్న పట్టుదలతో పోరాడింది. సుమారు నెలరోజుల పాటు పార్టీలు తమ నాయకత్వాన్ని నియోజకవర్గంలో మోహరించాయి. సాధారణంగా ఎక్కడైనా ఉప ఎన్నికలో భారీగా పోలింగ్ శాతం నమోదు అవుతుంటుంది. కానీ జూబ్లీహిల్స్‌లో మాత్రం ఒక్క శాతమే ఓటింగ్ పెరగడంతో.. గెలుపు ఎవరిని వరిస్తుందా అనేది తెలియని పరిస్థితి. తామే గెలుస్తామంటూ కాంగ్రెస్ పార్టీ, కాదు కాదు తామే గెలుస్తామంటూ బీఆర్ఎస్ పార్టీ ధీమా వ్యక్తం చేస్తున్నాయి. సర్వేలు అన్నీ తమ వైపే ఉన్నాయని కాంగ్రెస్ నేతలు చెబుతుండగా.. సైలెంట్ ఓటింగ్ జరిగిందని.. తద్వారా తమ విజయం ఖాయమని బీఆర్ఎస్ నేతలు అంటున్నారు. మొత్తంగా శుక్రవారం మధ్యాహ్నం తుది ఫలితం వెల్లడయ్యే వరకు ఉత్కంఠ తప్పని పరిస్థితి. ఇప్పటికే అధికారులు ఓట్ల లెక్కింపునకు ఏర్పాట్లు పూర్తిచేశారు. శుక్రవారం ఉదయం 8 గంటలకు యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి స్టేడియంలో లెక్కింపు ప్రారంభం కానుంది. పది రౌండ్లలో లెక్కింపు పూర్తి చేయాలని నిర్ణయించారు. ఉప ఎన్నికలో లక్షా 94 వేల 632 ఓట్లు పోలయ్యాయి. వీటిని పది రౌండ్లుగా 42 టేబుళ్లపై లెక్కింపు జరుపనున్నారు. తొలుత పోస్టల్ బ్యాలెట్, ఆ తర్వాత 103 హోం ఓటింగ్‌లను లెక్కించిన తర్వాత ఈవీఎంల్లోని ఓట్ల లెక్కింపు మొదలవుతుంది. సాధారణంగా 14 టేబుళ్లపై కౌంటింగ్ జరుగుతుంది. ఉప ఎన్నిక కావడం, ఉద్యోగులు అందుబాటులో ఉండడంతో ఎక్కువ టేబుళ్లు ఏర్పాటు చేసి త్వరగా లెక్కింపు పూర్తి చేయాలని నిర్ణయించారు. ఉదయం 8.45 గంటలకల్లా తొలి రౌండ్ ఫలితం వెల్లడి కానుంది. మధ్యాహ్నం ఒంటి గంటలోపే తుది ఫలితాన్ని ప్రకటించే అవకాశం ఉందని తెలుస్తున్నది. ఉదయం 8 గంటలకు ప్రారంభమయ్యే ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని మొత్తం 10 రౌండ్లుగా కొనసాగించనున్నారు. ఒక్కో రౌండ్ వారీగా ఫలితాలను వెల్లడించనున్నారు. ఎన్నికల బరిలో 58 అభ్యర్థులతో పాటు నోటాకు పోలైన ఓట్ల సంఖ్యను అధికారులు వెల్లడించనున్నారు. కాగా కౌంటింగ్ కేంద్రంలో పటిష్టమైన మూడంచెల భద్రతను ఏర్పాటు చేశారు. దీనికితోడు సీసీ కెమెరాలతో పర్యవేక్షణ, సాయుధ బలగాలతో 24గంటల పహారా ఉండనుంది. స్టేడియానికి 100 మీటర్ల మేరలో ఆంక్షలు అమల్లో ఉంటాయని అధికారులు తెలిపారు. ఎన్నిక ఏదైనా మా వైఖరిలో తేడా ఏమీ ఉండదని జూబ్లీహిల్స్ ఓటర్ మరోసారి నిరూపించారు. ప్రతిసారీ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో పోలింగ్ 50 శాతానికి మించడం లేదు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 47.49 శాతం పోలింగ్ నమోదు కాగా.. తాజాగా ఉప ఎన్నికలో 48.49 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. ఇక్కడ కేవలం ఒక్కశాతం మాత్రమే పోలింగ్ శాతం పెరగడం గమనార్హం. ఉప ఎన్నిక సమయానికి నియోజకవర్గంలో మొత్తం 4.01 లక్షల ఓటర్లు ఉండగా.. లక్షా 94వేల 631 మంది మాత్రమే ఓటుహక్కును వినియోగించుకున్నారు. కేవలం 48.49 శాతం పోలింగ్ మాత్రమే నమోదు అయినట్లు జిల్లా ఎన్నికల అధికారులు బుధవారం అధికారికంగా ప్రకటించారు.

99,771 మంది పురుషులు ఓటు వేశారు. బస్తీల్లో ఉండే ఓటర్లు ఓటేసేందుకు ఆసక్తి చూపగా, అపార్ట్‌మెంట్లలో ఉన్న ఓటర్లు చాలావరకు ఓట్లు వేయనట్లు తెలుస్తోంది. మరోవైపు కొత్తగా ఓటుహక్కు వచ్చిన యువత ఓటు వేసేందుకు ఉత్సాహం కనబర్చారు. అయితే పోలింగ్ శాతం తగ్గడానికి కారణాలు లేకపోలేదని విశ్లేషకుల అంచనా.. ప్రైవేట్ ఉద్యోగులకు సెలవులు లేకపోవడం, ఓటింగ్ శాతం పెంచడంలో అధికారుల ప్రచార లోపం, పోలింగ్ బూత్‌ల వరకు ఓటర్లను రప్పించడంలో రాజకీయ పార్టీలు విఫలం అయ్యాయనే ఆరోపణలున్నాయి.

## పెరుగుతున్న
# చలి తీవ్రత



మొదటిపేజీ తరువాయి..

నమోదయ్యాయి. కాగా, మరో నాలుగు ఐదు రోజుల్లో చలి తీవ్రత మరింత పరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. రాష్ట్రంలో ఎన్నడూ లేనట్టుగా చలి తీవ్రత బాగా పెరిగింది. ఒక్కసారిగా కనిష్ట ఉష్ణోగ్రతలు పడిపోయాయి. మరికొన్ని రోజులూ ఇదే పరిస్థితి ఉంటుందని, చలి మరింత పెరుగుతుందని వాతావరణ శాఖ హెచ్చరించింది. తెలంగాణ రాష్ట్రం తీవ్ర చలి ప్రభావిత జోన్‌లో ఉందని ఈసారి కూడా అదే పరిస్థితి ఉంటుందని వాతావరణ నిపుణులు తెలిపారు. కనిష్ట ఉష్ణోగ్రతలు 8.5 డిగ్రీల వరకు పడిపోయే అవకాశం ఉందని హెచ్చరించారు. ఇక చలి వాతావరణంలో జాగ్రత్తగా ఉండాలని, లేకుంటే ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. మూడు, నాలుగు రోజులుగా శ్వాసకోశ సమస్యలు, జలుబు, దగ్గు, జ్వరాలతో ఆస్పత్రులకు వస్తున్న రోగుల సంఖ్య పెరుగుతోందని చెబుతున్నారు.రాష్ట్రంలో మరో మూడు నాలుగు రోజుల పాటు చలి తీవ్రత మరింతగా పెరుగుతుందని వాతావరణ కేంద్రం ప్రకటించింది. రాత్రిపూట కనిష్ట ఉష్ణోగ్రతలు 8.5 డిగ్రీల నుంచి 12.5 డిగ్రీల మధ్య నమోదవుతాయని పేర్కొంది. చలి తీవ్రతకు సంబంధించి మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ఆదిలాబాద్, ఆసిఫాబాద్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఈ జిల్లాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు 10 డిగ్రీల లోపునకు పడిపోవచ్చని హెచ్చరించింది. మిగతా అన్ని జిల్లాల్లో 10-12.5 డిగ్రీల మధ్య కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతాయంటూ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. కాగా, చలి తీవ్రతతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఏజెన్సీ గ్రామాలు వణికిపోతున్నాయి. ఉదయం 9 గంటల వరకు కూడా పొగ మంచు కమ్ముకుంటోంది. ుాష్ట్రంలో చలి తీవ్రత పెరిగే అవకాశం ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యారోగ్యశాఖ హెచ్చరించింది. రెస్పిరేటరీ ఇన్‌ఫెక్షన్లు, సీజనల్ ఫ్లూ పెరిగే అవకాశం ఉండటంతో అలర్ట్‌గా ఉండాలని సూచించారు. జ్వరం, దగ్గు, గొంతు తడి ఆరిపోవడం, నొప్పులు ఉంటే నిర్లక్ష్యం చేయవద్దని తెలిపారు. గర్భిణులు, ఐదేండ్లలోపు చిన్నారులు, వృద్ధుల్లో సీజనల్ ఫ్లూ లక్షణాలు ఉంటే వెంటనే సమీపంలోని దవాఖానలను సందర్శించాలని కోరారు. అధిక జ్వరం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఉంటే తక్షణమే దగ్గరలోని ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందాలని సూచించారు.

## పెట్టుబడులకు గమ్యస్థానంగా
# హైదరాబాద్



మొదటిపేజీ తరువాయి..

పట్టణాభివృద్ధితో పాటు మెరుగైన వసతులు, అత్యున్నత జీవన ప్రమాణాలతో కూడిన అంతర్జాతీయ స్థాయి నగరంగా హైదరాబాద్‌ను నిలపడమే తన ప్రథమ ప్రాధాన్యత అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.గత 23 నెలల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రి వివరించారు. అద్భుతమైన మౌలిక వసతులతో 30 వేల ఎకరాల్లో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో భారత్ ఫ్యూచర్ సిటీ భారత దేశంలోనే నూతన నగరంగా మారుతుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మూసీ నదీ పునరుజ్జీవనం పూర్తయితే లండన్, టోక్యో, దుబాయి, సియోల్ రివర్‌ఫ్రంట్‌ల మాదిరే హైదరాబాద్ నైట్ ఎకానమీ కొత్త దశలోకి ప్రవేశిస్తుందని సీఎం అన్నారు. డ్రై పోర్ట్, మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్, రేడియల్ రోడ్లు, ట్రిపుల్ ఆర్ మధ్య మాన్యుఫ్యాక్చరింగ్ జోన్ వంటి కీలక ఇన్‌ఫ్రా ప్రాజెక్టుల పురోగతిని వివరించిన ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చైనా 1 మోడల్‌కు గ్లోబల్ సమాధానం తెలంగాణ అవుతుందని అన్నారు. హార్వర్డ్, స్టాన్‌ఫోర్డ్, ఆక్స్‌ఫర్డ్ వంటి ఐవీ లీగ్ విశ్వవిద్యాలయాలు హైదరాబాద్‌లో ఆఫ్‌షోర్ క్యాంపస్‌లు ఏర్పాటు చేస్తే తక్కువ ఖర్చు, సులభమైన వీసా విధానాలతో దక్షిణాది దేశాల విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ప్రపంచ స్థాయి విద్యా సంస్థలను ఆహ్వానించారు. భారతదేశంలో రోడ్లకు ఎక్కువగా నేతల పేర్లు ఉంటాయని హైదరాబాదులో ఆ ట్రెండ్ ను మార్చాలని తాము అనుకుంటున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

ముఖ్యమైన రోడ్లకు గూగుల్, మెటా, టీసీఎస్, ఇన్ఫోసిస్ వంటి కంపెనీ పేర్లను పెడతామని సీఎం అన్నారు. హైదరాబాద్‌లో రోడ్లకు నేతల పేర్లు పెట్టే ట్రెండ్ మార్చి.. ప్రముఖ కంపెనీల పేర్లు పెట్టాలని భావిస్తున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. హార్వర్డ్, స్టాన్‌ఫోర్డ్, ఆక్స్‌ఫర్డ్ వంటి విశ్వవిద్యాలయాలు తెలంగాణలో క్యాంపస్‌లు ఏర్పాటు చేయాలని సీఎం ఆహ్వానించారు. అత్యున్నత జీవన ప్రమాణాలతో కూడిన అంతర్జాతీయ స్థాయి నగరంగా హైదరాబాద్‌ను నిలపడమే తన మొదటి ప్రాధాన్యత అని వివరించారు. భారత్ ఫ్యూచర్ సిటీ దేశంలోనే నూతన నగరంగా మారనుందన్నారు. మూసీ నదీ పునరుజ్జీవనం పూర్తయితే హైదరాబాద్ నైట్ ఎకానమీ కొత్త దశలోకి ప్రవేశిస్తుందని పేర్కొన్నారు. మహిళా సాధికారిత, నాణ్యమైన విద్య, యువతకు నైపుణ్య శిక్షణ, పట్టణాభివృద్ధితో పాటు మెరుగైన వసతులు, అత్యున్నత జీవన ప్రమాణాలతో కూడిన అంతర్జాతీయ స్థాయి నగరంగా హైదరాబాద్‌ను నిలపడమే తన ప్రథమ ప్రాధాన్యత అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.

## ఐదు రాష్ట్రాల్లో ఎన్ఐఎ సోదాలు

మొదటిపేజీ తరువాయి..

అనుమానిస్తున్నారు. ఐదురాష్ట్రాల్లోని దాదాపు పది చోట్ల ఎన్ఐఏ తనిఖీలు నిర్వహించింది. పశ్చిమ బెంగాల్, త్రిపుర, మేఘాలయ, హర్యానా, గుజరాత్‌లలో అనుమానితులు, వారి సహచరులకు సంబంధించిన స్థలాల్లో ఎన్ఐఏ బృందాలు సోదాలు చేసినట్లుగా ఎన్ఐఏ ప్రతినిధి ఒకరు తెలిపారు. ఈ కేసు 2023లో నమోదైంది. నలుగురు బంగ్లాదేశ్ జాతీయులు మొహమ్మద్ సోజిబ్ మియాన్, మున్నా ఖలీద్ అన్సారీ, అజ్రుల్ ఇస్లాం, అబ్దుల్ లతీఫ్ పేర్లు ఇందులో ఉన్నాయి. నిందితులు ఫేక్ ఐడీలను ఉపయోగించి బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా భారత్‌లోకి ప్రవేశించారు. వారికి నిషేధిత అల్ ఖైదా ఉగ్రవాద సంస్థతో సంబంధం కలిగి ఉన్నట్లుగా గుర్తించారు. బంగ్లాదేశ్‌లోని అల్-ఖైదా కార్యకర్తలకు నిధులు సేకరించడం, బదిలీ చేసినట్లుగా తేలింది. ముస్లిం యువతను ఉగ్రవాదం వైపు ప్రోత్సహిస్తున్నట్లు గుర్తించారు. ఎన్ఐఏ నవంబర్ 10, 2023న అహ్మదాబాద్‌లోని ప్రత్యేక కోర్టులో చార్జిషీట్ దాఖలు చేసింది. గతంలో మహారాష్ట్ర యాంటీ-టెర్రరిజం స్క్వాడ్ నిషేధిత ఉగ్రవాద సంస్థలు అల్-ఖైదా, భారత ఉపఖండంలోని అల్-ఖైదాతో సంబంధాలున్నాయని ఆరోపిస్తూ పుణెకు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌ను అరెస్టు చేసింది. ఏటీఎస్ థానేకు చెందిన ఓ ఉపాధ్యాయుడిని ప్రశ్నించింది. అక్టోబర్ 27న ఏటీఎస్ 37 ఏళ్ల జుబైర్ హంగర్గేకర్‌ను అరెస్టు చేసింది. అతను నిషేధిత సంస్థలతో సంబంధం కలిగి ఉన్నాడని, రాడికలైజేషన్ కార్యకలాపాల్లో పాల్గొన్నాడని ఆరోపణలున్నాయి. దర్యాప్తులో ఏటీఎస్ అతని పాత్రతో పాటు పాకిస్తానీ కాంటాక్ట్ నంబర్‌ను గుర్తించారు.

## ప్రభుత్వ టీచర్లు టెట్ పాస్ కావాల్సిందే

మొదటిపేజీ తరువాయి..

మేరకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అందుకు సంబంధించిన ఉత్తర్వులను ప్రభుత్వం శుక్రవారం జారీ చేయనుంది. దీంతో ఇకపై టీచర్లు సర్వీస్‌లో ఉండాలన్నా.. ప్రమోషన్లు పొందాలన్నా టెట్ క్వాలి÷ తప్పనిసరి అని ఈ సందర్భంగా ప్రభుత్వం స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు టెట్ నిబంధనలను తెలంగాణ విద్యా శాఖ సవరణ చేసింది. 2009 తర్వాత నియమితులైన 30 వేల మంది టీచర్లకు ఈ నిబంధన వర్తించనుంది. రానున్న రెండేళ్లలో సర్వీసులో ఉన్న టీచర్లంతా ఈ టెట్ పాస్ కావాల్సిందేనన్నది సుస్పష్టం. మరోవైపు.. టెట్ నోటిఫికేషన్‌ను గురువారం తెలంగాణ విద్యా శాఖ విడుదల చేసింది. నవంబర్ 15వ తేదీ నుంచి ఈ దరఖాస్తులను అభ్యర్థుల నుండి స్వీకరిస్తారు. నవంబర్ 29వ తేదీతో ఈ దరఖాస్తులు స్వీకరణ ముగియనుంది. జనవరి 3 నుంచి 31వ తేదీ వరకు టెట్ పరీక్షలు నిర్వహిస్తారు. కాగా.. ఈ ఏడాదికి సంబంధించి తొలి విడత టెట్ నోటిఫికేషన్ గత జూన్‌లో ప్రభుత్వం విడుదల చేసింది. ఇప్పటికే ఈ పరీక్షల ఫలితాలు.. జులై 22న వెల్లడయ్యాయి. తాజాగా గురువారం రెండో విడత టెట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులంతా ఈ టెట్‌లో అర్హత సాధించాలంటూ ఇప్పటికే సుప్రీంకోర్టు సంచలన తీర్పును వెలువరించిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో తమ ఉద్యోగాల్లో కొనసాగాలంటే.. ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న టీచర్లంతా ఈ పరీక్ష పాస్ కావాల్సి ఉంది.

## జూబ్లీహిల్స్ కౌంటింగ్‌కు ఏర్పాట్లు పూర్తి

మొదటిపేజీ తరువాయి..

186 మంది సిబ్బందిని కేటాయించాం. ఫలితాలను ఎప్పటికప్పుడు ఈసీ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తామన్నారు. మీడియాకు ప్రత్యేకంగా ఎల్ఈడీ స్క్రీన్ ఏర్పాటు చేసి ఫలితాలను వెల్లడిస్తాంఅని చెప్పారు. ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద 250 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశామని నగర జాయింట్ సీపీ తఫ్సీర్ ఇక్బాల్ తెలిపారు. 15 ప్లాటూన్ల సిబ్బందిని రప్పిస్తున్నామన్నారు. 144 సెక్షన్ అమల్లో ఉంటుందని.. అనుమతి ఉన్నవారు మాత్రమే లెక్కింపు కేంద్రం వద్దకు రావాలని సూచించారు. శాంతిభద్రతలకు భంగం వాటిల్లితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## పూణె-బెంగుళూరు రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

మొదటిపేజీ తరువాయి..

తొమ్మిది మంది మరణించారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. అదే రహదారిపై వెళ్తున్న వాహనదారులు వెంటనే స్పందించి.. పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులతోపాటు అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకు వచ్చారు. అనంతరం క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అత్యధిక వేగంతో వస్తున్న కంటైనర్ ట్రక్.. నియంత్రణ కోల్పోయిందని పోలీసులు తెలిపారు.

## సుప్రీం ఆదేశాలను పాటించని
# స్పీకర్

మొదటిపేజీ తరువాయి..

చేయనుంది అనడంలో సందేహం లేదు. గతంలో ఒక పార్టీ నుంచి గెలిచి, మరో పార్టీలో



చేరిన ఎమ్మెల్యేల అనర్హతపై సుప్రీంకోర్టు ఎలాంటి తీర్పు ఇస్తుందనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ కేసులో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రస్తావన కూడా ఉండడం, ఈ విచారణకు మరింత ప్రాధాన్యతను తీసుకొచ్చింది. సోమవారం విచారణకు రానున్న ఈ కేసులో.. ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హతపై సుప్రీంకోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే దానిపై రాజకీయ వర్గాల్లో భారీ ఉత్కంఠ నెలకొంది. ఈ తీర్పు.. భవిష్యత్తులో రాజకీయ నాయకులు పార్టీలు మారే విధానాన్ని, ఫిరాయింపులకు పాల్పడే ధోరణిని పూర్తిగా మార్చేసే అవకాశం ఉంది. కేసు ప్రాధాన్యత నేపథ్యంలో సుప్రీంకోర్టు ఇవ్వబోయే తుది తీర్పు.. ఫిరాయింపులను ప్రోత్సహించే పార్టీలకు, ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలకు ఒక కఠినమైన హెచ్చరికగా మారుతుందో లేదో వేచి చూడాలి.

**CHANGE OF NAME**

I, **Md. Abdul Mujeeb**, S/o. Md. Naseer, R/o. H.No. 8-8-2/1/1, Dilkushnagar, IDPL Colony, Balanagar, Medchal District, changed my name from Abdul Mujeeb (old name) to Md. Abdul Mujeeb for all Purposes.

**From: Md. Abdul Mujeeb**
**(M): 9182862482**

# మన బడి... మన నీరు

కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్‌తో కలిసి విద్యార్థుల ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్









**ఖానాపూర్ నవంబర్ 13 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ నియోజకవర్గం లోని ఉట్నూర్ మండల కేంద్రంలోగల జిల్లా పరిషత్ సెకండరీ బాలికల పాఠశాల ఆశ్రమ ఉన్నత పాఠశాలల్లో మనబడి మన నీరు కార్యక్రమాన్ని డిఆర్డిఏ పీడీ రాథోడ్ రవీందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఐటీడీఏ పీవో యువరాజ్ మర్మట్ హాజరయ్యారు ముఖ్య అతిథులను ఉట్నూర్ విశ్రాంతి భవనం మీదుగా సుమారు 150మంది పాఠశాల విద్యార్థులతో కలిసి ర్యాలీగా పాఠశాలకు చేరుకున్నారు. జడ్పీ బాలిక ఉన్నత పాఠశాల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో మనబడి మన నీరు కార్యక్రమంలో భాగంగా మొదటగా నూతన ఇంకుడు గుంతల నిర్మాణం కోసం భూమి పూజ చేశారు. ఎమ్మెల్యే బొజ్జు మాట్లాడుతూ... మన ఆదిలాబాద్ జిల్లాలో రాష్ట్రం లోనే ఎక్కువ వర్షాలు పడతాయి, కాబట్టి వర్షపు నీటిని వృథా చేయకుండా ప్రతి ఒక్కరు బాధ్యతగా తమ ఇంటిలో ఇంకుడు గుంత నిర్మించాలనిఅన్నారు వాళ్ళకోసం ప్రభుత్వం డబ్బులు మంజూరు చేస్తుందని అన్నారు.

తాము చదువుకొనే రోజుల్లో వర్షాలు పడాలని వానమ్మా వానమ్మా ఒక్కసారి వచ్చిపోవమ్మ అని పాటలు పాడేవాళ్ళమని తన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేశారు . ప్రతి విద్యార్థి పేద స్థాయి తన కలను అక్షరాలతో జత చేసి జయ జయహే తెలంగాణ అనే పాటను రాష్ట్ర గీతంగా గుర్తించే స్థాయికి ఎదిగిన అందెశ్రీ ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు కలెక్టర్, ఎమ్మెల్యే బహుమతులు ప్రశంస పత్రాలు అందజేశారు. ఇటీవలే స్వర్గస్తులైన అందెశ్రీకి విద్యార్థుల సమక్షంలో మౌనం పాటించి నివాళి అర్పించారు. కళాకారులు ఆయన రచించిన జయ జయహే తెలంగాణ గీతాన్ని పడుతూజ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు.

ఈ కార్యక్రమంలో ఐటి డిఏడిడి జాదవ్ అంబాజీ, తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, ఉపాధి హామీ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సృజనాత్మకత వెలికితీయడమే యువజన ఉత్సవాల లక్ష్యం

కలెక్టర్ అభిలాష అభినవ్







**నిర్మల్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 13, (ప్రజాజ్యోతి) :** విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభ, నైపుణ్యాలను వెలికితీయడానికి యువజన ఉత్సవాలు దోహదపడతాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. గురువారం పట్టణంలోని ఎన్‌టిఆర్ మినీ స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి యువజన ఉత్సవాల ప్రారంభోత్సవంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమానికి హాజరైన కలెక్టర్ కు ఎన్‌సిసి విద్యార్థులు బ్యాండ్ మేళాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి, స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి మనిషి జీవితంలో యవ్వన దశ ఎంతో కీలకమైనదని, ఈ దశలో ఎటువంటి చెడు వ్యసనాలకు లోనుకాకుండా, జీవితంలో స్పష్టమైన లక్ష్యం పెట్టుకుని దానిని సాధించడానికి కృషి చేయాలన్నారు. స్వామి వివేకానంద వంటి మహనీయుల ఆలోచనలను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. యువజన ఉత్సవాల ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, నాయకత్వ గుణాలు, బృందాత్మకత పెంపొందుతాయని తెలిపారు. గత ఏడాది రాష్ట్రస్థాయిలో నిర్మల్ జిల్లాకు రెండో స్థానం రావడం గర్వకారణమని పేర్కొన్నారు. ఈసారి మరింత ప్రతిభ కనబరచి రాష్ట్ర, జాతీయ స్థాయిలో జిల్లాకు పేరు తెచ్చేలా విద్యార్థులు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లా స్థాయి యువజన ఉత్సవాలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా సమర్థవంతంగా నిర్వహించాలని, ప్రతి విద్యార్థి పాల్గొనే అవకాశాన్ని కల్పించాలని ఆదేశించారు. ఉపాధ్యాయులు విద్యార్థులను ఇలాంటి సృజనాత్మక కార్యక్రమాల్లో పాల్గొనేలా ప్రోత్సహించాలని సూచించారు.

**పోటీలలో గెలవడం కంటే పాల్గొనడమే ముఖ్యం :** అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, క్రీడలు, సాంస్కృతిక పోటీలలో గెలవడం కంటే పాల్గొనడమే ముఖ్యమైందని తెలిపారు. ఇలాంటి ఉత్సవాలు విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందించడంలో, ఆత్మవిశ్వాసం పెంచడంలో దోహదపడతాయని అన్నారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా జాతీయ యువజన దినోత్సవాన్ని జరుపుకుంటామని, అదే స్ఫూర్తితో ఈ యువజన ఉత్సవాలను నిర్వహిస్తున్నామని వివరించారు. వివేకానంద భారత యువతకు ప్రేరణ. ఆయన చూపిన మార్గంలో నడిస్తే దేశం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. అనంతరం కలెక్టర్ వైజ్ఞానిక ప్రదర్శనలను ప్రారంభించి, విద్యార్థులు రూపొందించిన నమూనాలను పరిశీలించారు. విద్యార్థులు తమ ఆవిష్కరణలను కలెక్టర్, అదనపు కలెక్టర్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ భోజన్న, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, డిపిఆర్ఓ విష్ణువర్ధన్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, పలు పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గంజాయి లాంటి మత్తు పదార్థాలతో యువత జీవితాలు నాశనం చేసుకోవద్దు

- పట్టుపడితే 20 ఏళ్ల జైలు శిక్ష - ఖానాపూర్ పట్టణంలో3 కిలోల గంజాయి స్వాధీనం ఇద్దరి అరెస్ట్
- సిఐ సిహెచ్ అజయ్ కుమార్ వెల్లడి




**ఖానాపూర్ నవంబర్ 13 (ప్రజాజ్యోతి) :** మాదకద్రవ్యాలు మత్తు పదార్థాలు గంజాయి సరఫరా లతో యువత జీవితాలు నాశనం చేసుకోరాదని పట్టుపడితే చట్టరీత్యా 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించబడతారని నిర్మల్ జిల్లా ఖానాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ అజయ్ కుమార్ అన్నారు ఖానాపూర్ పట్టణంలోని సుభాష్ నగర్ లో బుధవారం మధ్యాహ్నం సదర్ మాట్ కాలువ ప్రాంతాల్లో గంజాయి విక్రయిస్తున్న పక్క సమాచారాన్ని తెలుసుకున్న స్థానిక ఎస్సై రాహుల్ గైక్వాడ్ చాకచక్యంగా సిబ్బందితో మాటూ వేసి పట్టుకొని గంజాయి అక్రమంగా విక్రయిస్తున్న వ్యక్తులతో పాటు గంజాయిని స్వాధీనం చేసుకున్న మన్నారు. ఈ మేరకు ఆ వ్యక్తులను అదుపులో తీసుకొని దర్యాప్తు చేసి కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్కు పంపుతున్నట్లు సి అజయ్ కుమార్ అన్నారు బుట్టి మనోహర్ ఆటో డ్రైవర్ తో పాటు బోదాసు రామ్ సుభాష్ నగర్ కు చెందిన ఇద్దరు వ్యక్తులుగా గుర్తించామన్నారు వీళ్లకు గంజాయిని సరాపరా చేసే వ్యక్తి ఇచ్చోడ మండలంలో కొట్నాక్ రాజుగా నేరస్తుల ద్వారా తెలుసుకొని పూర్తి సమాచారాన్ని రాబట్టి దీని వెనకాల ఉన్న గ్యాంగ్ మొత్తాన్ని పట్టుకోవడానికి ఇప్పటికే ఖానాపూర్ సర్కిల్ పోలీసులు అప్రమత్తమయ్యారని అన్నారు.

**పట్టుబడ్డ గంజాయి విలువ 3 లక్షలు :** నిందితుల దగ్గర్నుంచి స్వాధీనం చేసుకున్న గంజాయి మూడు కిలోలు ఉంటుందని దీని విలువ మూడు లక్షలని అన్నారు గతంలో పెద్ద మొత్తంలో కడెం ఖానాపూర్ మండలాల్లోని లోతట్టు అడవి ప్రాంత గ్రామాల్లో సాగు పంటల్లో కొంత గంజాయి పంటను వేసిన దాన్ని చేదించామని గుర్తు చేశారు మత్తు గోలిపి మానవాళి జీవితాలను నాశనం చేసే గంజాయి పై ఉక్కు పాదం మోపేందుకు ఎస్పీ జానకి షర్మిల ఆదేశాల మేరకు ఖానాపూర్ సర్కిల్లోని ఖానాపూర్ కడెం దస్తురాబాద్ పెంబి పోలీస్టేషన్లో పరిధి గ్రామాల్లో అడుగడుగున డేగ కన్ను వేసి పోలీసుల పర్యవేక్షణలో నిఘా చేస్తున్నామన్నారు ఈ గంజాయి అక్రమ దార్ల సమాచారాన్ని అందించిన వారి కి తగిన పారితోషకం తో పాటు వారి సమాచారాన్ని గోప్యంగా ఉంచుతామన్నారు ఇలాంటి చెడు వ్యసనాలు నేరాల పట్ల ప్రజలు కూడా అప్రమత్తమై ఎక్కడైనా ఇలాంటి చర్యలు జరిగితే తమకు సమాచారం అందించాలని కోరారు మహిళా ఎస్సై జ్యోతిమని తో పాటు హెడ్ కానిస్టేబుళ్లు మహమ్మద్ రఫీ దేవిచంద్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు

## ప్రశంసా పత్రాలు అందుకున్న ఎస్పీ పీఆర్వో, సోషల్ మీడియా ఇన్‌చార్జి

- జిల్లా ఎస్పీ ప్రోత్సాహం మాకు ప్రేరణ





**నిర్మల్, నవంబర్ 13 (ప్రజాజ్యోతి) :** హైదరాబాద్‌లో మూడు రోజుల పాటు జరిగిన తెలంగాణ రాష్ట్ర పోలీస్ పీఆర్వోల ప్రొఫెషనల్ ట్రైనింగ్ శిబిరం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా పీఆర్వో నరిమెట్ల వంశీ, సోషల్ మీడియా ఇన్‌చార్జి రామ్ పవన్ కుమార్ లు డీజీపీ డా. శివధర్ రెడ్డి చేతుల మీదుగా సర్టిఫికేట్లు అందుకున్నారు. ఈ సందర్భంగా డీజీపీ పీఆర్వోలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజలతో పోలీసులను కలిపే వంతెనలుగా పీఆర్వోలు వ్యవహరించాలి. ప్రతి సంఘటనలో పోలీస్ శాఖ యొక్క నిజమైన ప్రతిఛాయను సమాజానికి చేరవేయడం మీ ప్రధాన బాధ్యత. మీ మాట, మీ రాత ప్రజల్లో విశ్వాసం కలిగించేలా ఉండాలి. సమాచారాన్ని సరిగ్గా, సమయానికి అందించడం ద్వారానే పోలీస్ శాఖ ప్రతిష్ట పెరుగుతుంది. సోషల్ మీడియా యుగంలో ప్రొఫెషనల్ కమ్యూనికేషన్ అత్యంత కీలకం అని సూచించారు. అలాగే, పీఆర్వోలు శిక్షణలో పొందిన జ్ఞానం, నైపుణ్యాలను ప్రాథమిక స్థాయిలో వినియోగించి, పోలీస్ ప్రజల మధ్య అనుబంధాన్ని మరింత బలోపేతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా నరిమెట్ల వంశీ, రామ్ పవన్ కుమార్ మాట్లాడుతూ ఈ మూడు రోజుల శిక్షణలో మేము ఎంతో నేర్చుకున్నాము. డీజీపీ గారి సూచనలను పాటిస్తూ, ప్రజల్లో పోలీస్ శాఖపై మరింత నమ్మకాన్ని పెంపొందించే విధంగా రచనలు కొనసాగిస్తాము. మా మీద నమ్మకం ఉంచి ఇంత గొప్ప అవకాశాన్ని కల్పించిన మా జిల్లా ఎస్పీ.డా. జి.జానకి షర్మిల గారికి మా హృదయపూర్వక ధన్యవాదాలు. నిర్మల్ పోలీస్ వార్తలను మరింత ప్రొఫెషనల్‌గా, ప్రజలకు చేరువగా రాస్తాము అని తెలిపారు.

## నర్వ గ్రామ పంచాయతీని ఆకస్మికంగా సందర్శించిన ఎంపీఓ



**జైపూర్, నవంబర్ 13 (ప్రజాజ్యోతి) :** జైపూర్ మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపురావు గురువారం నాడు నర్వ గ్రామ పంచాయతీని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో జరుగుతున్న సానిటేషన్ పనులను పరిశీలించి, గ్రామ పరిసరాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు ఎక్కడా ఉండకూడదని సిబ్బందికి సూచించారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని, ఇంటి పన్ను వసూళ్లను త్వరితగతిన పూర్తి చేయాలని, ట్రేడ్ లైసెన్సుల రీన్యూవల్ పనులను సమయానికి పూర్తిచేయాలని పంచాయతీ కార్యదర్శి పి. సురేష్ కి ఆదేశించారు.దానితో పాటు గ్రామ పంచాయతీ భవన నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పి. సురేష్, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## పథకాలతో పేదల అభ్యున్నతి సాధించడమే ప్రభుత్వ లక్ష్యం

- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్





**ఖానాపూర్ నవంబర్ 13 (ప్రజాజ్యోతి) :** ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేసి పేదలకు అభ్యున్నతికి తోడ్పడటమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. బుధవారం నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఖానాపూర్ కడెం దస్తురాబాద్ అధికారుల రివ్యూ సమావేశంలో పాల్గొన్నారు పథకాలన్నీ సమర్థవంతంగా అమలు చేయాల్సిన బాధ్యత అధికారులదేనని స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాల అమలులో ఎట్టి పరిస్థితుల్లో అధికారులు నిర్లక్ష్యం వహించరాదని చెప్పారు. ఇండ్లు లేని నిరుపేదలందరికీ సొంతింటి కలను నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని ప్రారంభించిందని అన్నారు. మంజూరైన ఇందిరమ్మ ఇండ్లను అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ వెంటనే పూర్తి చేయాలని అన్నారు. నియోజకవర్గంలోని మండలాలలో మంజూరైన ఇండ్లు, నిర్మాణంలో ఉన్న ఇండ్లకు సంబంధించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. వివిధ మండలాలలో అటవీశాఖ తో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇబ్బందులు ఉన్న సమాచారాన్ని అధికారుల ద్వారా తెలుసుకున్నారు. అటవీ శాఖ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని ఈ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు.వివిధ ఇంజనీరింగ్ ఏజెన్సీల ఆధ్వర్యంలో నిర్మాణంలో ఉన్న అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన పనులకు సంబంధించి నిర్మాణాలను వెంటనే పూర్తి చేయాలని అన్నారు. నిర్మాణాలకు అనుమతులు లభించి, పనులు ప్రారంభించినట్లయితే వెంటనే పనులను ప్రారంభించి పూర్తి చేయాలని ఆదేశించారు. పనుల నిర్మాణంలో అలసత్వం వహించకూడదని హెచ్చరించారు. ఆయా నిర్మాణాలకు సంబంధించి అటవీ శాఖ పరిధిలో ఏవైనా ఇబ్బందులు ఉంటే పరిష్కరించాలని తెలిపారు. మదనపు నిధులు అవసరం ఉంటే ప్రభుత్వంతో మాట్లాడి మంజూరు చేసేలా ప్రయత్నం చేస్తానని పేర్కొన్నారు. సమావేశ అనంతరం అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వారోత్సవాలకు సంబంధించి గోడప్రతులను కలెక్టర్, ఎమ్మెల్యే, అధికారులు ఆవిష్కరించారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, డిఎఫ్ఓ నాగినిభాను, ఆర్డిఓ రత్నకళ్యాణి, మండల ప్రత్యేక అధికారి జీవరత్నం, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకలన్ని అరులైన పేదలకు అందిస్తాం

- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**ఖానాపూర్ నవంబర్ 13 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అర్హులైన పేదలందరికీ అందేలా చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. గురువారం ఖానాపూర్ ఎంపీడీవో కార్యాలయంలో, ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ తో కలిసి ఖానాపూర్ నియోజకవర్గానికి సంబంధించిన పాత తాలూకా ఖానాపూర్ కడెం పెంబి దస్తురాబాద్ మండలాల వివిధ అభివృద్ధి పనులు, పథకాల అమలుపై సంబంధిత అధికారులు అందరితో సుదీర్ఘ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అన్నిటిని అరులైన నిరుపేదలకు చేరే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిపై ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ, ఇండ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు మార్గనిర్దేశం చేస్తున్నట్లు వివరించారు. వివిధ శాఖల ఇంజనీరింగ్ ఏజెన్సీలో ఆధ్వర్యంలో నిర్మాణంలో ఉన్న అభివృద్ధి పనులు ఎప్పటికప్పుడు పూర్తి చేస్తూ ఉండాలని ఆదేశించారు. నిర్మాణ పనుల్లో అలసత్వం వహిస్తే గుత్తేదారును మార్చేందుకు వెనకడుగు వేయవద్దని పేర్కొన్నారు. ప్రజలందరికీ నాణ్యమైన విద్య, వైద్యం, త్రాగునీరు, వంతెనలు, గృహాలు, విద్యుత్ అందించి, వారి జీవన ప్రమాణాలు పెంపొందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఏ కారణాల చేతనైనా అభివృద్ధి పనులు ఆగితే, వెంటనే తమ దృష్టికి తేవాలని తెలిపారు.

## సూపరింటెండెంట్‌గా పదోన్నతి - మధులతకు అభినందనలు వెల్లువ



**జైపూర్, నవంబర్ 13 (ప్రజాజ్యోతి) :** సూపర్డెంట్ గా పదోన్నతి పొంది బదిలీపై వెళ్తున్న మధులతకు అధికారులు ఘన సన్మానం చేశారు,జైపూర్ మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ఎస్. మధులత పదోన్నతితో జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా బదిలీపై వెళ్తుండగా, గురువారం రోజు ఆమెకు ఘన సన్మానం నిర్వహించారు.మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది ఆమెను శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మధులత మాట్లాడుతూ సహచరుల ప్రేమాభిమానాలు నాకు మరింత ఉత్సాహాన్నిస్తాయి. ఇలాగే అందరి ఆశీస్సులతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశిస్తున్నాను అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడిఓ సత్యనారాయణ, ఎంపీఓ శ్రీపతి బాపు రావు, సీనియర్ ఆడిటర్ వెంకట రమణ, సూపరింటెండెంట్ భాగ్యలక్ష్మి, జూనియర్ అసిస్టెంట్లు తిరుపతి, ప్రవీణ్, పంచాయతి కార్యదర్శులు ఏ. సత్యనారాయణ, బి. ఉదయ్‌కుమార్,బి. సురేందర్,పావని, కంప్యూటర్ ఆపరేటర్లు వెంకటేష్, శ్రీకాంత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడి చదవి ఉన్నత స్థాయికి చేరాలి

- సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాష్





**మంచిర్యాల, 13, నవంబర్ (ప్రజాజ్యోతి) :** విద్యార్థులు కష్టపడి చదవి ఉన్నత స్థాయికి చేరాలని, సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి అప్రమత్తంగా ఉండాలని మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాష్ కోరారు. రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు మంచిర్యాల డిసిపి భాస్కర్ పర్యవేక్షణలో మహిళలు, విద్యార్థినుల భద్రత, రక్షణ కు అత్యంత ప్రాధాన్యతనిస్తూ మంచిర్యాల జిల్లా షి టీమ్ ఇన్చార్జి యస్.ఐ.లు ఉషారాణి హైమ, మంచిర్యాల ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో కార్మెల్ కాన్వెంట్ హైస్కూల్,మంచిర్యాల లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమమును గురువారం నిర్వహించారు . విద్యార్థులకు ఈవ్ టీజింగ్, సైబర్ నేరాలు, మానవ అక్రమ రవాణా, గుడ్ టచ్ - బ్యాడ్ టచ్, ట్రాఫిక్ నియమాలు, టి-సేఫ్ యాప్, షీ టీమ్ లపై సమగ్ర అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంచిర్యాల ఎసిపి ప్రకాష్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు .సైబర్ నేరాలు, సోషల్ మీడియా వేధింపులు: సోషల్ మీడియాలో (ఫేసుబుక్, ఇన్స్టాగ్రామ్, వాట్సాప్ వేదికలలో గుర్తు తెలియని వ్యక్తులతో స్నేహం చేయడం, వ్యక్తిగత వివరాలు, ఫోటోలు పంచుకోవడం వంటి వాటితో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఆన్‌లైన్ వేధింపులకు గురైతే వెంటనే సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. విద్యార్థినులు ఆకతాయిల వేధింపులకు గురైనప్పుడు, ఈవ్ టీజింగ్ లకు భయపడకుండా వెంటనే డైల్ 100కు లేదా షీ టీమ్ నంబర్‌కు ఫోన్ చేయాలని, వేధింపులను నిర్లక్ష్యం చేయకుండా ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు. చిన్నపిల్లలు శరీర భాగాలపై ఎవరైనా అపరిచితులు అనుచితంగా తాకినప్పుడు లేదా ఇబ్బంది కలిగించే విధంగా ప్రవర్తించినప్పుడు అది బ్యాడ్ టచ్ అని గ్రహించి, వెంటనే తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు తెలియజేయాలని, విద్యార్థినులు, మహిళల భద్రత కోసం టి-సేఫ్ యాప్‌ను మొబైల్‌లో డౌన్‌లోడ్ చేసుకుని, అత్యవసర పరిస్థితుల్లో దానిని ఉపయోగించే విధానం గురించి వివరించారు. షీ టీమ్ సేవలు, వాటి ఉద్దేశాన్ని గురించి వివరిస్తూ, ఎప్పుడూ అందుబాటులో ఉండే రామగుండం షీ టీమ్ నంబర్ వాట్సప్ 6303923700, మంచిర్యాల షి టీమ్ నంబర్ 8712659385 నంబర్లను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. మహిళా విద్యార్థుల రక్షణకు పోలీస్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని మీ రక్షణ మా బాధ్యత అన్నారు . విద్యార్థి పట్టుదలతో చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చన్నారు. శ్రద్ధగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని విద్యార్థులను ఏసీపీ ప్రకాష్ కోరారు.

మంచిర్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ, ట్రాఫిక్ నియమాలు వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారు వాహనాలు నడపకూడదని, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో ఇంకా మంచిర్యాల జిల్లా షి టీమ్ ఇన్చార్జి ఎస్.ఐ లు ఉషారాణి ,హైమ స్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ సారూప్య, వైస్ ప్రిన్సిపాల్ సిస్టర్ సీమ ,మహిళా కానిస్టేబుళ్లు జ్యోతి, శ్రీలత కానిస్టేబుల్ సతీష్, స్కూల్ సిబ్బంది, 600 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## జీతం లేదు.. ఊరు దూరం.. ఒత్తిడి మాత్రం ఎక్కువ!"

- భూభారతి ఆపరేటర్ల ఆవేదన తారస్థాయి

**మంచిర్యాల రూరల్ నవంబర్ 13(ప్రజాజ్యోతి) :** అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రభుత్వం చేపట్టిన బదిలీలతో భూ భారతి ఆపరేటర్ల జీవితం అస్తవ్యస్తమైపోయింది.ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి బదిలీ అయిన వారు నెలల తరబడి జీతాలు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.తమ సొంత ఊరును విడిచి దూర ప్రాంతాల్లో విధులు నిర్వహించాల్సి రావడంతో కుటుంబ జీవితం కూడా కుదేలవుతోంది. "కొన్ని నెలలుగా జీతం రాలేదు. గది అద్దె, ప్రయాణ ఖర్చులు, కుటుంబ ఖర్చులు అన్నీ మాపైనే భారమయ్యాయి.పై అధికారులు రోజూ ఒత్తిడి పెడుతున్నట్టు ఆరోపిస్తున్నారు. కానీ మా పరిస్థితి ఎవరూ అర్థం చేసుకోవడం లేదని వాపోతున్నారు.ఔట్‌సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న వీరికి భద్రతా హామీ లేకపోవడం వల్ల, రోజురోజుకీ మానసిక ఒత్తిడి పెరుగుతోందని వారి సహచరులు చెబుతున్నారు. "సేవ చేయడం మా కర్తవ్యమే. కానీ "జీవనం సాగించడమే కష్టంగా మారింది" అని మరో ఆపరేటర్ కన్నీళ్లు పెట్టుకున్నారు.కొత్తగా బదిలీ అయిన ప్రాంతాల్లో వసతి కోసం తలమునకలవుతున్నారు.అక్కడి అధికారుల సహకారం అందక పనులు ప్రారంభించడంలో కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు అంటున్నారు.పెండింగ్ వేతనాలు వెంటనే ప్రభుత్వం విడుదల చేసి, బదిలీ అయిన వారికి వసతి, ప్రయాణ భత్యాలు కల్పించి,ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు స్థిరత్వం కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి అని ఆపరేటర్లు కోరుకుంటూన్నారు.

## భగవాన్ బిర్సా మండా 15వ జయంతి ఉత్సవాలు

– నల్లమల చెంచు ఆదివాసి తెగల ఐక్యత చలో అచ్చంపేట

**కొల్లాపూర్ నవంబర్ 13 ప్రజా జ్యోతి.** పట్టణ కేంద్రం మాదస్వామి టెంపుల్ ఆవరణలో ఆదివాసి తెగల సాంస్కృతిక ఉద్యమకారుడు భగవాన్ బిర్సా మండా 150వ జయంతి ఉత్సవాల పోస్టర్లను విడుదల చేసి చలో అచ్చంపేటలో నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని జిల్లాల నలుమూలల నుంచి ఆదివాసులు ప్రతి చెంచుగూడెం నుంచి శనివారం రోజు ఐక్యత కలసి అధిక సంఖ్యలో వచ్చి విజయవంతం చేయాలని ఆదివాసులకు పిలుపునిచ్చారు.కార్యక్రమంలో జిల్లా నాయకులు సునీల్ తిరుపతయ్య బల్మూరు. మహేష్ కురుమయ్య లింగాల. కొల్లాపూర్ అధ్యక్షులు హనుమంత్. కార్యదర్శి నిమ్మల నాగన్న. కోశాధికారి మార్పుల వెంకటేశ్వర్లు. ప్రధాన కార్యదర్శి బల్మూరి ఎల్లయ్య. మొలచింతలపల్లి మాజీ సర్పంచ్ వెంకటస్వామి.

## విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలలో చేర్పించండి

దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి



**అడ్డాకుల, నవంబర్ 13 (ప్రజా జ్యోతి )** గ్రామాలలోని విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలలో చేర్పించాలని, ప్రజా ప్రభుత్వంలో పాఠశాలలకు నిధులు కేటాయించి మెరుగైన విద్యను అందించడం జరుగుతుందని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి సూచించారు. గురువారం అడ్డాకుల మండలంలోని రాచాల, శాఖపూర్, అడ్డాకుల గ్రామాలలో పర్యటించారు. రాచాల గ్రామంలోని చెరువులో చేపపిల్లలను వదిలారు. కాటారం గ్రామంలోని నిర్మల, భాస్కర్ గౌడ్ దంపతులకు ఇటీవల మంజూరైన ఇందిరమ్మ నూతన గృహ ప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అడ్డాకుల మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులతో పాటు విద్యార్థులకు స్నేహ ఫౌండేషన్ అందించిన షూస్ పంపిణి చేశారు. ఈ కార్యక్రమలో తహసీల్దార్ శేఖర్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి, స్నేహ ఫౌండేషన్ కో ఆర్థిక ఆర్డినేటర్ వనజ, మేనేజర్ రామేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మునుగల శెట్టి రాములు, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు నాగిరెడ్డి, మండల అధ్యక్షులు శ్రీహరి, డిసిసి కార్యదర్శులు లక్ష్మి నారాయణ, విజయమోహన్ రెడ్డి, దేవరకద్ర నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షులు షఫీ అహ్మద్, నాయకులు దశరథ రెడ్డి, వేగనాథ్, హనుమంతు, కుమ్మరి రాములు, నాగార్జున్ రెడ్డి, రాధిక, శకుంతలమ్మ, హేమవర్ధన్ రెడ్డి, తిరుపతయ్య యాదవ్, ఉపాధ్యాయులు, నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### మంత్రి వాకిటి శ్రీహరి చొరవతో

## మఖ్తల్‌లో డిగ్రీ ఎగ్జామ్ సెంటర్‌కు గ్రీన్ సిగ్నల్

– ఈ ఏడాది నుంచే తీరనున్న డిగ్రీ విద్యార్థుల ప్రయాణ కష్టాలు



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, నవంబర్ 13 (ప్రజా జ్యోతి):** మఖ్తల్ ప్రాంత డిగ్రీ విద్యార్థుల ప్రయాణ కష్టాలకు మంత్రి వాకిటి శ్రీహరి చెక్ పెట్టారు. ఏండ్ల తరబడి డిగ్రీ పరీక్షలు రాసేందుకు మక్తల్ విద్యార్థులతో పాటు చుట్టుపక్కల కృష్ణ ,మాగనూరు, నర్వ, ఉట్కూరు ప్రాంతాలకు చెందిన డిగ్రీ విద్యార్థులు డిగ్రీ పరీక్షలు రాయాలంటే దాదాపు 100 కిలోమీటర్లకు పైగా ప్రతిరోజు ప్రయాణించి నారాయణపేట జిల్లా కేంద్రానికి వెళ్లి డిగ్రీ పరీక్షలు రాయాల్సిన దుస్థితి గతంలో ఉండేది. అయితే సమస్య మంత్రి వాకిటి శ్రీహరి దృష్టికి వచ్చిన వెంటనే... పాలమూరు యూనివర్సిటీ అధికారులతో మాట్లాడి మక్తల్ నియోజకవర్గ కేంద్రంలోనే డిగ్రీ ఎగ్జామ్ సెంటర్ ను ఏర్పాటు చేసి.. ఇకపై డిగ్రీ పరీక్షలు మక్తల్ పట్టణంలోనే విద్యార్థులు రాసే విధంగా ఈ ఏడాది నుంచే అమలయ్యేలా మంత్రి వాకిటి శ్రీహరి చొరవ తీసుకోవడంతో డిగ్రీ విద్యార్థులు ధన్యవాదాలు తెలిపినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. గురువారం మఖ్తల్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ మఖ్తల్ ప్రాంత అభివృద్ధి కోసం మంత్రి వాకిటి శ్రీహరి ఎనలేని కృషి చేస్తున్నారని అన్నారు. డిగ్రీ కాలేజీ కోసం మినీ స్టేడియంలో తాత్కాలికంగా ఏర్పాటు చేసి ఎలాంటి ఇబ్బంది లేకుండా డిగ్రీ విద్యార్థులు చదువుకునేలా ఏర్పాటు చేశారని, తాజాగా మక్తల్ లోనే డిగ్రీ పరీక్షలు రాసేలా మంత్రి వాకిటి శ్రీహరి చొరవ తీసుకున్నారని... అతి త్వరలో డిగ్రీ కాలేజీ శాశ్వత భవనాన్ని సైతం పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొస్తారని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్, మండల అధ్యక్షుడు గణేష్ కుమార్,నాయకులు కట్టా సురేష్ గుప్తా, టౌన్ ప్రెసిడెంట్ రవి కుమార్, మార్కెట్ డైరెక్టర్ ఫయాజ్, సీనియర్ నాయకులు గాయత్రి అనిల్, బోయ వెంకటేష్, గుంతలి రవి, మిస్కిన్ నాగరాజు, వాకిటి భాస్కర్, రాజు ,తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 17న దళితుల ఆత్మగౌరవ నిరసన ప్రదర్శన

– చలో ఢిల్లీ విజయవంతం చేద్దాం

– మీసాల నాగరాజు మాదిగ – ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి



**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్.** మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర నవంబర్ 17వ తేదీన దళితుల ఆత్మ గౌరవ నిరసన ప్రదర్శన మరియు చలో ఢిల్లీ విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు పిలుపునిచ్చారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చీఫ్ జస్టిస్ బి ఆర్ గవాయిపై దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసి అరెస్టు చేయలానే డిమాండ్ తో దళితుల ఆత్మ గౌరవ నిరసన ప్రదర్శన నిర్వహిస్తున్నామని మీసాల నాగరాజు మాదిగ అన్నారు. మన దేశంలో సామాజిక న్యాయాన్ని ఆచరించని వాళ్ళు ఆర్థిక సమానత్వాన్ని కోరుకొని వాళ్లు లింగ సమానత్వాన్ని అంగీకరించని వాళ్ళు నేటికీ ఉన్నారని అలాగే సామాజిక ఆర్థిక లింగ రాజకీయ సమానత్వాన్ని కోరుకునే వ్యక్తులు శక్తులుగా కూడ ఉన్నాయన్నారు వీరిద్దరి మధ్య సంఘర్షణ నేటికి కొనసాగుతునే ఉదన్నారు రాజ్యాంగ స్ఫూర్తిని నూటికి నూరు శాతం అమలు జరగాలని శక్తులకు రాజ్యాంగాన్ని రాజ్యాంగ స్ఫూర్తిని బలహీన పరచాలనే స్వార్థపర శక్తులకు వ్యతిరేకంగా దళితుల ఆత్మగౌరవ నిరసన ప్రదర్శన నిర్వహిస్తు న్నామన్నారు. నవంబర్ 17న నిర్వహించే ప్రదర్శన కు సామాజిక న్యాయం కోరే శక్తులు న్యాయ వ్యవస్థ స్వతంత్రతను నిలబెట్టే శక్తులను రాజ్యాంగాన్ని పరిరక్షించే దృక్పథం గల శక్తు లను ఐక్యం చేస్తూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలతో పాటు అగ్రకులలో ఉన్న వారితో ప్రదర్శన నిర్వహించి ఎమ్మార్పీఎస్ ను చూసి దేశం గర్వపడేలా విజయవంతం చేయడానికి జిల్లాలోని 15 మండలాల్లో ఉన్న మాదిగలందరూ హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో గడ్డల రాముడు మాదిగ, మీసాల శ్రీను మాదిగ మౌలాలి మాదిగ పరుశరాముడు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

### మూడు నెలలుగా జీతాలు రాక

## తీవ్ర ఇబ్బందులు పడుతున్న 2 ఏఎన్ఎంలు





**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 13 ప్రజాజ్యోతి** నారాయణపేట మండలంలోని వివిధ సబ్ సెంటర్లో పనిచేసే సెకండ్ ఏఎన్ఎం లకు గత మూడు నెలలుగా జీతాలు రాక ఇబ్బందులు పడుతున్నామని తీవ్ర ఆవేదన చెందారు సెకండ్ ఏఎన్ఎంలు కోటకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కింద పది సబ్ సెంటర్లకు దగ్గర పని చేసే ఏఎన్ఎం లకు గత మూడు నెలల నుంచి జిల్లా రాష్ట్రవ్యాప్తంగా జీతాలు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తమ కుటుంబాల పోషణ కోసం అప్పులు చేయాల్సిన పరిస్థితి వస్తుందన్నారు, సబ్ సెంటర్లకు సంబంధించిన ప్రతి రికార్డులు రాయాలంటే దాదాపు ఒక్కొక్క ఏఎన్ఎం కు 30 రికార్డులు ఉంటాయి ఆ రికార్డులకు సంబంధించిన ఎలాంటి అమౌంటు రాలేదు ఇటు జీతాలు రాక ఇటు రెగ్యులర్ కాకా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన చెందారు, సెంటర్ల కింద వెళ్లే విలేజ్ లకు చాలా గ్రామాలకు రవాణా సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నామని అప్పులు చేసి ఆటోలకు వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడుతుందన్నారు కాబట్టి ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా పని చేస్తున్న సెకండ్ ఏఎన్ఎం లను రెగ్యులర్ చేసి పెండింగ్ లో ఉన్న జీతాలు విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు, సావిత్రమ్మ, అనురాధ, ఇందిరా, అరుణ, మాధవి తిరుపతమ్మ, సుజాత శోభ అనురాధ లు డిమాండ్ చేశారు.

### పడమటి ఆంజనేయస్వామి

## బ్రహ్మోత్సవాలపై మంత్రి సమీక్ష సమావేశం

– పడమటి అంజన్న బ్రహ్మోత్సవాలు రాష్ట్రమంతా తెలిసేలా బ్రహ్మాండంగా నిర్వహించాలి: మంత్రి వాకిటి శ్రీహరి

– భక్తులు కోనేరులో మునిగి పడమటి అంజన్న దర్శనం చేసుకునేందుకు కోనేరును సిద్ధం చేయాలి

– శ్రీ పడమటి అంజన్న బ్రహ్మోత్సవాల గోడపత్రికలను ఆవిష్కరించిన మంత్రి వాకిటి శ్రీహరి









**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, నవంబర్ 13 (ప్రజా జ్యోతి):** రాష్ట్ర నలుమూలలకు శ్రీ పడమటి ఆంజనేయస్వామి విశిష్టత తెలిసే విధంగా అందరూ సమన్వయంతో పనిచేసి స్వామివారి బ్రహ్మోత్సవాలను బ్రహ్మాండంగా నిర్వహించాలని రాష్ట్ర పశుసంవర్ధక మత్స్య క్రీడల యువజన మంత్రి వాకిటి శ్రీహరి అన్ని శాఖల అధికారులకు సూచించారు. గురువారం నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణ కేంద్రంలో శనిదోశ, అపమృత్యుదోష పరిహారకుడు జాంబవంతుల వారిచే ప్రతిష్టించబడిన శ్రీ శ్రీ పడమటి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాల పురస్కరించుకుని బ్రహ్మోత్సవాల నిర్వహణపై సంబంధిత అధికారులతో రాష్ట్ర పశుసంవర్ధక మత్స్య క్రీడల యువజన మంత్రి వాకిటి శ్రీహరి సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా మంత్రి వాకిటి శ్రీహరి పడమటి అంజన్న ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శనం చేసుకున్నారు. ఆలయ ధర్మకర్త ప్రాణేషాచారి, ఉడిపి పెజావార మఠం ధర్మ ప్రచారక్ విద్వాన్ రాఘవేంద్ర ఆచార్య తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనం అందజేశారు. అనంతరం మంత్రి ఆలయ ఈవో, ఆలయ ధర్మకర్త తో భక్తులతో కలిసి శ్రీ పడమటి ఆంజనేయ స్వామి 2025 వ సంవత్సరపు బ్రహ్మోత్సవాల గోడపత్రికలను ఆవిష్కరించారు. శ్రీ పడమటి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సంబంధిత అన్ని శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ డిసెంబర్ మొదటి వారంలో జరగనున్న శ్రీ పడమటి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించుకుందామని రాష్ట్ర పశుసంవర్ధక క్రీడల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. బ్రహ్మోత్సవాలకు వివిధ శాఖల అధికారులు చేపట్టాల్సిన పనుల గురించి వివరించడంతో పాటు అధికారుల నుండి సలహాలు సూచనలు స్వీకరించారు. అన్ని శాఖల అధికారులు బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు భాగస్వాములై సమన్వయంతో పని చేయాలని మంత్రి సూచించారు. బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించేందుకు అందరు సహకరించాలని గత ఏడాది కొత్త ఒరవడితో పట్టణ ప్రధాన రోడ్ల పై స్వాగత తోరణాలు లైటింగ్ తో ఏర్పాటు చేసి ప్రత్యేక ఆకర్షణగా చేపట్టడం జరిగిందన్నారు. గత ఏడాది కంటే ఈ సంవత్సరం స్వామివారి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయనున్నట్లు ఆయన తెలిపారు. శ్రీ పడమటి అంజన్న జాతర ఉత్సవాలకు వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసే భక్తులకు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు ఎదురవకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులు పట్టణ ప్రజల పై ప్రతి ఒక్కరి పై ఉందన్నారు. బ్రహ్మోత్సవాలలో రాజకీయాలకు తావు లేదని అన్ని పార్టీల ప్రతినిధులు భాగస్వాములై కలిసి ఉత్సవాలు నిర్వహించే ముందుకు రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కొన్ని దశాబ్దాలుగా పాడుబడిన పుష్కరిణి (కోనేరు)ను ఈ ఏడాది పునరుద్ధరించడం జరిగిందని భక్తులు కోనేరులో స్నానమాచరించి స్వామిని దర్శించుకున్న ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. కోనేరు సుందరీకరణ పనులకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి కృతజ్ఞతలు తెలిపారు. అధికారులంతా బ్రహ్మోత్సవాల సందర్భంలో అందుబాటులో ఉండి భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వంశపారంపర్య ధర్మకర్త పి.ప్రాదేశాచారి, ఆలయ ఈవో కవిత, మాజీ ఎంపీపీ అధ్యక్షులు కొండయ్య, గడ్డంపల్లి హనుమంతు, మాజీ జడ్పిటీసీ జి .లక్ష్మారెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ బి. గణేష్ కుమార్, నాయకులు కట్టా సురేష్ కుమార్, గాయత్రి అనిల్ కుమార్, బోయ రవికుమార్, కావలి తాయప్ప, బోయ నరసింహ, పూజ శివరాజ్, తహశీల్దార్ సతీష్ కుమార్, ఎంపీడీవో రమేష్, మున్సిపల్ కమిషనర్ శ్రీరాములు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ట్రిపుల్ ఐటీ విద్యార్థులు

## లక్ష్యసాధనతో ముందుకు సాగాలి

– కలెక్టర్ విజయేందిర బోయి

– సదుపాయాలు, బోధనపై సంతృప్తి వ్యక్తం – విద్యార్థులతో ముఖాముఖి



**మహబూబ్ నగర్ నవంబర్ 13 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** మహబూబ్‌నగర్ జిల్లాకు తలమానికంలా రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (ట్రిపుల్ ఐటీ) నిలువనుందని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి పేర్కొన్నారు. గురువారం ఉదయం కలెక్టర్ స్వయంగా ట్రిపుల్ ఐటీని సందర్శించి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. విద్యార్థులకు అందిస్తున్న వసతి, భోజన సదుపాయాలు, విద్యా బోధన, ప్లేగ్రౌండ్, సాంస్కృతిక కార్యక్రమాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. మెస్ వంటగదిని పరిశీలించి, వంటకాల నాణ్యత ప్రమాణాలను పరిశీలించారు. ప్రతిరోజు అందించే మెనూ వివరాలను కూడా పరిశీలించారు. తరగతి గదులను సందర్శించిన కలెక్టర్, విద్యార్థుల సమస్యలను తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల నుండి, ముఖ్యంగా తెలుగు మీడియం బ్యాక్‌గ్రౌండ్ నుండి వచ్చిన విద్యార్థుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ మొదటి బ్యాచ్ బాగా చదివితే తదుపరి బ్యాచ్‌లకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. మొబైల్ ఫోన్ల వల్ల కలిగే ప్రతికూల ప్రభావాలను వివరిస్తూ, సమయానికి విలువనిచ్చి ప్రణాళికబద్ధంగా చదివి లక్ష్యసాధనకు కృషి చేయాలని విద్యార్థులను ఉద్బోధించారు. స్పోర్ట్స్ క్లబ్, కల్చరల్ క్లబ్‌లను త్వరలో ఏర్పాటు చేయాలని ప్రిన్సిపాల్‌కు సూచించారు. విద్యార్థులకు ప్రేరణనిచ్చే పుస్తకాలు, సినిమాలను ప్రొజెక్టర్ ద్వారా చూపించాలనే ఆలోచనను సూచిస్తూ, ప్లేగ్రౌండ్ శుభ్రతపై మున్సిపల్ అధికారులకు సూచనలు ఇస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌తో పాటు అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కోదండపూర్ పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ









**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) నవంబర్ 13:** ఎన్ హెచ్-44 లో రోడ్డు ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు వార్షిక తనిఖీల్లో భాగంగా గురువారం రోజున కోదండాపూర్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావుజోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండలం కోదండాపూర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ శ్రీ టి.శ్రీనివాసరావు,స్టేషన్ ఆవరణ,రికార్డులు, సిబ్బంది క్రమశిక్షణ, యూనిఫార్మ్ టర్న్ ఔట్ తదితర అంశాలను పరిశీలించారు.ఈ స్టేషన్ పరిధిలో ఉన్న ఎన్ హెచ్-44 రోడ్డు లో ప్రమాదాలు నివారించేందుకు బ్లాక్ స్పాట్స్ గుర్తించి,రాత్రి సమయంలో రోడ్డు పక్కన వాహనాలు నిలిపి నిద్రించే డ్రైవర్లకు ముందస్తు హెచ్చరికలు ఇవ్వాలని సూచించారు.రోడ్ సేఫ్టీ కోసం ఏర్పాటు చేసిన విలేజ్ రోడ్ సేఫ్టీ కమిటీలు చురుకుగా పనిచేయాలని ఆదేశించారు.ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తించి,ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు జరపాలని,సైబర్ నేరాల నివారణకు కమ్యూనిటీ పోలిసింగ్ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.సీసీ కెమెరాల ప్రాధాన్యతపై ప్రజల్లో అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.చివరగా స్టేషన్ నిర్వహణ, రికార్డుల మెయింటెనెన్స్‌పై సంతృప్తి వ్యక్తం చేసిన ఎస్పీ,మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పిలుపునిచ్చారు. ఈ తనిఖీలో అదనపు ఎస్పీ శ్రీ కె.శంకర్,డిఎస్పీ మొగిలయ్య,సీఐ రవిబాబు పాల్గొన్నారు.

## "కలీం సార్ ప్రమోషన్ ఫైలు కదిలేది ఎప్పుడు...? అడ్డుపడుతున్నది ఎవరు..?"



**మహబూబ్ నగర్ నవంబర్ 13 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** మహబూబ్‌నగర్ జిల్లా విద్యాశాఖలో ఒక అధికారికి పదోన్నతి ఫైలు చాలా కాలంగా కదలకుండా నిలిచిపోయిందన్న చర్చలు మళ్లీ ముదురుతున్నాయి. కలెక్టర్ విజయేంద్ర బోయి దృష్టి సారించినా చలనం రావడం లేదని, కార్యాలయంలో పాతుకు పోయిన సదరు అధికారి మహ్మద్ అబ్దుల్ కలీం సార్‌కు పదోన్నతి హక్కుగా దక్కాల్సిన ఫైల్ 'ఎవరి' అడ్డంకుల వల్ల ముందుకు సాగడం లేదనే ప్రశ్నలు ఉద్యోగ వర్గాల్లో వినిపిస్తున్నాయి. ఇక కలీం సార్ ప్రమోషన్ ఫైల్ కదలడంలో 'శంభు ప్రసాద్' "మధు" అనే అధికారుల స్వార్థ పూరితమైన, "బంధు ప్రీతి" తో కూడిన అధికార జోక్యం ఉన్నదన్న వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారం వెనుక అంతర్గత లాబీయింగ్, వ్యక్తిగత అనుబంధాలు కారణమా.? లేక ఉద్దేశపూర్వకంగా ఆలస్యం చేస్తున్నారా.? అనే అనుమానాలు తలెత్తుతున్నాయి. విద్యాశాఖలో పారదర్శకత కరువై, కృషి, అర్హత కంటే 'సన్నిహిత సంబంధాలు' ప్రాధాన్యం పొందుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఫైల్ గమ్యం చేరే రోజెప్పుడు..? కలీం సార్ న్యాయం పొందే సమయం ఎప్పుడన్నది ఇప్పుడు జిల్లా విద్యావ్యవస్థలో ప్రధాన చర్చగా మారింది. "న్యాయం ఆలస్యమవుతుందేమో కాని ఆగదు" అంటున్నారు సహచర ఉపాధ్యాయులు. కలీం సార్ ప్రమోషన్ ఫ్యాన్ కదలని దిశ – గాలి లేనిదే ఫైలు ఎగరదాయే.!! ఎక్కడో ఒక గది మూలలో ఒక ఫైలు పసుపుపచ్చగా మారిపోతూ ఉంటుంది... దానిపై "ప్రమోషన్ – మహ్మద్ అబ్దుల్ కలీం" అని రాసి ఉంటుంది. కానీ ఆ ఫైలు కదలదు. ఎందుకంటే అది ఎగరడానికి గాలి ఉండాలి, ఆ గాలి జిల్లా విద్యా శాఖ కార్యాలయంలో సుపరిండెంట్ "శంభు ప్రసాద్ " దగ్గర సీనియర్ అసిస్టెంట్ "మధు" నిర్దేశంలో బంధింపబడి ఉందట.! జిల్లా విద్యాశాఖలో ఫ్యాన్ తిరిగేది సైలెంట్ మోడ్‌లో... కానీ కలీం సార్ ప్రమోషన్ ఫ్యాన్ మాత్రం స్టాండ్‌బై మోడ్‌లోనే.! ఆ ఫ్యాన్‌కు స్విచ్ ఆన్ చేసే పవర్ ఎవరిదో అందరికీ తెలుసు, కానీ ఎవరూ చెప్పడానికి సాహసించరు. ప్రతి సంవత్సరం కొత్త నియమాలు, నూతన మార్గదర్శకాలు, కానీ పాత ఫైళ్లు మాత్రం అదే పాత రాగం – "అనమర్థ కారణాలతో నిలిపివేయబడినవి". ఫైల్ కదిలించమంటే, కాగితం కదలుతుంది కానీ నిర్ణయం మాత్రం కదలదు! ఇక కలీం సార్ లాంటి అర్హులైనవారు, సర్వీస్‌లో ప్రతిభ కనబరిచినా, "నువ్వు ఎవరి జట్టులో..?" అనే ప్రశ్న ఎదుర్కొనకపోతే ఆ ఫైల్ ఎప్పుడూ ఫ్లై అవ్వదు. ఫైలు కదలాలంటే 'సిఫారసు గాలి', 'లాబీయింగ్ ఫ్యాన్', 'సీనియారిటీ ప్లగ్' – అన్నీ సరైన కనెక్షన్లలో ఉండాలి! కలీం సార్ ప్రమోషన్ ఎప్పుడో.. రాబోతుందేమో... కానీ అప్పటివరకు ఫైల్ దస్తర్ కింద ధ్యానం చేస్తూనే ఉంటుంది. ఇదే విద్యాశాఖలో అవినీతి లో చిక్కుకున్న వాయు ప్రవాహం.

# ధాన్యం కొనుగోళ్లను మరింత వేగవంతం చేయాలి

- సెంటర్లలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలి
- హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**ఎల్కతుర్తి నవంబర్ 13 (ప్రజా జ్యోతి) :** ఎల్కతుర్తి మండలం సూరారం,ఎల్కతుర్తి ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సూరారంలోని ధాన్యం కొనుగోలు సెంటర్లో నిర్వాహకుల పనితీరు, వసతులు సరిగా లేకపోవడం పై కలెక్టర్ ఆగ్రహం హనుమకొండ: ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సంబంధిత అధికారులు, సెంటర్ల నిర్వాహకులను ఆదేశించారు. గురువారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం సూరారం, ఎల్కతుర్తి లోని ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా సూరారం గ్రామంలోని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి కొనుగోలుకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. ఇప్పటివరకు ఎంత ధాన్యం కొనుగోలు చేశారని ఆరా తీశారు. ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద సరైన వసతులు లేకపోవడంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద తాగునీరు, నీడ సౌకర్యాన్ని ఏర్పాటు చేయకపోవడంపై నిర్వాహకుల పట్ల కలెక్టర్ అసంతృప్తిని వ్యక్తం చేశారు. రికార్డుల నిర్వహణ సక్రమంగా లేకపోవడం, కనీస సౌకర్యాలను ఎందుకు కల్పించలేదని నిర్వాహకులను ప్రశ్నించారు. ఎల్కతుర్తి లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న రైతులతో కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ వరి ధాన్యంలో తేమశాతాన్ని పరిశీలించి కొనుగోలు చేసిన వెంటనే కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. వ్యవసాయ విస్తరణ అధికారులు టోకెన్ ఇచ్చిన తర్వాతనే సెంటర్ నిర్వాహకులు ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. గన్నీ సంచులు సరిపోను దాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఉండాలని, గన్ని సంచుల అవసరం మేరకు ఏపీవోకు సమాచారం అందించి ఇండెంట్ పెట్టించాలన్నారు. ప్రతి దాన్యం కొనుగోలు వద్ద తప్పనిసరిగా ధాన్యానికి సంబంధించిన కనీసం మద్దతు ధర, తేమశాతం, తదితర వివరాలు తెలిపే బ్యానర్ ను ఏర్పాటు చేయాలన్నారు. ఆ బ్యానర్‌లో ధాన్యం కొనుగోలుకు సంబంధించిన



అంశాలపై ఇబ్బందులు ఫిర్యాదుల కోసం రైతులకు ఉపయోగపడే విధంగా కంట్రోల్ రూమ్ నంబర్ ను ఉంచాలన్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద తప్పనిసరిగా తాగునీరు, నీడ సౌకర్యాలు ఉండాలని, గన్ని సంచులను భద్రపరచుకోవడానికి గది ఉండాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యాన్ని వర్షాల నుండి కాపాడుకోవడానికి టార్పాలిన్ కవర్లు సిద్ధంగా ఉంచాలన్నారు. ప్యాడి క్లీనర్ల ద్వారా ధాన్యాన్ని క్లీన్ చేసుకునేలా సౌకర్యం ఉండాలన్నారు. రైతులు ధాన్యం తరలింపును సొంత ఖర్చులతో చేయవద్దని, ధాన్యం కాంట పూర్తి కాగానే ప్యాడి ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్ల ద్వారా మిల్లులకు తరలించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, సివిల్ సప్లై కార్పొరేషన్ మేనేజర్ మహేందర్, స్థానిక తహసిల్దార్ ప్రసాదరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఎల్కతుర్తి తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్



**ఎల్కతుర్తి నవంబర్ 13 (ప్రజాజ్యోతి) :** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులు, సాదాబైనామా దరఖాస్తుల గురించి తహసీల్దార్ ప్రసాద్ రావు ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తుల రిపోర్టు ను కలెక్టర్ పరిశీలించారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులు,సాదాబైనామా దరఖాస్తు లను త్వరగా పరిష్కరించాలని తహసీల్దార్ ను కలెక్టర్ ఆదేశించారు. తహసీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా నాయబ్ తహసీల్దార్ రమేష్, తదితరులు ఉన్నారు.

## పరారిలో ఉన్న నిందితుడు అరెస్ట్

**శాయంపేట నవంబర్ 13 ప్రజాజ్యోతి :** లారి డ్రైవర్ పై దాడి చేసి పరారీలో ఉన్న నిందితున్ని పట్టుకున్నట్టు సీఐ రంజిత్ రావు తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం గతనెల 18 న మాందారి పేట సెంటర్ వద్ద కొంతమంది లారీ ఓనర్, డ్రైవర్ పై దాడికి పాల్పడ్డారు. దీంతో లారీ డ్రైవర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి అందులోని కొందరిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపించడం జరిగింది. అందులో పరార్ లో ఉన్న మస్కే రవితేజని గురువారం పట్టుకొని కోర్టు కు హాజరు పరచగా మెజిస్ట్రేట్ రిమాండ్కు పంపించడం జరిగిందని తెలిపారు.

## రాష్ట్రస్థాయి తాంగ్ తా పోటీలకు ఎంపికైన డిస్నీల్యాండ్ స్కూల్ విద్యార్థులు



**దామెర, నవంబర్ 13 (ప్రజాజ్యోతి) :** రాష్ట్రస్థాయి తాంగ్ తా పోటీలకు డిస్నీల్యాండ్ స్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారు. ఇటీవల మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు లో నిర్వహించిన జిల్లా స్థాయి తాంగ్ తా పోటీల్లో డిస్నీల్యాండ్ విద్యార్థులు ఐదుగురు ఉత్తమ ప్రతిభ కనపరిచి ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు సెలెక్ట్ కావడం ఎంతో గర్వకారణమని స్కూల్ యాజమాన్యం దయ్యాల మల్లయ్య, దయ్యాల సదయ్య, బాలుగు లక్ష్మీనివాసం, శోభారాణి, రాకేష్ భాను, దినేష్ చందర్లు తెలియజేశారు. వీరిలో అండర్-17 విభాగంలో కోరె ప్రమోద్ సాయి-10వ, కదారి కార్తికేయ-10వ, దద్దు అభిరామ్-8వ తరగతి, అండర్-14 విభాగం లో ఎల్. విష్ణు-8వ, కసగాని జై గౌడ్-7వ తరగతి విద్యార్థులు ఉన్నారు. అలాగే విద్యార్థుల కోచ్ వెంకటేష్ ను మరియు విద్యార్థులను యాజమాన్యం, ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు, తల్లిదండ్రులు అభినందించారు.

## విద్యాసంస్థలపై దాడులు అమానుషం


- మండల ట్రస్మా నాయకులు సుధీర్ రావు, కార్తీక్ రావు



**ఎల్కతుర్తి నవంబర్ 13 ప్రజాజ్యోతి :** ప్రైవేట్ విద్యాసంస్థలపై విద్యార్థి సంఘాలు చేసిన భౌతిక దాడులను తీవ్రంగా ఖండించారు ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్య ప్రతినిధులు. హనుమకొండ కలెక్టరేట్ ఎదుట శాంతియుత నిరసన కార్యక్రమం నిర్వహించి, దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్,పోలీస్ అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎల్కతుర్తి మండల ట్రస్మా నాయకులు సుధీర్ రావు, కార్తీక్ రావు మాట్లాడుతూ.. విద్యా రంగం పవిత్రమైనది. విద్యార్థుల భవిష్యత్తును నిర్మించే ఉపాధ్యాయులపై దాడులు చేయడం మానవత్వానికి విరుద్ధం" అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వేలాదిమంది యాజమాన్య ప్రతినిధులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఎల్కతుర్తి మండలంలోని అన్ని ప్రైవేట్ పాఠశాలలు ర్యాలీ రూపంలో ఈ నిరసనలో భాగమయ్యాయి.

## అక్రమ మొరం తరలింపు..!! చోద్యం చూస్తున్న అధికారులు..??







**దామెర, నవంబర్ 13 (ప్రజాజ్యోతి) :** దామెర మండల కేంద్రం నుండి కొందరు వ్యక్తులు అక్రమంగా మొరం తరలిస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా మండల కేంద్రంలోని ప్రభుత్వ స్థలం నుండి కొందరు వ్యక్తులు ఎదేచ్ఛగా మట్టి తరలిస్తున్నారు. ఒక్క ట్రిప్పు తరలిస్తేనే ట్రాక్టర్లు 'సీజ్' చేసే పోలీసు అధికారులు, రెవెన్యూ అధికారుల కను సన్నల్లోనే మట్టి తరలింపు జరుగుతుంది. దీంతో స్థానికులు అధికారుల తీరుతో మండి పడుతున్నారు. అక్రమంగా మట్టి తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

## చెట్టును ఢీ కొన్న కారు, స్పాట్‌లో ఇద్దరు మృతి

- మరో ఇద్దరికి గాయాలు





**ఆత్మకూరు, నవంబర్ 13 (ప్రజాజ్యోతి) :** చెట్టును కారు ఢీకొట్టిన ఘటనలో ఇద్దరు మృతి చెందగా.. మరో ఇద్దరికి గాయాలయ్యాయి. ఈ ఘటన హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం కొత్తగట్టు శివారులో బుధవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం రేపాక పల్లికి చెందిన పార్శ సంపత్, హనుమకొండ జిల్లా పరకాల మండలానికి చెందిన బొంపల్లి కిషన్, వెంకటేశ్, ఆత్మకూరుకు చెందిన చింతపట్ల మురళీకృష్ణలు కలిసి కారులో పరకాల నుంచి హనుమకొండ వైపు వెళ్తున్నారు. అర్ధరాత్రి సమయంలో కొత్తగట్టు శివారులో కారు అతివేగంగా వెళ్తూ రహదారి పక్కనున్న చెట్టును బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో పార్శ సంపత్, బొంపల్లి కిషన్ అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్ర గాయాలపాలైన మురళీకృష్ణ, వెంకటేష్లను వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి, మృతదేహాలను మార్చురీకి తరలించారు. సంఘటనా స్థలంలో సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నట్లు, ఘటనకు గల కారణాలు తెలియసుకునేందుకు ఎంక్వయిరీ చేస్తున్నట్టు ఎస్సై తిరుపతి తెలిపారు.

## తన జీవితాన్ని తెలంగాణ కోసం అర్పించిన గొప్ప త్యాగి కాళోజీ

- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 13, (ప్రజాజ్యోతి) :** ప్రజాకవి, పద్మ విభూషణ్ కాళోజీ నారాయణరావు వర్ధంతి సందర్భంగా ఆయన సేవలను ఎమ్మెల్యే నాయిని స్మరించుకున్నారు. నవంబర్ 13 తేదీ కాళోజి నారాయణ రావు వర్ధంతి సందర్భంగా నక్కలగుట్ట ప్రధాన రహదారిలో ఉన్న కాళోజీ విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి ఘనంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహోన్నతమైన కాళోజి తెలంగాణ అస్తిత్వాన్ని, సాహిత్య సాంస్కృతిక సాహిత్యాన్ని ప్రపంచానికి చాటేందుకు కవిగా తన కలాన్ని గళాన్ని మొత్తంగా తన జీవితాన్ని తెలంగాణ కోసం అర్పించిన కాళోజీ కృషి చిరస్మరణీయ మని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కుడా చైర్మన్ ఇనగల వెంకట్రాంరెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఇవి శ్రీనివాస్ రావు, స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు విద్యతో పాటు జీవన నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

- తాసిల్దార్ శ్రీనివాస్



**రాయపర్తి నవంబర్ 13 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని కొత్తూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం నిర్వహించిన స్ఫూర్తి కార్యక్రమంలో రాయపర్తి మండల తహసిల్దార్ శ్రీనివాస్ పాల్గొని పిల్లలకు జీవన నైపుణ్యాలను గురించి వివరించుతూ మంచి జిపిఏతో పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించడానికి అవసరమైన సూచనలు చేయడం జరిగింది. అదేవిధంగా పాఠశాలలో వండుతున్నటువంటి మధ్యాహ్న భోజనాన్ని కూడా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విటోబ పూర్వ ప్రధాన ఉపాధ్యాయులు బాబురావుతో పాటు ఉపాధ్యాయునిఉపాధ్యాయులు అంతా పాల్గొనడం జరిగింది.

## కొంకపాక గ్రామం పంట పొలాల్లో గుర్తు తెలియని మృతదేహం లభ్యం...



**పర్వతగిరి, నవంబర్ 13 (ప్రజాజ్యోతి) :** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని కొంకపాక గ్రామ శివారులోని కొంకపాక గ్రామానికి చెందిన గద్దల రాములు వ్యవసాయ పొలంలో గుర్తు తెలియని సుమారు 65 వయస్సు గల వ్యక్తి ఒంటిపై లేత గులాబీ రంగు లుంగీ, నీలి రంగు చొక్కా గల మృతదేహం లభ్యం అయినట్లు ఎస్సై ప్రవీణ్ పేర్కొన్నారు. రాములు తన వ్యవసాయ పొలం పనులకు వెళ్లగా దుర్వాసనలు రావడంతో పరిశీలించగా మృతదేహం ఉన్నట్లుగా గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు పేర్కొన్నారు. మృతదేహం వద్ద ఎలాంటి ఆధారాలు లభ్యం కాలేదని, పూర్తి వివరాలుకు పర్వతగిరిఎస్సై ఫోన్ నెంబర్ 87126 85242తో పాటు పోలీస్ స్టేషన్ నెంబర్ 8712685028 లకు సంప్రదించాలన్నారు.

# వరంగల్ బస్టాండ్‌లో పడవ ప్రయాణం

- ప్రయాణికులకు బస్సులకు బదులు పడవలు వచ్చేలా చేసిన స్థానిక మంత్రి కొండా సురేఖకి అభినందనలు
- బిజెపి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్
- మంత్రిగా ఉండి తూర్పు నియోజకవర్గం ప్రజలకు చేసింది శూన్యం






**వరంగల్ సిటీ, నవంబర్ 13(ప్రజాజ్యోతి) :** తెలంగాణలో హైదరాబాద్ తర్వాత రెండో రాజధానిగా పేరొందిన వరంగల్ జిల్లా కేంద్రానికి కనీసం బస్టాండ్ లేని పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం ఉన్న బస్టాండ్ ను కూల్చి ఏళ్ళు గడుస్తున్న కనీసం ఒక్క ఇటుక కూడా పేర్చిన పరిస్థితి లేదు. అడుగు భాగంలో మట్టిని తోడి అలాగే వదిలేయడంతో పెద్ద స్విమ్మింగ్ పూల్ గా మారింది. దీనిపై వరంగల్ జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్, రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు ఆధ్వర్యంలో గురువారం బస్టాండు వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. స్విమ్మింగ్ బోట్స్ తెప్పించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక మంత్రి కొండా సురేఖ, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ముఖాలతో ఉన్న మాస్కులు ధరించి వారిని ఆ నీళ్లలో బోట్ షికారు చేయించారు. వరంగల్ వాసులకు పడవ ప్రయాణం కల్పించిన మంత్రి సురేఖకు ధన్యవాదాలు అంటూ పూలు జల్లి నిరసన తెలిపారు. నిత్యం ప్రజలు బస్టాండ్ సౌకర్యం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి రాజకీయాలపై ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యలపై లేదని దుయ్యబట్టారు. వెంటనే బస్టాండ్ పనులు ప్రారంభించి తొందరగా నిర్మాణం పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, రత్నం సతీష్, మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు, రాష్ట్ర నాయకులు కంభంపాటి పుల్లారావు, జిల్లా ప్రధాన కార్యదర్శిలు బాకం హరిశంకర్, మల్లాడి తిరుపతిరెడ్డి, గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, జలగం రంజిత్ రావు, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు మరియు జిల్లా, మండల పదాధికారులు, వివిధ మోర్చా జిల్లా అధ్యక్షులు, నాయకులు, మహిళా మోర్చా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో ఉండి నైపుణ్యాలనుపెంపొందించు కోవాలి

జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు





**రాయపర్తి నవంబర్ 13 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం లోని మైలారం గ్రామంలో గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమాదేవి అధ్యక్షతన స్ఫూర్తి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు నైపుణ్యాలను పెంపొందించుకొని సమాజంలో నిలదొక్కుకోవాలన్నారు. విద్యార్థులకు ప్రేరణత్మకమైన సందేశాన్ని అందించారు. విద్యార్థులు నిత్యజీవితంలో క్రమశిక్షణతో ఉండాలన్నారు. నిత్య జీవితంలో ఎదురయ్యే సమస్యలను సమయస్ఫూర్తితో ఎదుర్కొంటూ ముందుకు సాగాలని మంచి అలవాట్లను పెంపొందించుకోవాలని అన్నారు. శ్రమ పట్ల గౌరవభావాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. సమస్యలను ఎదుర్కొంటూ ముందుకు సాగాలని అన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలను నాటాలని తెలిపారు. పాఠశాలలో వివిధ సబ్జెక్టులతో పాటు కోకరిక్యులర్ ఆక్టివిటీస్ ను పెంపొందించుకోవాలని అన్నారు. తమ బలాలను బలహీనతలను గుర్తించి ముందుకు సాగాలని కోరారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థుని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్లు ఎవరిచ్చే బిక్ష కాదు ఇది మా హక్కు

బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ పైడిపల్లి రమేష్



**భూపాలపల్లి టౌన్ ప్రజాజ్యోతి, నవంబర్ 13 :** రిజర్వేషన్లు ఎవరిచ్చే బిక్ష కాదు ఇది మా హక్కు అనే నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో బీసీల ధర్మ పోరాట దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ విద్యా, ఉద్యోగ , రాజకీయ రంగాల్లో కల్పించాలని ఒకరోజు దీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా బీసీ జేఏసీ చైర్మన్ పైడిపల్లి రమేష్ మాట్లాడుతూ, దేశ జనాభాలో మెజారిటీ అయిన బీసీలు ప్రతి రంగంలోనూ వెనుకబడినారు. రాజకీయ, ఆర్థిక, విద్యా ,ఉద్యోగ, వ్యాపార రంగాల్లో ఎక్కడ కూడా వారికి జనాభా ప్రాతిపదికన ప్రాతినిధ్యం లేదు. రాజకీయంగా చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు లేవు ,అందువల్ల చట్టసభలలో వారి ఉనికి నామ మాత్రమే. ఉద్యోగాలు విద్యా రంగాల్లో కూడా రిజర్వేషన్లు పూర్తిగా అమలు కావడం లేదు. బీసీలకు రిజర్వేషన్ సాధించాలంటే అన్ని రాజకీయ పార్టీలు, బీసీ ఎస్సీ ఎస్టీలు ఐక్యంగా పోరాడవలసిన అవశ్యకత ఏర్పడిందని రానున్న రోజుల్లో బీసీ ఉద్యమాన్ని గ్రామ గ్రామాన బలోపేతం చేస్తూ రిజర్వేషన్లు సాధించేంతవరకు ముక్క వోని దీక్షతో అందరూ కలిసికట్టుగా పోరాడాలని పిలుపునిచ్చారు. బీసీల కోసం ఎవరు మద్దతిచ్చిన వారి మద్దతు తీసుకుంటామని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ పరిస్థితుల్లో బీసీ సమాజం మా వాటా మాకు కావాలి - మా అధికారం మాకు కావాలి అనే నినాదంతో మేల్కొని తమ న్యాయబద్ధమైన హక్కుల కోసం యుద్ధం చేయాల్సిన పరిస్థితులు ఏర్పడినవి. 42శాతం రిజర్వేషన్ ను భారత రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలనీ రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుతానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ తో పాటు బీసీ జేఏసీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటి కో కన్వీనర్లు బర్ల గట్టయ్య పటేల్,గుమ్మడి ప్రదీప్ పటేల్, అమృత అశోక్ కురుమ, ఆర్డినేటర్ శేఖర్ నాని, బీసీ జేఏసీ మహిళా చైర్మన్ మేకల రజిత, జాతీయ బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు తాటికంటి రవి కుమార్, బీసీ అజాది ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు క్యాతం మహేందర్, జేఏసీ మహిళ నాయకులు పుట్టపాక పుష్ప, ఓరుగంటి లక్ష్మి, చింతల లత, బీసీ హక్కుల సాధన సమితి అధ్యక్షులు బీమానాథుని సత్యనారాయణ, కురుమ సంఘం జిల్లా కన్వీనర్ కోరే సుధాకర్, గౌడ సంఘం జిల్లా నాయకులు తాటి అశోక్ గౌడ్, ముంజల రవీందర్ గౌడ్, బీసీ సంఘాల నాయకులు నారగోని ఎల్లస్వామి, ఎంజల రమేష్, బాలాగోని రమేష్, కంచు రాజేందర్, మాధవాచారి, బీసీ దీక్షకు మద్దతుగా బీసీ ఎస్సీ ఎస్టీ జిల్లా కో ఆర్డినేటర్ కొత్తూరి రవీందర్, బీసీ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు కౌటం రవి పటేల్, సమతా సైనిక్ దళ్ రాష్ట్ర కార్యదర్శి ముద్దమల్ల భార్గవ్ ,బీజేపీ రాష్ట్ర నాయకులు దొంగల రాజేందర్,బీజేపీ పట్టణ అధ్యక్షులు గీసా సంపత్ తెలిపారు. జేఏసీ యూత్ నాయకులు పూర్ణ యాదవ్, రేగళ్ల వంశీ, కాల్లోజు దిలీప్, గుజ్జెటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తన రచనలతో ప్రజల్లో చైతన్యాన్ని నింపిన మహనీయుడు కాళోజి

**బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య**

తుంగతుర్తి, నవంబర్ 13,(ప్రజా జ్యోతి): ప్రజా ఉద్యమాలకు తన జీవితాన్ని ధారబోసిన మహనీయుడు కాళోజి నారాయణరావు అని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ



సీతయ్య అన్నారు. మహనీయుడు కాలేజీ వర్ధంతి సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కలిసి కాళోజి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సీతయ్య మాట్లాడుతూ... సమాజంలోని అన్యాయాలకు అణచివేతలనే ఇతివృత్తంగా చేసుకొని తన రచనలతో ప్రజల్లో చైతన్యాన్ని నింపిన మహనీయుడు కాళోజి అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనకు పరితపించిన అక్షర తపస్వి కాళోజి నారాయణరావు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండగానీ రాములు గౌడ్, గోపగాని శ్రీనివాస్, కోదాడ మాజీ కౌన్సిలర్ లలిత, రమేష్, వెంకన్న, తడకమల్ల రవికుమార్, వెంకటేష్, మహేందర్, రాజేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే గాదరి

తుంగతుర్తి, నవంబర్ 13,(ప్రజా జ్యోతి): తుంగతుర్తి మండల పరిధిలోని సంగెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు సీనియర్ నాయకులు మల్యాల రాములు సాయి కృష్ణ -మౌనిక ల వివాహం ఇటీవల జరగగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి





కిషోర్ కుమార్ గురువారం రాములు నివాసానికి వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తిరుమలగిరి మండల కేంద్రంలోని ఆర్.వి. ఎస్ కన్వెన్షన్ లో బండ రామారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ కుమార్తె రమ్య శ్రీ-యశ్వంత్ ల వివాహ వేడుక కు హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ వేడుకలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుజ్జ యుగంధర్ రావు, తాడికొండ సీతయ్య, మాజీ ఎంపీపీ గుండ గాని కవితా రాములు గౌడ్, పులుసు యాదగిరి,శోభన్ బాబు, కల్లెట్లపల్లి ఉప్పలయ్య, తునికి సాయిలు, శ్రీనివాస్,తడకమల్ల రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## యూనియన్ బ్యాంక్ ఖాతాదారులు భీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**యూనియన్ బ్యాంక్ ఖాతాదారులకు భీమా భద్రత**
**కోదాడ బ్రాంచ్ మేనేజర్ నారాయణ నాయక్**

కోదాడ టౌన్, నవంబర్ 13 (ప్రజా జ్యోతి): యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లో సేవింగ్స్ ఖాతా కలిగిన ప్రతి



ఒక్కరూ ప్రభుత్వ బీమా పథకాలతో పాటు బ్యాంక్ తక్కువ ప్రీమియంతో అందించే భీమా ను సద్వినియోగం చేసుకోవాలని బ్రాంచ్ మేనేజర్ నారాయణ నాయక్ అన్నారు. గురువారం యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఖమ్మం క్రాస్ రోడ్ శాఖ లో ఖాతా కలిగి ఉన్న గుండు రవి ఇటీవల మరణించడంతో బ్యాంకు భీమా ద్వారా మంజూరైన 2 లక్షల రూపాయల చెక్కును నామిని అయిన భార్య గుండు శిరీష కు చెక్కును అందించి మాట్లాడారు. కేవలం 350 రూపాయలతో సంవత్సరానికి 2 లక్షల రూపాయల జీవిత బీమా పథకం అందుబాటులో ఉందని సేవింగ్స్ ఖాతా ఉన్న ఖాతాదారులు 10 లక్షల రూపాయల వరకు తక్కువ ప్రీమియంతో భీమాను పొందగలగవచ్చునని ఇట్టి అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## కోదాడలో మద్రాస్ ఫిల్టర్ కాపీ కేఫ్ ప్రారంభం

కోదాడ టౌన్, నవంబర్ 13 ( ప్రజా జ్యోతి): కోదాడ పట్టణంలో జాతీయ రహదారి బైపాస్ రోడ్డులో నూతనంగా మద్రాస్ ఫిల్టర్ కాఫీ కేఫ్ ను ఏర్పాటు చేయడం



అభినందనీయమని కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు, పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు లు అన్నారు. గురువారం కేఫ్ నిర్వాహకులు మాజీ ఎంపీటీసీ ఎండి. జాకీర్ షేక్. ఆరిఫ్ షేక్. అసిఫ్ లతో కలిసి వారు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యమైన, రుచికరమైన కాఫీని వినియోగదారులకు అందించి వారి మన్ననలు పొంది వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. అనంతరం కేఫ్ నిర్వాహకులకు శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు, డాక్టర్ రామారావు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, అల్తాఫ్





హుస్సేన్, పైడిమరి సత్తిబాబు, ఓరుగంటి ప్రభాకర్, షేక్ షఫీ, కొండలరావు, బాబా తదితరులు పాల్గొన్నారు.

## గ్రామదేవతల ఆశీస్సులు పట్టణ ప్రజలపై ఉండాలి

కోదాడ టౌన్,నవంబర్ 13 (ప్రజా జ్యోతి): కోదాడ పట్టణ పరిధిలోని కట్ట కొమ్ముగూడెం రోడ్డులో గల మర్రిచెట్టు ముత్యాలమ్మ తల్లి గుడిలో అన్నపూర్ణ నగర్ కాలనీ








మహిళలు అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామదేవతలను పూజిస్తే సకాలంలో పాడి పంటలు పండి ప్రజలు సుఖంగా ఉంటారని ఎలాంటి వైరస్లు సోకకుండా ఆరోగ్యంగా జీవిస్తారని పూర్వీకుల ఆచారాల ప్రకారం ఈరోజు కార్యక్రమం చేపట్టామని వారు తెలిపారు అనంతరం మఱ్ఱి చెట్టు ముత్యాలమ్మ తల్లికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి దూపదీప నైవేద్యాలు సమర్పించారు ఈ కార్యక్రమంలో అన్నపూర్ణ నగర్ కాలనీ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చేనేతలకు రుణమాఫీ చేయాలి

సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 13, (ప్రజాజ్యోతి) : చేనేత కార్మికుల రుణాలను ప్రభుత్వం వెంటనే మాఫీ చేయాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకుడు కర్నాటి మారయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంస్థాన్ నారాయణపురం మండల తహసిల్దార్ కు తెలంగాణ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత 14 నెలల క్రితం చేనేత నాకు రుణమాఫీ చేస్తామని ప్రకటించి ఇప్పటివరకు అమలు



చేయలేదని విమర్శించారు. అలాగే చేనేత వస్త్రాలకు ముడి సరుకులపై జీఎస్టీని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. నేతన్న భరోసా పథకం లో భాగంగా మగ్గం నేసే కార్మికులకు సంవత్సరానికి 18000, అనుబంధ కార్మికుడికి 6000 చొప్పున బ్యాంకు ఖాతాలో చమచేస్తామన్న పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. చేనేత సహకార సంఘాలు పూర్తిగా అప్పుల లో కూరుకపోయాయని ప్రభుత్వం రుణాలు మాఫీ చేసి సంఘాలను, కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మికులు పగిడిమర్రి విష్ణు, గంజి వేణు, పొట్ట బత్తిని రాజు, సంగిశెట్టి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ ధర చెల్లించి ప్రభుత్వం పత్తిని కొనుగోలు చేయాలి

**రైతులను ముంచుతున్న మధ్య దళారులు**
**సిపిఎం ఇంటింటి సర్వేలో జిల్లా నేత శ్రీనివాసాచారి**


సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 13, (ప్రజాజ్యోతి) : మధ్య దళారులు పత్తి పంటకు తక్కువ ధర చెల్లించి రైతులను తీవ్రంగా నష్టపరుస్తున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు గుంటుజు శ్రీనివాసాచారి విమర్శించారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని గురువారం సేరిగూడెం గ్రామంతో పాటు మరో నాలుగు గ్రామాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నేతలు ఇంటింటికి తిరుగుతూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పలువు రు రైతులు ఈ సందర్భంగా సిపిఎం నేతలకు తమ ఇబ్బందులను వివరించారు. తుఫాన్ ల వల్ల పత్తి పంట పూర్తిగా దెబ్బతిన్నదని దెబ్బతిన్న పంటను



మధ్య దళారులు అతి తక్కువ ధరకు కొనుగోలు చేస్తూ రైతులకు నష్టం చేకూరుస్తున్నారని వివరించారు. తడిసిన పత్తిని సైతం ప్రభుత్వమే మార్కెట్ ధర ప్రకారం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని శ్రీనివాస చారి డిమాండ్ చేశారు. అలాగే సాగునీటి సౌకర్యం సైతం కల్పించాలన్నారు. సేరి గూడెం, చిమిరియాల గ్రామాల మీదుగా ఆర్టీసీ బస్సులు నడిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యుడు కర్నాల భిక్షం, గుంటూజు సుదర్శన చారి, నాయకులు తుమ్మల నర్సిరెడ్డి, ఎలిమినేటి బసవరెడ్డి, సింగం నరసింహ, తుమ్మల సత్య రెడ్డి బద్దం మల్లారెడ్డి ,దేవరపల్లి యాదిరెడ్డి, నూరి నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎం-గ్రామీణ ఆర్థిక సామాజిక సర్వే

అడ్డగూడూరు నవంబర్ 13 (ప్రజాజ్యోతి).. ఈరోజు భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సీపీఎం లక్ష్మీ దేవి కాల్వ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఆర్థిక సామాజిక



కుటుంబ సర్వే సీపీఎం జిల్లా కార్యదర్శి యం.డి జహంగీర్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి యం.డి జహంగీర్ మాట్లాడుతూ గ్రామాల్లో పాలక వర్గం లేక సుమారు 10 నెలలు గడుస్తున్నా కూడా అధికార పార్టీ మాత్రం స్పెషల్ ఆఫీసర్ పాలన కొనసాగుస్తున్నది అన్ని చెపుకుంటా కాలం గడుపుతున్నారు తప్ప సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్ని అన్నారు అదే విధంగా గ్రామాల్లో దళితులు సేద్యం చేసుకుంటున్న 492 సర్వే నంబర్ లో ఉన్న భూమిని దళితులకు పక్క పట్టాలు ఇచ్చి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విదంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.అదే విధంగా గ్రామంలో డ్రైనేజి సమస్య తీవ్రతరంగ ఉందని అదే విధంగా గ్రామంలో సబ్ సెంటర్ ఏర్పాటు చేసి ప్రజలకు వైద్యం అందించాలని కోరారు గ్రామంలో ప్రజలు అనేక సమస్యలతో ప్రజలు అతలాకుతలం అయితున్నారు అన్ని అన్నారు మేము గ్రామాల్లో ప్రతి గడపకు పోయినప్పుడు ప్రజల గాధ వర్ణరితం గా ఉంది అన్ని అన్నారు జిల్లా వ్యాప్తంగా సుమారు 50 గ్రామాల్లో ఆర్థిక,సామాజిక కుటుంబ సర్వే మొదటి విడతగా నిర్వహిస్తున్నామని వచ్చిన సమస్యలను క్రుడికరించి మరల రెండవ విడత సర్వే నిర్వహించి సమస్యలను పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడికి పిలుపునిస్తామని అన్నారు జిల్లా వ్యాప్తంగా ఉన్న కుటుంబాలు అన్ని ఆర్థిక,సామాజిక కుటుంబ సర్వేలో పాల్గొనాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి,సీపీఎం మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్, శాఖ కార్యదర్శి బండి నర్సింహస్వామి,ఆకుల సోమల్లు,మామిడ్ల నర్సయ్య, యాదగిరి, బొమ్మగాని వీరయ్య, కన్నెబోయిన సోమయ్య,బండి యాదయ్య,పనుమాటి నాగయ్య,బీనబోయిన భద్రయ్య,బండి నర్సింహస్వామి,తదితరులు పాల్గొన్నారు.

## చెడు అలవాట్లకు విద్యార్థులు దూరంగా ఉండాలి, డ్రగ్స్ పై అవగాహన తప్పనిసరి

**డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం బిఎస్ఎఫ్ఐనాయకులు కర్ల ప్రేమానంద్**
**లోటస్ స్కూల్ నందు బిఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకులు అవగాహన సదస్సు**

కోదాడ టౌన్, నవంబర్ 13 (ప్రజా జ్యోతి): సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో లోటస్ స్కూల్ నందు యాంటి డ్రగ్స్ ఎవర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్ల ప్రేమానంద్ హాజరై మాట్లాడుతూ..






మాదకద్రవ్యాల ప్రభావం నుంచి సమాజాన్ని దూరంగా ఉంచడం కోసం ప్రతి యువకుడి బాధ్యత తీసుకోవాలని విద్యార్థులతో పాటు తమ స్నేహితులను కూడా ఈ ఉద్యమంలో భాగస్వాములు చేయాలని పిలుపునిచ్చారు. అలాగే సమాజంలో మద్యపానం,ధూమపానం, గంజాయికి "నో" చెప్పి ఆరోగ్యవంతమైన, చైతన్యమయమైన భారత నిర్మాణానికి తోడ్పడాలని వారు ఆకాంక్షించారు. అలాగే మాదకద్రవ్యాల వాడకం నేటి యువతలో వేగంగా పెరుగుతోందని, అది వ్యక్తిగత జీవితం మాత్రమే కాకుండా కుటుంబం, సమాజం మొత్తానికి ముప్పుగా మారుతోందని తెలిపారు. డ్రగ్స్, సిగరెట్, మద్యం వంటి వ్యసనాలకు దూరంగా ఉంటేనే మన ఆరోగ్యం, భవిష్యత్తు కాపాడబడుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో.. లోటస్ స్కూల్ ఛైర్మెన్ నంద కిషోర్, కర్స్పండెంట్ బి రామారావు, ,డైరెక్టర్ శేఖర్ , టి.అంజయ్య ప్రిన్సిపాల్ డి సైదులు మరియు బి ఎస్ ఎఫ్ ఐ కోదాడ నియోజకవర్గ ఉపాధ్యకులు హేమంత్ క్రిష్ణ, అంచ శివ చౌదరి,తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

**- మండల పశువైద్యాధికారి డాక్టర్ యాకుబ్**

గుండాల నవంబర్ 13(ప్రజా జ్యోతి): మండలంలో ఉన్న రైతులు తమ పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించుకోని సీజనల్ వ్యాధుల పట్ల రైతులు



అప్రమత్తంగా ఉండాలని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పశువుల ఆరోగ్యాన్నీ పరిరక్షించుకోవాలని పశువైద్యాధికారి డాక్టర్ యాకుబ్ అన్నారు,గుండాల మండలంలోని మాసాన్ పల్లి గ్రామాల్లో పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గాలికుంటు వ్యాధి టీకాలు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు,కార్యక్రమంలో భాగంగా సుమారు 95 పశువులకు టీకాలు వేయడం జరిగింది అని తెలిపారు ఈకార్యక్రమంలో విఏ రాజు గోపాలమిత్రలు గోవింద్ కిష్టయ్య ,నరేష్ శ్రీను చంద్రశేఖర్ మరియు రైతులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ వెల్లంల ప్రధానోపాధ్యాయురాలు వినతకు ఘన సన్మానం

నార్కట్ పల్లి, నవంబర్ 13 ( ప్రజా జ్యోతి ): మండల పరిధిలోని బ్రాహ్మణ వెల్లంల ప్రధానోపాధ్యాయురాలు వినత పదోన్నతి పై వెళ్లడంతో పాఠశాల



సిబ్బంది, విద్యార్థులు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు బత్తులఉషయ్య పాల్గొని ఆమెను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ధర్మయ్య, పోషణ బోయిన యాదయ్య, హెడ్మాస్టర్ సరిత, నరేష్, శ్రీనివాస్, అంజయ్య, నాయకులు బుడిగే స్వామి, గుండ్లపల్లి రాములు, పున్న చంద్రశేఖర్, సోమనబోయిన లక్ష్మణ్, చిరుమర్తి ఉపేందర్, గణేష్, మునగాల శ్రీకాంత్, రామోజీ మదనాచారి, సాయిరాం, పరశు రాములు, మేడి రేణుక పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి గుడికి సిఐ నర్సింహ గౌడ్ 30 వేల విరాళం

**వెల్దేవి గ్రామానికి సేవ చేస్తానని హామీ**

అడ్డగూడూరు నవంబర్ 13 (ప్రజా జ్యోతి).. అడ్డగూడూరు మండల పరిధిలోని వెల్దేవి గ్రామం (చౌల్లగూడెం) ఆంజనేయస్వామి గుడికి గ్రామానికి చెందిన సుల్తాన్ బజార్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కుంభం నర్సింహ గౌడ్ రూ.30,000 విరాళం అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో గ్రామ అభివృద్ధి, సేవా కార్యక్రమాల్లో తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో మంటిపల్లి గంగయ్య, కోటమర్తి సోమయ్య ,గ్రామస్తులు, యువకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# కమ్మర్‌పల్లిలో జోరుగా నడుస్తున్న మొరం దందా

– అధికారులకు కనిపించడం లేదా



కమ్మర్‌పల్లి నవంబర్ 13, ప్రజాజ్యోతి. కమ్మర్‌పల్లి మండల కేంద్రంలోని వరద కాల్వ సమీపంలో వున్నా గుట్ట ల నుండి జేసీబీ తో ఎలాంటి ప్రభుత్వఅనుమతులు లేకుండా మొరం దందా అక్రమంగా నిర్వహిషున్నారు. జేసీబీ తో తీస్తూ టిప్పర్, ట్రాక్టర్ లో నింపి పంపిస్తున్నారు. ఉదయం నుండి రాత్రి వరకు రోడ్డు పై నా మొరం టిప్పర్ లు తిరుగతున్న అధికారులకు కనిపించడం లేదా అన్న ప్రశ్నలు వినిపిస్తునాయి. మండలకేంద్రం లోనే ఇలా అక్రమ మొరం నడిస్తే గ్రామాల లో ఇంకా విచ్చలవిడిగా నడుస్తున్నట్లు తెలుస్తోంది.ప్రభుత్వభూమి లో అక్రమంగా మొరం తీస్తున్న రెవిన్యూ అధికారులు పట్టిచుకోవడం కోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అక్రమంగా మొరం తరలించే వాళ్ళు ఒకటి, రెండు రోజుల అనుమతి తీసుకొని దాని మీదే మాములు ఇస్తూ వారల తరబడి నడిపిస్తున్నట్లు తెలుస్తోంది.ఇక నైనా జిల్లా అధికారులు మండలం పై దృష్టి సారించి అక్రమమొరం తరలింపు అరికట్టాలని ప్రజలు కోరు తున్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో
# పట్టుపడ్డ వ్యక్తులకు 7 రోజుల జైలు శిక్ష



నిజామాబాద్ రూరల్: నవంబర్, 13 (ప్రజా జ్యోతి) డిచ్పల్లి పరిధిలోని నాగపూర్ గేట్ దగ్గర 5:11: 2025 నాడు ఎస్సై ఎండి షరీఫ్ డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించగా ధర్పల్లి మండలం ప్రాజెక్ట్ రామడుగు గ్రామానికి చెందిన లంబాడి కిషోర్ కుమార్ అలాగే డిచ్పల్లి మండలం ధర్మారం బి గ్రామానికి చెందిన మొహమ్మద్ బాబు వీరిరువురు వ్యక్తులు మద్యం తాగి వాహనాన్ని నడపగా మోతాదుకు మించి మద్యం సేవించినట్లు తేలిందని ఎస్సై షరీఫ్ తెలిపారు. మద్యం తాగి వాహనం నడిపిన వ్యక్తులను గురువారం న్యాయస్థానం ముందు హాజరుపరచగా సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నూర్జహాన్ బేగం 7 రోజుల జైలు శిక్ష విధించిందని ఎస్సై ఎండి షరీఫ్ తెలిపారు.

# సన్మాన సభకు తరలి వెళ్లిన కుర్నాపల్లి గ్రామస్తులు



ఎడపల్లి నవంబర్ 13 (ప్రజాజ్యోతి) ప్రభుత్వ సలహాదారుడిగా ఎన్నికైన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మొట్టమొదటిసారిగా నిజామాబాద్ జిల్లాకు విచ్చేసిన సందర్భంగా ఎడపల్లి మండలంలోని కుర్నాపల్లి గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున తరలి వెళ్లి ఆయనకు ఘన స్వాగతం పలికారు. పూలమాలలతో, నినాదాలతో ఉత్సాహంగా స్వాగతం పలికిన గ్రామస్తులు సుదర్శన్ రెడ్డి నాయకత్వంపై విశ్వాసం వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సన్మాన సభలో పాల్గొన్న సుదర్శన్ రెడ్డి గారిని పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు గాండ్లారి హనుమంత్ రెడ్డి, కాట్నపల్లి రాజా గౌడ్, శేఖర్ రెడ్డి, గంగాధర్, కొండ్ర సంజయ్, ఎజాస్, అలకుంట సాయిలు, గ్రామస్తులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నిరక్ష రాస్యులను అక్షరాస్యులుగా మార్చలి

– ఉల్లాస్ కార్యక్రమంలో అధికారులు



ఆర్మూర్,నవంబర్13(ప్రజాజ్యోతి) ఆర్మూర్ మండల ప్రజా పరిషత్ హాల్ లో తెలంగాణ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ – సెర్ప్ డి ఎ మండల సమాఖ్య ఆధ్వర్యం లో ఉల్లాస్ కార్యక్రమం పైన గ్రామ సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులకు, వి ఓ ఎ లకు గ్రామాలలో 15 సంవత్సరాలు పైబడిన నిరక్షరాస్యులు అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని అవగాహన కల్పించడం జరిగింది. ప్రతీ ఒక్కరూ చదవడం వ్రాయడం నేర్చుకుంటే అంతలు గుర్తించి వారి లెక్కలు వారు చేసుకొని జ్ఞానాలును పెంచుకొని ఆదాయాలను పెంచుకోవడం తో పాటు ఆరోగ్యం, పోషణ మరియు వారి యొక్క జీవన ప్రమాణాలు పెంచుకొని అభివృద్ధిని సాధిస్తారని అవగాహన కల్పించడం జరిగింది. గ్రామాలలో చదువు నేర్చుకున్న విద్యార్థులు, యువత, గ్రామస్థాయి లో పనిచేసే సిబ్బంది, వాలంటీర్ లు ప్రతీ ఒక్కరూ నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడంలో భాగస్వాములు కావాలని ఎంపీడీవో శివాజీ, ఎంఈఓ రాజగంగారాం ,అన్నారు.ఈ శిక్షణకు ఏపిఎం భూమేశ్వర్ గౌడ్, మండల సమాఖ్య అధ్యక్షురాలు స్పందన, అరుంధతి ఏపిఓ (అడల్ట్ ఎడ్యుకేషన్) సి సి లు తిరుపతి, రవి, ప్రకాష్, సవిత, కల్పన, భాగ్య లక్ష్మీ, సి ఆర్ పి లు మాధవీలత, ప్రవంతి. వి ఓ అధ్యక్షులు, వివిఎలు లు హాజరయ్యారు.లు తిరుపతి, రవి, ప్రకాష్, సవిత, కల్పన, భాగ్య లక్ష్మీ,సిఆర్పీ లు మాధవీలత, ప్రవంతి. వివిఅధ్యక్షులువివోఏలు పాల్గొన్నారు.

# కేసుల విచారణలో నాణ్యతే లక్ష్యంగా విధులు నిర్వర్తించాలి

– రైటర్లతో సమీక్షలో జిల్లా ఎస్పీ మార్గనిర్దేశం






కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 13. (ప్రజాజ్యోతి) జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో గురువారం జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, స్టేషన్ రైటర్లు, సర్కిల్ మరియు డీఎస్పీ ఆఫీస్ రైటర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, కేసుల దర్యాప్తు, విచారణ మరియు పరిశోధనలో నాణ్యతా ప్రమాణాలు అత్యంత కీలకమని పేర్కొన్నారు. ముఖ్యంగా సిసిటిఎన్ఎస్ వ్యవస్థలో కేసులకు సంబంధించిన అన్ని వివరాలు సమయానుసారంగా అప్‌డేట్ అవుతూ ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని రైటర్లకు సూచించారు. సాక్షుల మరియు ప్రత్యక్ష సాక్షుల వాంగ్మూలాలు ప్రతి కేసులో కీలక పాత్ర పోషిస్తాయని ఎస్పీ గుర్తుచేశారు. తప్పుడు లేదా నేరస్థులకు అనుకూలంగా ఇచ్చే స్టేట్‌మెంట్లు విచారణ నాణ్యతను దెబ్బతీస్తాయని తెలిపారు. ఎఫ్ఐఆర్ నుంచి చార్జీషీట్ వరకు అన్ని వివరాలు స్పష్టంగా, సమగ్రంగా, తప్పులు లేకుండా నమోదు చేయడం ప్రతి రైటర్ బాధ్యత అని సూచించారు. బాధితునికి సమయానికి న్యాయం జరిగేలా ప్రతి చర్య ఉండాలని, "బాధితునికి న్యాయం లభిస్తేనే చట్టంపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతుంది ు అదే పోలీస్ బాధ్యత" అని ఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ కె. నరసింహా రెడ్డి, ఇతర అధికారులు జిల్లాలోని అన్ని రైటర్లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సలహాదారుని కలిసిన మాజీ జెడ్పీటీసీ



రామారెడ్డి నవంబర్ 13 (ప్రజాజ్యోతి) ఇటీవల మంత్రివర్గ విస్తరణలో భాగంగా నూతన ప్రభుత్వ సలహాదారు,బోధన్ శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డిని జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. పార్టీ బలోపేతానికి, ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో తీసుకెళ్లాలని, అర్హులకు ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేయాలని, కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు అండగా ఉండాలని,పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందని,అధిష్టానం గుర్తిస్తుందని సూచించినట్లు తెలిపారు.

# విద్యార్థులు సృజనాత్మకతను పెంపొందించుకోవాలి

– జాతీయ తపాలాశాఖ ఫిలాటలి లెవల్-2కు ఎంపికైన 22మంది సత్యశోధక్ విద్యార్థులు



నిజామాబాదు రూరల్: నవంబర్, 13 (ప్రజా జ్యోతి) విద్యార్థులు ఆధునిక సాంకేతికతను ఉపయోగించుకొని సృజనాత్మకతను పెంపొందించుకోవాలని నిజామాబాద్ రూరల్ సిరికొండ మండలంలోని సత్యశోధక్ పాఠశాల ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ ఆర్. నర్సయ్య అన్నారు. జాతీయ తపాలాశాఖ తరపున 'దీన్ దాయల్ స్పర్శ్ యోజన' ఉపకారవేతనాల కొరకు గత అక్టోబర్ మాసంలో నిర్వహించిన లెవెల్-1 పిలాటలి జనరల్ నాలెడ్జ్ పోటీ పరీక్షలో ప్రతిభ కనబరిచి లెవెల్ -2 ఫిలాటలి ప్రాజెక్ట్ వర్క్ కొరకు సత్యశోధక్ పాఠశాల నుండి 22 మంది విద్యార్థులు ఎంపికైనారు. పాఠశాలకు చెందిన 6వ తరగతి నుండి సాన్విక, ఐశ్వర్య, రుగ్వేద, లక్ష్మి ప్రార్థన, చైత్ర, సాధ్వి, నవ్యశ్రీ, మేఘన, పవన్ సాయి, 7వ తరగతి నుండి నిత్యశ్రీ, హర్షిత్, 8వ తరగతి నుండి కార్తీక, శ్రీనిధి, నిధి రెడ్డి, 9వ తరగతి నుండి శ్రీచైతన్య, ప్రిన్స్ లను గురువారం ఆర్. నర్సయ్య అభినందించారు. ఎంపికైన విద్యార్థులు భారతదేశ క్రీడలు, భౌగోళిక సూచికలు %ఉ% ఉత్పత్తులు, నూతన ఆవిష్కరణలు, ప్రసిద్ధ భవనాలు,75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశం మరియు జంతువులు మొదలగు వాటిపై తపాలా శాఖ వారు ఆవిష్కరించిన స్టాంపులను సేకరించి సృజనాత్మకతతో వాటి ప్రాముఖ్యతను తెలుపుతూ రూపొందించిన ప్రాజెక్ట్ లను ఆర్. నర్సయ్య పరిశీలించారు. తదనంతరం మాట్లాడుతూ.. విద్యార్థులు పాఠశాల స్థాయిలో ఇలాంటి పోటీ పరీక్షలలో ప్రతిభ కనబరచడం అభినందనీయమని, సమాకాలిన అంశాలను అవగాహణ చేసుకొంటూ భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విధంగా విజ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోవాలని, ప్రతి విషయాన్ని శాస్త్రీయతతో పరిశోదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సత్యశోధక్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ ఆర్. నర్సయ్య పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మాఫియాను తలపిస్తున్న పెద్ద మనుషుల తీరు

– మొదటి విడతతో ఇందిరమ్మ ఇల్లు మంజూరు

– బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కావడమే అతనికి శాపం – ప్రజా ప్రభుత్వంలో సామాన్యునికి జరగని న్యాయం





భిక్కనూరు నవంబర్ 13 (ప్రజాజ్యోతి) భిక్కనూరు మండలం జంగంపల్లి గ్రామానికి చెందిన రజక వర్గానికి చెందిన చేను అంజయ్య కు మొదటి విడతలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా, ఆయన స్వస్థలన్ని జెసిబి ట్రాక్టర్లతో చదును చేసించి, విడతల వారీగా నిధులు మంజూరు అవుతాయన్న ఆశతో తన సొంత స్థలాన్ని చదును చేసి నిర్మాణ పనులు చేపడదాం అనుకునేసరికి, కేవలం బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్త అనే ఒకే ఒక్క కారణం చేత స్థానిక నాయకులు ఇందిరమ్మ ఇంటి నిర్మాణ లిస్టులో నుండి పేరును తొలగించడం జరిగిందని కన్నీరు పెట్టుకున్నాడు. అధికారుల చుట్టూ తిరిగినప్పటికీ ఎలువంటి లాభం లేదని తెలుసుకున్న అంజయ్య తన భార్య పది తులాల బంగారాన్ని అమ్ముకొని ఇంటి నిర్మాణ పనులు చేపట్టడం జరిగింది. కొడుకు బిజెపి, తండ్రి బి ఆర్ఎస్ పార్టీ అనే సాకుతో లిస్టులో నుండి పేరు తొలగించడం చాలా కలిసి వేసింది అని బాధపడ్డాడు రెండవ విడతలోనైనా తన పేరు వచ్చేలా అధికారులు చొరవ తీసుకోవాలని ప్రాధేయ పడ్డాడు. ఉ న్నతాధికారులు ఇప్పటికైనా స్పందించి ఇది ఒక్క అంజయ్య ఆవేదనేనా? లేక ఇలాంటి అంజయ్యలు ఊరురా ఉన్నారా? అనే విషయాన్ని అధికారులు గమనించి బాధితులకు తక్షణ సాయం అందించాలని ఆయన "ప్రజాజ్యోతి" పత్రిక ముఖంగా ఉన్నతాధికారులను ప్రాధేయపడ్డాడు.

## గురువు కూతురు
# వివాహానికి హాజరైన పూర్వ విద్యార్థులు




మోర్తాడ్ నవంబర్ 13( ప్రజా జ్యోతి) గురువంటే ఎనలేని అభిమానం వున్న పూర్వ విద్యార్థులందరు గురువు కూతురు వివాహానికి హాజరై తమ ప్రేమను చాటుకున్నారు. దాదాపు 21 బ్యాచ్ ల పూర్వ విద్యార్థులందరు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. మోర్తాడ్ లోని చతుర్వి ( పూర్వ శ్రీ వివేకానంద విద్యాలయం) పాఠశాల కరెస్పాండెంట్ శీరశనహల్ నంబుల గిరి కూతురు శ్రీహిత వివాహం భరత్ తో గురువారం మోర్తాడ్ లోని ఫంక్షన్ హాల్ లో జరిగింది. దాదాపు 21 బ్యాచ్ ల పూర్వ విద్యార్థులు అందరు హాజరై అపూర్వ కలయికతో ఆనందం పంచుకున్నారు. ఆశీర్వదించిన నాయకులు శ్రీహిత భరత్ నూతన దంపతులను బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి డీసీసీ అధ్యక్షులు సహకార సొసైటీ చైర్మన్ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి బాల్కొండ కాంగ్రెస్ ఇంచార్జ్ ఆరెంజ్ ట్రావెల్ అధినేత ముత్యాల సునీల్ రెడ్డి తో పాటు పలు గ్రామాల ప్రజా ప్రతినిధులు నూతన దంపతులకు ఆశీస్సులు అందచేశారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌కు
# కొండాపూర్ యువకుడు నరేష్ ఎంపిక




నిజామాబాద్ రూరల్: నవంబర్, 13 (ప్రజా జ్యోతి) ఈనెల 14 నుంచి 16 వరకు మేడ్చల్ జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి సీనియర్ వాలీబాల్ టోర్నమెంట్ కు నిజామాబాద్ రూరల్ సిరికొండ మండలం కొండాపూర్ యువకుడు నరేష్ ఎంపికయ్యాడు అతను సీనియర్ వాలీబాల్ టోర్నీకి నిజామాబాద్ జిల్లా జట్టుకు ఎంపిక కావడం పట్ల కొండాపూర్ వాలీబాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ హర్షం వ్యక్తం చేశారు. గతంలో నరేష్ జూనియర్ రాష్ట్రస్థాయి యూనివర్సిటీ నేషనల్ లో ఆడడం జరిగిందని తెలిపారు. నరేష్ ఎంపిక పట్ల వాలీబాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కిషన్, వైస్ ప్రెసిడెంట్ హర్షద్, జనరల్ సెక్రెటరీ, కోచ్ వాస్, గ్రామ ప్రజలు అభినందనలు తెలపడం తెలిపారు.

# నేరవేరు తున్న పేదోడి స్వంత ఇంటి కల






కమ్మర్‌పల్లి నవంబర్ 13,ప్రజా జ్యోతి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పేదోడి స్వంత ఇంటి కల నెరవేరడం లో భాగంగా కమ్మర్ పల్లి మండలం ఉ ప్లూర్ గ్రామానికి మొదటి విడత లో 45మంది లబ్ధిదార్లను ఎంపిక చేశారు. లబ్ధిదార్లకుమంజూరు పత్రాలను అందజేసి ఇళ్ల నిర్మాణం పనులు ప్రారంభం చేశారు. అందులో మొదట 37 ఇళ్ల నిర్మాణం కోసం కోలుతాలు వేశామని గ్రామ కార్యదర్శి సౌం దర్య తెలిపారు. కాగా బేసమేట్ వరకు 23 పూర్తి చేశామని,6 రుపు లెవల్ వరకు 2స్లాబ్ వరకు పూర్తి చేశామని ఆమె తెలిపారు. ఇంకా మార్కౌట్ కానివి 8,కాగా దశల వారీగా పనులు చేస్తున్నట్లు తెలిపారు. .పనులను ఎపటికప్పుడు పర్యవేక్షణ నట్లు తెలిపారు. ఇంటి నిర్మాణం బిల్లు దశల వారీగా పంపిణీ చేస్తున్నట్లు ఆమె తెలిపారు.

# వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

– ఆశిష్ సంగ్వాన్



కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 13.(ప్రజాజ్యోతి) గురువారం లింగం పేట మండలం ఎల్లారం గ్రామంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా వరి ధాన్యాన్ని హమాలీలు సంచులలో నింపి ప్యాక్ చేస్తున్న తీరును స్వయంగా దగ్గరుండి పరిశీలించారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ ఎక్కడి నుండి వచ్చారు అని అడిగి తెలుసుకొని త్వరగా వడ్లను సంచుల్లో నింపి త్వరగా లారీ లలో లోడ్ చేయాలని, త్వరితగతిన పూర్తి చేయాలని, ట్యాబ్ ఎంట్రీ లు అవుతున్నాయా, పేమెంట్ కు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# శుభాకాంక్షలు తెలిపిన గోత్రాల

– ప్రభుత్వ సలహాదారుగా నియమించబడ్డ ఎమ్మెల్యే సుదర్శన్

– హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన ఎంబీసీ రాష్ట్ర కన్వీనర్ గోత్రాల శివశంకర్



భిక్కనూరు నవంబర్ 13 (ప్రజాజ్యోతి) భిక్కనూరు మండలం జంగంపల్లి గ్రామానికి చెందిన ఎంబీసీ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ మరియు తెలంగాణ రైతు హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షుడు గోత్రాల శివశంకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతన సలహాదారుగా నియమితులైన బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మొట్టమొదటిసారి నిజామాబాద్ కి విచ్చేస్తున్న సందర్భంగా టెలిఫోన్ ద్వారా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా ప్రభుత్వ పథకాలు సక్రమంగా అమలు చేస్తూ మారుమూల పల్లెల వరకు విస్తరించేలా చర్యలు తీసుకోవాలని, పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. దీనికి ఎమ్మెల్యే స్పందిస్తూ.. అప్పటినుండి ఇప్పటివరకు ప్రజా సమస్యలపై పోరాడుతూ పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తున్నందుకు గోత్రాల శివశంకర్ ని అభినందించడం జరిగింది.

# నిరుపేదలకు వరం సీఎం సహాయనిది చెక్కులు

– ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నగేష్ శెట్కార్



**నారాయణఖేడ్ నవంబర్ 13 ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లానారాయణఖేడ్ పాలు గ్రామాలకు చెందిన సీఎం సహాయనిది చెక్కులు జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్ ఆదేశాల మేరకు సీఎం సహాయనిది నుండి ముంజూరైనా చెక్కు ను ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నాగేష్ శెట్కార్ గురువారం బాధిత కుటుంబ సభ్యులకు చెక్కులు అందించారు. ఈ సందర్భంగా వారు.. మాట్లాడుతూ.... నిరుపేదల కుటుంబాలకు వరం సీఎం సహాయనిది చెక్కులు పనిచేస్తున్నాయని ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నగేష్ శెట్కార్ తెలిపారు. 9000 దామరంచ బషగౌడ్, తిమ్మనగర్ ,24000 జంగం ఈశ్వర్ కుమార్, గోడంగావ్, 12000 ఎల్లంపల్లి సోమయ్య, టేక్మల్,12000 ఎర్రోళ్ల లలిత, ముబారకపూర్, 5.35000 చింతదొడ్డి చిత్రమ్మ, సిద్దంగార్గ, 60000 చాకలి సాయిలు, తిమ్మనగర్, 60000 పోల్కం విఠల్ అంతర్ గామ తదితర సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకుపంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో నాగల్గిద్దా మండల్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సంతోష్ పటేల్,మనోజ్ పటేల్, మధు, గ్సా చిస్తి,రాంచదర్ తదితరులు పాల్గొన్నారు.

## లింగారెడ్డి వివాహ వేడుకల్లో

# ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



**నారాయణఖేడ్ నవంబర్ 13 ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లా నిజాంపేట్ మండల కేంద్ర%శీ% సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీటీసీ లింగా రెడ్డి కుమార్తె యొక్క వివాహ వేడుకలు ఎన్ కన్వెన్షన్ హాల్ వేదికగా పాల్గొని మరియు రేగోడ్ మండల పరిధిలోని మార్పల్లి గ్రామ పట్లోళ్ల బసి రెడ్డి కుమార్తె యొక్క వివాహ వేడుకలు హెచ్ ఆర్ ప్యాలెస్ వేదికగా పాల్గొని మరియు న్యాల్కాల్ మండల కేంద్ర కీర్తిశేషులు సంగారెడ్డి కుమారుని వివాహ వేడుకలు శ్రీ కృష్ణ కన్వెన్షన్ హాల్ వేదికగా పాల్గొని, నారాయణఖేడ్ మండల పరిధిలోని ఎన్ జి హుక్రన గ్రామ చెక్కె అశోక్ రెడ్డి కుమారుని వివాహ వేడుకలు జీవన్ ఫంక్షన్ హాల్ లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు ఎమ్మెల్యే పి సంజీవ్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం లో వారితో భోజి రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,పాటు దారం శంకర్ సెట్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ,సిద్ధ రెడ్డి ఖేడ్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు,నారా గౌడ్, సంగమేశ్వర సెట్, రాజేందర్ గౌడ్,రాధ కిషన్ సెట్,రఘుపతి రెడ్డి,దుర్గా రెడ్డి,శంకర్,శ్రీకాంత్ యూత్ కాంగ్రెస్ నాయకులు,ప్రభాకర్ రెడ్డి మాజీ సర్పంచ్, దత్తు రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి, మోహన్ రెడ్డి, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# సజావుగా ధాన్యం కొనుగోలు జరగాలి

– అదనపు కలెక్టర్ నగేష్



**కౌడిపల్లి ప్రజా జ్యోతి నవంబర్13** కౌడిపల్లి మండలంలోని రాయిలాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ నాగేష్ పరిశీలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు జరుగుతుందో లేదో స్వయంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు ప్రభుత్వం మద్దతు ధర కింద ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతోందని, తేమ శాతం నిర్దేశిత ప్రమాణాలకు లోబడి ఉండేలా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రైతులు తమ ధాన్యాన్ని ఎలాంటి భయాందోళన లేకుండా కొనుగోలు కేంద్రాలకు తేవాలని ఆయన కోరారు. అలాగే ధాన్యం తూకాలు సక్రమంగా జరుగుతున్నాయా, గోదాముల్లో నిల్వ సదుపాయాలు ఉన్నాయా, గన్ని బ్యాగ్ లు సమృద్ధిగా ఉన్నాయా వంటి అంశాలను ఆయన పరిశీలించారు. అధికారులు రైతులకు సకాలంలో చెల్లింపులు జరగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో వ్యవసాయ, సివిల్ సప్లైస్, మార్కెటింగ్ శాఖ అధికారులలో పాల్గొన్నారు.

# ప్రతి వర్గాన్నీ గుర్తించడమే ప్రజాపాలన



**సిద్ధిపేట రూరల్ , నవంబర్ 13, (ప్రజాజ్యోతి) :** ప్రజాపాలన అంటే ప్రతి వర్గాన్నీ గుర్తించడమని , రెక్కలు, కాళ్లు లేని దివ్యాంగులను గుర్తించకుండా మీరు ప్రజాపాలన జరుపుకుంటే అది ప్రజల పాలన కాదని దివ్యాంగుల స్వేచ్ఛ సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కెమ్మసారం అశోక్ మండిపడ్డారు. గురువారం రోజున ఆయన రాష్ట్రంలోని ముప్పై మూడు జిల్లాల కలెక్టర్లకు విజ్ఞప్తి చేస్తూ, డిసెంబర్ మూడు న రాష్ట్రవ్యాప్తంగా దివ్యాంగులకు పరికరాల పంపిణీ జరపాలని, అదే రోజు పెన్షన్‌ను నాలుగు వేల నుండి ఆరు వేల కు పెంచాలని డిమాండ్ చేశారు.గత ఇరవై మూడు నెలలుగా పెన్షన్ పెంపు అమలు చేయకపోవడంతో దివ్యాంగులు సుమారు నలభై ఆరు వేల రూపాయల బకాయిలు పొందాల్సి ఉన్నాయని గుర్తుచేశారు. దివ్యాంగులను మోసం చేస్తూ వస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే స్పందించకపోతే, డిసెంబర్ మూడవ తేదీన ప్రపంచ వికలాంగుల దినోత్సవం రోజున రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# మండలంలోని బెల్ట్ షాపులు నిర్వహిస్తే చర్యలు తప్పవు

– సబ్ ఇన్స్పెక్టర్ కుంచం మానస



**రాయపోల్ ,నవంబర్ 13( ప్రజా జ్యోతి):-** గ్రామాలలో అక్రమంగా బెల్టుషాపులు నిర్వహించి మద్యం విక్రయిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని సబ్ ఇన్స్పెక్టర్ కుంచం మానస అన్నారు. మంగళవారం రాత్రి బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలపరిధిలోని రాం సాగర్ గ్రామంలో పెట్రోలింగ్ చేస్తుండగా విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నిర్వహించి మద్యం, విక్రయించిన, డ్రగ్స్, గంజాయి లాంటి ఇతర మత్తు పదార్థాలు విక్రయిస్తూ సేవించిన ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నమ్మదగిన సమాచారం మేరకు రాంసాగర్ గ్రామంలో పెట్రోలింగ్ చేస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు బెల్టాపులపై దాడులు నిర్వహించారు. ఈ క్రమంలో గ్రామానికి చెందిన చెన్నగౌనిశ్రీనివాస్ గౌడ్ హోటల్ లో బెల్ట్ షాప్ లో తనిఖీలు చేపట్టగా రూ.10 వేల విలువ గల 13 లీటర్ల మద్యం పట్టుకున్నట్టు చెప్పారు. వెంటనే ఆ మద్యంను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ తరలించినట్టు చెప్పారు. శ్రీనివాస్ గౌడ్ పై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. అలాగే మండలంలో ఏ గ్రామంలోనైనా అక్రమంగా బెల్ట్ షాపులు నిర్వహించి మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటా మని, ఇకమీదట ఎవరు కూడా బెల్ట్ షాపు నిర్వహించి ప్రజల మధ్య గొడవలకు కారణమవ్వొద్దని సబ్ ఇన్స్పెక్టర్ మానస హెచ్చరించారు.

# కుల గణన సర్వే విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు రెమ్యునరేషన్ చెల్లించాలి

– టిఎస్ యుటిఎఫ్ నారాయణఖేడ్ మండల మహాసభ డిమాండ్






**నారాయణఖేడ్ నవంబర్ 13( ప్రజా జ్యోతి)** టిఎస్ యుటిఎఫ్ నారాయణఖేడ్ 12 వ మండల మహాసభను బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో మండల అధ్యక్షులు ఏసుదాస్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కంబపురం అశోక్ , జిల్లా ఉపాధ్యక్షులు కాశీనాథ్ జాదవ్ మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన సర్వే విధులు నిర్వహించిన సూపర్వైజర్ లకు రు 12,000, ఎన్యూమరేటర్ లకు 10,000 రూపాయల చొప్పున చెల్లించాల్సిన రెమ్యునరేషన్ ఏడాది దాటిన చెల్లించలేదని జిల్లా అధికారులకు ఎన్ని మార్లు విన్నవించినా ఫలితం లేదని పోరాటానికి ఉపాధ్యాయులు సిద్ధం కావాలని అన్నారు. వర్క్ అడ్జస్ట్మెంట్ నిబంధనల ప్రకారం 11 మంది విద్యార్థులకు ఇద్దరు ఉపాధ్యాయులు అవసరం ఉండగా జిల్లాలో మాత్రం 19 విద్యార్థుల వరకు ఒక్క ఉపాధ్యాయుడే ఉండేలా ఉత్తర్వులు ఇచ్చారన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల్లో కూడా 60 మంది విద్యార్థుల వరకు ఇద్దరే ఉండడం సరి కాదన్నారు. విద్యాహక్కు చట్టం అమలకు ముందు నియామకమైన ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ అర్హత పరీక్ష నుండి మినాయింపు ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్లో ఉన్న ఐదు డీఏ లను మంజూరు చేయాలని, 2023 జూలై నుండి పిఆర్సి అమలు చేయాలని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని, పెండింగ్లో ఉన్న బిల్లులన్నిటిని క్లియర్ చేయాలని,317 ప్రభుత్వ ఉత్తర్వుల వల్ల స్థానికత కోల్పోయిన వారికి న్యాయం చేయాలని, సర్వీస్ నిబంధనలు 11,12 ప్రకారం కామన్ సీనియారిటీ ద్వారా స్కూల్ అసిస్టెంట్ భాషలకు మరియు పిజికల్ డైరెక్టర్ పదోన్నతులు ఇవ్వాలని, గురుకులాలన్నింటిని కామన్ డైరెక్టరేట్ ఏర్పాటు చేయాలని, మైనారిటీ గురుకుల టైం టేబుల్ మాదిరిగా అన్ని గురుకులాల్లో మార్చాలని, గురుకుల, కెజిబివి స్కూల్స్ లో కేర్ టేకర్ లను నియమించాలని, గురుకులాల్లో పిజిటి హిందీ పోస్ట్ మంజూరు చేయాలని , మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్దు కిందకు తేవాలని, కేజీబీవీ టీచర్లకు మినిమం బేసిక్ పే అమలు చెయ్యాలని కోరారు.ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శులు యేశప్ప, నరేష్, నర్సయ్య, హరిసింగ్ లు, నారాయణఖేడ్ ప్రధాన బాధ్యులు శ్రీరామ్ నాయక్, జావిద్, మహేష్,దత్తూరాం, ఐలాబాయి, గోవింద్,శివ నాయక్, శ్యామ్ రావు, స్వరూప రాణి, అనిత దేవదానం, యాదయ్యాతదితరులు పాల్గొన్నారు.

# గుట్టపు మచ్చేందర్‌కు దినదినాన

# పెరుగుతున్న ప్రజాదరణ ఆహ్వానాలకు ప్రముఖుల స్థానంలో చోటు



**నారాయణఖేడ్ నవంబర్ 13 (ప్రజా జ్యోతి)** సంగారెడ్డి జిల్లా కల్హేర్ మండల%శీ% మారుమూల గ్రామమైన మార్డి గ్రామానికి చెందిన గుట్టపు సుశీల అంజయ్య మాజీ ఎంపీపీ గారాల పుత్రుడు గుట్టపు మచ్చేందర్ చిన్ననాటి నుండి చదువుపై మక్కువ క్రమశిక్షణతో మౌనమే ఆయుధంగా మొక్కవోలు దీక్షతో పుస్తకాల పురుగుల అధ్యాయం చేస్తూ ఇంతింతై వటుడు డి%శీ%తై నట్లు అనతి కాలంలోని ఉన్నత చదువులు చదివి విదేశాల్లో స్థిరపడి ఎన్నారై గా, జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ నారాయణఖేడ్ ప్రాంతంలో పేద ప్రజలకు అండగా ఉంటూ సహాయ సహకారాలు చేస్తూ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ ఉంటే జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుర్రపు మచ్చేందర్ ఎవరు ఆయన చరిత్ర ఏమిటి? ఆపదలో ఉన్న ప్రజలకు కొండంత ధైర్యాన్నిస్తుండని, ప్రజల భవిష్యత్తుకు భరోసనిస్తుండని ప్రజలు అయినా గురించి తెలుసుకోవడం మొదలుపెట్టారు. ప్రజలే కాకుండా గజేంద్ర మహారాజ్ కొండాపూర్ సంగ్రామ్ మహారాజు, వివిధ మహారాజ్ లు, రాజకీయ పుర ప్రముఖులు, నారాయణఖేడ్ ప్రాంతంలో ఆహ్వానాలు ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి, ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్, మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విజయ పాల్ రెడ్డి లకు ఇతర ప్రముఖుల్లో స్థానంలో గుట్టపు మచ్చేందర్ కు అతి తక్కువ సమయంలోనే ఈ కార్యక్రమాలు జరిగిన ప్రజల నుండి, మహారాజుల నుండి, పండగలకు, జాతరలకు ఆహ్వానం అందడం, ప్రజలల్లో ఆయన దూసుకుపోతున్నారు. ఆయన సేవలు గుర్తిస్తూ ప్రజలు జేజేలు కొడుతున్నారు. ఈ కార్యక్రమం రాజకీయంగా ఉపయోగపడుతుందా ప్రజలు గుసగుస మొదలైంది.

# ప్రతిభావంతులైన క్రీడాకారులకు నెలవు: జిల్లా అదనపు కలెక్టర్ నగేష్




**మెదక్ (ప్రజాజ్యోతి )13 నవంబర్** పతిభావంతులైన క్రీడాకారులకు నెలవు మెదక్ జిల్లా అని అదనపు కలెక్టర్ నగేష్ స్పష్టం చేశారు. గురువారం క్రీడాకారులకు ఫుట్బాల్ స్పోర్ట్స్ కిట్స్ అందజేసిన దాత శ్రీ హర్ష సేవలను అదనపు కలెక్టర్ నగేష్ అభినందించారు.పాఠశాల క్రీడా సమాఖ్య మెదక్ జిల్లా ఆధ్వర్యంలో ఈనెల 14 నుండి 16వ తేదీ వరకు నల్లగొండలో జరగనున్న ఎస్ జిఫ్ రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీలలో పాల్గొననున్న 17 సంవత్సరాలలోపు బాలబాలికల ఉమ్మడి మెదక్ జిల్లా జట్టుకు ఫుట్బాల్ కిట్స్ కలెక్టరేట్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ నగేష్ అందించారు. ఈ సందర్భంగా ఆయన క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతిభావంతులైన క్రీడాకారులకు నెలవు మెదక్ జిల్లా అని ,క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్స్ అందజేసిన దాత ఇంటిగ్రేటెడ్ బిల్డింగ్ సర్వీసెస్ ఎం.డి హర్ష సేవా దృక్పథాన్ని కొనియాడారు. ఫుట్బాల్ క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి మన జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.ఫుట్‌బాల్ పట్ల మీకున్న మక్కువ మైదానాన్ని మరింత ఉత్తేజపరుస్తూనే ఉండనివ్వండి!ఆఖరి నిమిషంలో గెలిచిన గోల్‌తో ఉత్సాహంగా గడపాలని కోరుకుంటున్నాను!హా ఈ సంవత్సరం ఆనందం, విజయం మరియు ప్రేమతో హ్యాట్రిక్ సాధించండి!అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ జిల్లా విద్యాధికారి విజయ, పాఠశాల క్రీడా సమాఖ్య కార్యనిర్వాహక కార్యదర్శి ఆర్ నాగరాజు. పీడీలు జి మాధవరెడ్డి, జట్టు కోచ్ స్వాతి పాల్గొన్నారు.

# ఇందూర్‌లో క్రిషికల్ప యువ హ్యాకథాన్





**సిద్దిపేట అర్బన్ , నవంబర్ 13,(ప్రజాజ్యోతి) :** యువతలో సృజనాత్మక ఆలోచనలకు, సాంకేతిక ప్రతిభకు వేదికగా క్రిషికల్ప యువ హ్యాకథాన్ కార్యక్రమం ఇందూర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ లో ఘనంగా నిర్వహించబడింది. వ్యవసాయ రంగంలో కొత్త సాంకేతిక పరిష్కారాలను అన్వేషించడం, రైతులకు ఉపయోగపడే ఆవిష్కరణాత్మక ఆలోచనలను ప్రోత్సహించడం ఈ హ్యాకథాన్ ప్రధాన లక్ష్యంగా నిర్వహించబడింది.ముఖ్య అతిథిగా హాజరైన క్రిషికల్ప స్థాపకుడు సీ.ఎం. పాటిల్ మాట్లాడుతూ హ్యాకథాన్‌లు కేవలం పోటీలు మాత్రమే కాదు, అవి ఆవిష్కరణలకు పునాదన్నారు . విద్యార్థులు తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని సమాజానికి ఉపయోగపడే దిశగా మలచుకోవాలని పిలుపునిచ్చారు.హ్యాకథాన్‌లో వివిధ విభాగాల ఇంజనీరింగ్ విద్యార్థులు జట్లుగా ఏర్పడి వ్యవసాయ సంబంధిత సవాళ్లకు వినూత్న పరిష్కారాలను ప్రతిపాదించారు. స్మార్ట్ ఇరిగేషన్ సిస్టమ్స్, పెస్ట్ డిటెక్షన్ టూల్స్, ఏ ఐ ఆధారిత క్రాప్ మేనేజ్‌మెంట్ సొల్యూషన్స్ వంటి ప్రాజెక్టులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమం చివర్లో విజేత జట్లకు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు. పాల్గొన్న విద్యార్థులు, మార్గదర్శక అధ్యాపకులను సన్మానించారు. ఈ కార్యక్రమానికి నాలెడ్జ్ పార్ట్నర్స్‌గా ఎక్స్ప్లోర్ ,హేలియోస్ కంపెనీలు సహకరించాయి. ఈ కార్యక్రమములో కళాశాల ప్రిన్సిపల్ డా. వీ.పీ. రాజు, వైస్ ప్రిన్సిపల్ డా. టి. బెనర్జీ, పి.ఆర్.ఓ బొడ్డు రఘు, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈ చల్లాన్, పీఎం కిసాన్

# ఆపిక్ ఫైల్స్ వస్తున్నాయి జాగ్రత్త

కల్హేర్ ఎస్ఐ రవి గౌడ్



**కల్హే ర్. 13. నవంబర్ ప్రజా జ్యోతి.** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ ప్రాంత వాసులకు పోలీసులు తరఫున హెచ్చరికలు సైబర్ నేరస్థులు కొత్త ఎత్తుగడ తో ఈ చల్లాన్,పీఎం కిసాన్ అపక్ ఫైల్ వాట్స్ యాప్ ను హాక్ చేసి గ్రూప్ లలో పంపిస్తున్నారు జాగ్రత్తా. దీన్ని మనము ఆక్సిప్ట్ చేస్తే మన వాట్స్ యాప్ వాళ్ళ కంట్రోల్ కీ వెళ్లి ఓటీపీ లు కూడా వారికే వెళ్తాయి, డబ్బులు పోయిన కూడా మనకు తెలియదు. కాబట్టి అందరికి మనవి చేసేది ఏమంటే ఏదయినా అపక్ ఫైల్స్. వస్తే మీరు ఎట్టి పరిస్థితిలో ఓపెన్ చెయ్యకూడదు. మీ వాట్స్ యాప్ పనిచేయకుంటే వెంటనే రిఇంస్టాల్ చేసి రిపోర్ట్ ఆప్షన్ లో రిపోర్ట్ చెయ్యండి. ఎవరైనా ఏదయినా నేరానికి గురి అయితే వెంటనే ఎలాంటి ఆలస్యం చెయ్యకుండా ౨1930 కు కాల్ చెయ్యండి లేదా www.cybercrime.gov.in లో రిపోర్ట్ చెయ్యండి

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే టిఆర్ఆర్



**పరిగి, నవంబర్ 13 (ప్రజాజ్యోతి) :** పరిగి పట్టణంలోని ప్రజా భవన్ (ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం)లో పరిగి మండలానికి చెందిన 42 మంది లబ్ధిదారులకు రూ.42,04,872 /- విలువైన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను గురువారం పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే టిఆర్ఆర్



**పరిగి, నవంబర్ 13 (ప్రజాజ్యోతి) :** పరిగి పట్టణంలో పరిగి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో మార్క్ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి అధికారులు, స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టిఆర్ఆర్ మాట్లాడుతూ రైతులు ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారమే కొనుగోలు జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు. రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని, దళారులను నమ్మి మోసపోవద్దని, రైతులందరూ తాము పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించుకోవాలని, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను సద్వినియోగ చేసుకోవాలని కోరారు.

## దేశవ్యాప్తంగా 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాల్సిందే

- తాండూరులో బిసిల ధర్మ పోరాట దీక్ష విజవంతం
- కేంద్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం అమలు చేయాల్సిందే
- బిసి సంఘం రాష్ట్ర నాయకుడు రాజ్ కుమార్



**తాండూరు నవంబర్ 13 ప్రజాజ్యోతి :** దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాల్సిందేనని బీసీ సంఘం రాష్ట్ర నాయకుడు కందు కూరు రాజ్ కుమార్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం రోజు తాండూర్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం( బస్ స్టేషన్ సమీపం) వద్ద ఏర్పాటుచేసిన బీసీల ధర్మ పోరాట దీక్షలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నో దశాబ్దాలుగా బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని ఇక చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. విద్యా ఉద్యోగ రాజకీయాలలో కూడా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సౌకర్యం కల్పించే విధంగా చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. అగ్రవర్ణాలకు చెందిన వారు చట్టసభల్లో ప్రాతినిధ్యం వహిస్తున్నారని గుర్తు చేశారు. స్థానిక సంస్థలలో బి సి లకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని పోరాటం చేస్తే ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర నాయకుడు సయ్యద్ షుకూర్, పలు మండలాలకు చెందిన బీసీ సంఘం నాయకులు,మహిళలు పాల్గొన్నారు.



# మహిళల భద్రతపై షి టీమ్ ప్రత్యేక ఫోకస్

- షీ టీమ్ ను ఆశ్రయిస్తే మహిళలు సురక్షితం
- విద్యార్థులకు అవగాహన కార్యక్రమం
- పరిగి సబ్ డివిజన్ షీ టీం ఇంచార్జ్ నర్సింహులు







**పరిగి, నవంబర్ 13 (ప్రజాజ్యోతి) :** వాట్సప్, ఫేస్ బుక్, ఇంస్ట్రాగ్రామ్, ఫోన్ కాల్స్, మెసేజ్ లాంటి సోషల్ మీడియా ద్వారా ఎవరైనా ఇబ్బంది కల్గించినట్లయితే ఏమాత్రం ఆలస్యం చేయకుండా షీ టీమ్ కు ఫిర్యాదు చేయాలని పరిగి సబ్ డివిజన్ షీ టీమ్ ఇంచార్జ్ నర్సిములు తెలిపారు. గురువారం పూడూరు మండలం చెన్గోముల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మంచన్పల్లి జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, పరిగి డిఎస్పీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు పరిగి సబ్ డివిజన్ షీ టీమ్ ఇంచార్జ్ నర్సింహులు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పరిగి సబ్ డివిజన్ షీ టీమ్ ఇంచార్జ్ మాట్లాడుతూ మహిళలు బాలికలకు అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ శాఖ ద్వారా ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్లు 100, 181 ను సంప్రదించాలని అన్నారు. మొబైల్ వాడకం దారులు అనుకొని పరిస్థితులలో సైబర్ క్రైమ్‌లో మోసపోయినట్లు గుర్తించిన వెంబడి టోల్ ఫ్రీ నెంబర్ 1930కు తగిన సమాచారాన్ని ఇవ్వాలన్నారు. అదేవిధంగా మహిళలపై జరుగుతున్న నేరాలు, నిర్భయ చట్టం, పోక్సో చట్టం గురించి, సీసీ కెమెరాలు, బాల్య వివాహాలు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, కమ్యూనిటీ పోలీసింగ్ మానవ అక్రమ రవాణా తోపాటు మద్యపాన నిషేధం అంతే కాకుండా మహిళలు బాలికలు టి-సేఫ్ యాప్ ను ప్లే స్టోర్ ద్వారా యాక్టివేట్ చేసుకోవాలని తెలిపారు. షీ టీమ్ బృందం పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాలు, బస్టాండ్, రైల్వేస్టేషన్, హాస్పిటల్, చౌరస్తా, దేవాలయాలు, సూపర్ మార్కెట్, కూరగాయల మార్కెట్ వంటి ప్రాంతాలలో నిఘా పెడతారని చెప్పారు. ఎవరైనా భద్రతపరంగా ఇబ్బందులకు గురైన షీ టీమ్ కు ఫిర్యాదు చేసినట్లు ప్రకటించకుండానే మీ సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. ముఖ్యంగా యాంటీ ర్యాగింగ్, యాంటీ డ్రగ్స్ యాక్ట్, రోడ్ సేఫ్టీ, ట్రాఫిక్ సేఫ్టీ, తదితర అంశాలను గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ హెడ్మస్టర్ కృష్ణమా చారి, ఉపాధ్యాయులతో పాటు షీ టీమ్ సభ్యులు సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

# ఎవాక్యూ ఆస్థిని రక్షించండి

- జిల్లా కలెక్టర్‌ను కలిసిన బిజెపి నాయకులు
- ఆస్తిని ఆక్రమించుకునేందుకు అధికారులనే తప్పుదారి పట్టించారు
- బిజెపి పట్టణ శాఖ అధ్యక్షుడు నాగారం మల్లేశం





**తాండూరు నవంబర్ 13 ప్రజాజ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూర్ మున్సిపాలిటీ పరిధి వినాయక్ చౌక్, ఓల్డ్ వెజిటబుల్ మార్కెట్ వద్ద గల పురాతన నివాసపు ఇండ్లు, దుఖాణాపు సముదాయం ఇంటి నంబర్ 5-7-75,కాగా 5-7-76,మరొక్కటి 76/1, 77, 78, 79 గల ఆస్థిని కొందరు వ్యక్తులు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకొని అట్టి ఆస్థిని ఆక్రమించుకునే కుట్ర జరుగుతుందని బిజెపి పట్టణ శాఖ అధ్యక్షుడు నాగారం మల్లేశం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కు గురువారం రోజు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా, తాండూర్ మున్సిపాలిటీ, వినాయక్ చౌక్, ఓల్డ్ వెజిటబుల్ మార్కెట్ వద్ద ఉన్న ఇంటి నంబర్లు 5-7-75, 5-7-76, 76/1, 77, 78, 79, గల ఎవాక్యూ ఆస్తిని కొందరు ఆక్రమించు కోవడం జరుగుతుందని చెప్పారు. ఈ ఆస్తిని ప్రభుత్వమే రక్షించాల్సింది పోయి చూస్తూ ఊరుకుంటుందని గుర్తు చేశారు. పైన పేర్కొన్న ఆస్తి మొత్తం ఎవాక్యూ (కాంది షికులు)అని పరి శీలించిన అప్పటి అధికారులు తాం దూర్ మండల రెవెన్యూ అధికారి 29/03/1989 లో జారీ చేసిన ఫైల్ నంబర్ డి/యం ఐ ఎస్ సి/ఎస్ పిసి/89లోని నోటీసుల ప్రతులు ఉన్నాయని చెప్పారు. భూ కబ్జా దారులు పైన పేర్కొన్న ఎవాక్యూ ఆస్తికి సంబంధించి మున్సిపల్ శాఖ,రెవెన్యూ అధికా రులతో పాటు స్థానిక, సబ్ రిజిస్ట్రర్ అధికారులు జత కట్టి తప్పుడు రిజిస్టర్ చేసారని చెప్పారు. అట్టి ఆస్తికి సంబందించిన నకిలీ పత్రా లలో సెల్ డీడ్ నంబర్ 70/2022 తేదీ 06/01/2022 కాగా , ఫైల్ నంబర్ 90/2022 తేదీ 07/1/2022, ఫైల్ నంబర్ 590/2022 తేదీ 28/01/2022, ఫైల్ నంబర్ 4680 తేదీ 31/10/ 2022, ఫైల్ నంబర్ 4976 తేదీ 24-11-2022, ఫైల్ నంబర్ 2633/2025 తేదీ 22/07/2025, తాండూరు సబ్ రిజిస్ట్రార్ ద్వారా అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించు కున్నారని చెప్పారు.ఇట్టి పత్రాలను పరిశీలించి తగు చర్యలు తీసుకో వాలని కలెక్టర్ ను కోరినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కృష్ణ ముదిరాజ్, మహిళా సీనియర్ నాయకురాలు అంతారం లలిత, బిజెపి జిల్లా నాయకుడు బంటారం భద్రేశ్వర్, తాండూర్ నియోజకవర్గ ఇన్చార్జి రజిని లు ఉన్నారు.

# సైబర్ నేరాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

- పదవ తరగతి విద్యార్థుల పరీక్ష రుసుము చెల్లించిన యువకుడు
- మొబైల్ వినియోగం తగ్గించుకోవాలి - కరన్ కోట్ ఎస్సై వినోద్



**తాండూరు నవంబర్ 13 ప్రజాజ్యోతి :** విద్యార్థులు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని కరన్ కోట్ ఎస్సై వినోద్ విద్యార్థులకు సూచించారు. గురువారం రోజు తాండూరు మండలం జిన్ గుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైబర్ నేరాలు,బాల్య వివాహాలు, పోక్సో చట్టం వంటి వాటిపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మొబైల్ వాడకం తగ్గించి చదువుపై దృష్టి పెట్టాలని సూచించారు. మొబైల్ వాడకంతోనే అనుకొని పరిస్థితులలో సైబర్ నేరాల ఉచ్చులో చిక్కుకుంటారని చెప్పారు. కష్టించి సంపాదించిన సొమ్మును సైబర్ నేరగాళ్లు దోచుకునే అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. అదేవిదంగా కొందరు అత్యాశకు పోయి మోసపోయే సంఘటనలు కూడా అనేకం ఉన్నాయన్నారు. 18 ఏళ్లు పూర్తికాకుండా ఎవరికైనా వివాహాలు చేసేందుకు ప్రయత్నిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని విద్యారినిలను కోరారు. విద్యార్థుల చదువుకు ఆటంకం కలిగించ కూడదనే ఉద్దేశంతో గ్రామానికి చెందిన మాడపాటి శరణ్ అనే యువకుడు పదవ తరగతి చదువుతున్న 40 మంది విద్యార్థుల వార్షిక పరీక్ష ల ఫీజు డబ్బులు చెల్లించినట్లు చెప్పారు. దీంతో ఆ యువకుడిని ఎస్సై వినోద్ అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉపాధ్యాయులు పోలీసులు, పలువురు విద్యార్థులు ఉన్నారు.

# అరులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించేందుకు చర్యలు తీసుకోవాలి

- గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి. గౌతమ్



**వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 13(ప్రజాజ్యోతి) :** స్వంత స్థలాలు లేని అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించేందు చర్యలు తీసుకోవాలని గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి.గౌతం తెలిపారు. గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతి, డబుల్ బెడ్ రూమ్ ల కేటాయింపు తదితర అంశాలపై ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్లు, హౌసింగ్ ఇంజనీయర్లు, విద్యుత్తు శాఖ అధికారులతో గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి. గౌతం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి. గౌతం మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమం ప్రతి ఒక్కరికి ఇళ్లు కలిగి ఉండడం ఆత్మ గౌరవానికి సంబంధించిన విషయమన్నారు. జిల్లాలో 12 వేల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయినప్పటికీ, లబ్ధిదారుల్లో గృహ నిర్మాణానికి ఖర్చు ఎక్కువ అవుతుందనే భయంతో పనులు మొదలు పెట్టడం లేదని తెలుపుతూ తక్కువ ఖర్చులో ఇంటి నిర్మాణం చేసుకునేలా అవగాహన కల్పించాలని ఆయన అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యి ఇల్లు నిర్మాణానికి స్తోమతలేని లబ్ధిదారులకు స్వయం సహాయక సంఘాల ద్వారా రుణాలు ఇచ్చి ప్రోత్సహించాలని ఆయన సూచించారు. అదేవిధంగా ఇందిరమ్మ కమిటీలు ప్రత్యేక చొరవ తీసుకొని ఇళ్లు నిర్మించుకునేలా అధికారులు చొరవ చూపాలని ఆయన తెలిపారు. జిల్లాలో ఇప్పటికీ పూర్తయిన, నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ లను పూర్తిగా స్వంత స్థలం లేని అర్హులైన లబ్ధిదారులకు కేటాయించాలని ఆయన అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మా5పాడుతూ... జిల్లాలో ఇప్పటికీ ఇందిరమ్మ ఇళ్లు గ్రౌండింగ్ కాని వాటికి పనులు మొదలయ్యేలా అదిరే అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. మంజూరు అయిన ఇండ్లు నిర్మించుకోనట్లయితే ఇండ్లు రద్దు అవుతాయని ఆయన తెలిపారు. ఇండ్ల నిర్మాణం కోసం లబ్ధిదారులకు ఖర్చు తగ్గే విధంగా ఇటుకలు తయారు చేసే యాజమాన్యాలకు లాభార్జితంతో కాకుండా తక్కువ ధరకు లబ్ధిదారుని అందించాలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, డీఆర్డిఓ శ్రీనివాస్, హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ దశరథ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ కార్యాలయంలో బదిలీపై వెళ్లిన ఎంపీ ఓ యాదయ్యను సన్మానిస్తున్న మాజీ ఎంపీపీ బాలేశ్వర గుప్తా





**యాలాల్ నవంబర్ 13 ప్రజాజ్యోతి :** యాలల మండలంలో ఎంపీఓగా యాదయ్య చేసిన సేవలు మరవలేనివని మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా పేర్కొన్నారు. యాలాల మండలంలో ఎంపీవోగా పనిచేసిన గాలి యాదయ్య నాగర్ కర్నూల్ డిస్టిక్ బదిలీ అయ్యారు. దీని పురస్కరించుకొని పంచాయతీ కార్యదర్శులు గురువారం యాలాల మండల పరిషత్ కార్యాలయంలో యాదయ్య సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన యాలాల మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా మాట్లాడుతూ... ఎంపీఓగాగత మూడు సంవత్సరాలుగా యాదయ్య మండలంలోని అన్ని గ్రామాల్లో సేవలందించి మంచి పేరు సంపాదించుకున్నారని చెప్పారు. ఇకముందు కూడా ఎక్కడ పని చేసిన మంచి పేరు ప్రఖ్యాతలు సాధించాలని బాలేశ్వర్ గుప్తా సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో వెంకటస్వామి, డిటి కిరణ్ కుమార్, హాజీపూర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్, డైరెక్టర్ మొగులప్ప, పంచాయతీ కార్యదర్శుల అధ్యక్షులు వెంకటయ్య, కార్యదర్శి అంజయ్య గౌడ్ అక్కంపల్లి కార్యదర్శి కూకట్ కార్యదర్శి, పేరు కంపల్లి కార్యదర్శి వివిధ గ్రామ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

## అక్రమ ఇసుక రవాణా ట్రాక్టర్ పట్టివేత





**యాలాల్ నవంబర్ 13 ప్రజాజ్యోతి :** అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ను పట్టుకొని సీజ్ చేయడం జరిగిందని యాలల ఎస్సై విట్టల్ రెడ్డి తెలిపారు.ఎలాంటి అనుమతులు లేకుండా పేర్ కంపల్లి నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న టీఎస్,34,%నీ%3975 అనే ట్రాక్టర్ ద్వారా ఇసుకను తరలిస్తున్నట్లు తమకు సమాచారం అందిందని చెప్పారు.అక్కడికి వెళ్లి చూడగా పట్టుబడిన ఇసుక ట్రాక్టర్లు తీసుకొని పోలీస్ స్టేషన్కు తీసుకురావడం జరిగిందని చెప్పారు. ఇసుక తరలిస్తున్న యజమానికి ఎలాంటి అనుమతి పత్రాలు లేవని అన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై విట్టల్ రెడ్డి తెలిపారు

## శ్రీ చైతన్య ఖల్సా క్యాంపస్‌లో "డా.బి.ఎస్.రావు మెమోరియల్" వార్షిక క్రీడా పోటీల బ్రాంచ్ లెవల్-1

- క్రీడలు శరీరానికి వ్యాయామంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి
- శ్రీ చైతన్య పాఠశాలల ఏజీఎం సతీష్





**అబ్దుల్లాపూర్ మెట్టు నవంబర్13(ప్రజాజ్యోతి) :** శ్రీ చైతన్య పాఠశాల ఖల్సా క్యాంపస్ లో డాక్టర్ బి.ఎస్.రావు మెమోరియల్ వార్షిక క్రీడా పోటీల బ్రాంచ్ లెవెల్ -1 ఘనంగా నిర్వహించడం జరిగింది. హయాత్‌నగర్ ఖల్సా శ్రీ చైతన్య పాఠశాల ఖల్సా క్యాంపస్, సీబీఎస్ఈ అనుబంధ పాఠశాలలో 2025-2026 విద్యా సంవత్సరానికి సంబంధించి "డా. బి.ఎస్. రావు మెమోరియల్"వార్షిక క్రీడా పోటీలను బ్రాంచ్ లెవల్-1 (అన్యువల్ స్పోర్ట్స్ మీట్) అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ చైతన్య పాఠశాలల ఏజీఎం టి.సతీష్ విచ్చేసి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాల న్నారు. క్రీడలు శరీరానికి వ్యాయామంతో పాటు మనసుకు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి అన్నారు.గౌరవ అతిథిగా దిల్సుఖ్నగర్ జోన్ రీజినల్ ఇన్‌ఛార్జ్ ఎం.వెంకట్ రెడ్డి,ప్రత్యేక అతిథులు విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి క్రీడల ప్రాముఖ్యతను గురించి వివరించారు.ఈ క్రీడా పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా వివిధ ఆటలలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శిం చారు. క్రీడా పోటీల్లో పాల్గొని గెలుపొందిన విజేతలకు ముఖ్య అతిథి సతీష్,ఇతర ప్రముఖుల చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు.బ్రాంచ్ లెవెల్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మండల స్థాయికి ఎంపిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జోనల్ అకాడమిక్ కో-ఆర్డినేటర్స్ జె. రవికుమార్,శ్రీమతి రూబీనా, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ జోనల్ ఇన్‌ఛార్జులు అయోధ్య,శ్రీ చైతన్య పాఠశాల ఖల్స బ్రాంచ్ ప్రిన్సిపాల్ జె.కిరణ్మయి, డీన్ ఉమాకాంత్, వైస్ ప్రిన్సిపాల్ సంతోష్, ఏవో చంద్రశేఖర్, ఇన్‌ఛార్జులు రాజశేఖర్, అరుణ, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు ఊత్సాహంగా పాల్గొనారు.

## రాజీమార్గమే రాజమార్గము

- క్షణికావేశంలో పెట్టుకున్న కేసులను లోక్ అదాలత్ లో పరిష్కరించుకోండి
- హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి.నాగరాజు గౌడ్





**అబ్దుల్లాపూర్ మెట్టు నవంబర్13(ప్రజాజ్యోతి) :** రాజీ మార్గమే రాజమార్గమని క్షణికావేశంలో పంతాలకు పోయి రోడ్డు ప్రమాదాలు,కుటుంబ కలహాలు,చిన్న చిన్న ఆస్తి తగాదాలు వంటి విషయాల్లో పోలీస్ స్టేషన్ వెళ్లి ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకొని కోర్టుల చుట్టూ తిరుగుతూ డబ్బును కాలాన్ని వృధా చేసుకుంటూ ఇబ్బందులు పడే వారు రాజీ కుదుర్చుకొని సమస్యను పరిష్కరించుకునేందుకు ఒక మంచి అవకాశం కల్పించింది.ఈ నెల 15న హయత్ నగర్ లోని 7వ మెట్రోపాలిటన్ కోర్టులో ప్రత్యేక లోక్ అదాలత్ వేదికను నిర్వహించడం జరుగుతుందని హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి.నాగరాజు గౌడ్ తెలిపారు.పంతాలకు పోతే ఇరు వర్గాల వారు ఇబ్బందులు పడతారు,ఒక్క నిమిషం నిదానంగా ఆలోచించి రాజి కుదుర్చుకుంటే ఇరు వర్గాల వారు సంతోషంగా ఉంటారన్నారు.మరిన్ని వివరాలకు తనను లేదా హయత్ నగర్ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ సుధాకర్ ను కలుసుకొని మరింత సమాచారం తెలుసుకోవచ్చునన్నారు.

## ముందస్తు జాగ్రత్తతో మధుమేహ వ్యాధిపై పూర్తి అదుపు

- నేడు ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా కేర్ హాస్పిటల్స్ వైద్యుల అవగాహన



**హైదరాబాద్, నవంబర్ 13 (ప్రజాజ్యోతి) :** సందర్భంగా గుండె, మూత్రపిండాలు, కళ్లు, నరాలు, పాదాలు వంటి అవయవాలను మధుమేహం మెల్లగా దెబ్బతీస్తుందని కేర్ హాస్పిటల్స్ డాక్టర్లు హెచ్చరించారు. నేడు(నవంబర్ 14) ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా గురువారం నాంపల్లిలోని కేర్ హాస్పిటల్స్‌లోని సీనియర్ కన్సల్టెంట్, జనరల్ మెడిసిన్, డయాబెటాలజిస్ట్ డాక్టర్ ఎం.ఎ.ముక్సిత్ క్వాద్రి, కేర్ హాస్పిటల్స్ వాస్కులర్, ఎండోవాస్కులర్ సర్జరీ, వాస్కులర్ ఐఆర్, పాడియాట్రిక్ సర్జరీ విభాగం క్లినికల్ డైరెక్టర్, హెచ్ఓడి డాక్టర్ పి.సి.గుప్తా మాట్లాడుతూ మధుమేహం వల్ల కలిగే సమస్యలపై ప్రజల్లో అవగాహన పెంచడం, వాటిని ముందుగానే గుర్తించడం ఎంతో అవసరం అన్నారు. ఈ ఏడాది ప్రపంచ ఆరోగ్య సంస్థ థీమ్ 'జీవిత దశలలో మధుమేహం', మధుమేహ నియంత్రణ అనేది ఒకసారి చేసే పని కాదన్నారు. అది జీవితాంతం క్రమం తప్పని సంరక్షణ అని, క్రమశిక్షణతో సాగించే ప్రయాణం అన్నారు. ప్రపంచంలో ప్రతి 30 సెకన్లకోసారి డయాబెటిస్ కారణంగా ఒకరి కాలు కోల్పోతున్నారని తెలిపారు. కేర్ హాస్పిటల్స్‌లో ప్రత్యేకమైన మల్టీడిసిప్లినరీ డయాబెటిక్ ఫుట్ క్లినిక్ ఏర్పాటు చేసి, మధుమేహ పాద సమస్యల చికిత్సకు సమగ్ర సంరక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో కేర్ హాస్పిటల్స్ మానసిక కౌన్సెలింగ్ సేవలను అందిస్తోందని తెలిపారు. అలాగే ఎండోక్రినాలజీ, వాస్కులర్ కేర్, ఆప్తాల్మాలజీ, నెఫ్రాలజీ, న్యూట్రిషన్ సేవలను ఒకే చోట సమగ్రంగా అందిస్తోందని తెలిపారు.

# ప్రభుత్వ వైద్య కళాశాలలో వైట్ కోట్ సెరిమనీ

-సేవాభావమే నిజమైన వైద్యం ఎమ్మెల్యే సంజయ్ కుమార్




జగిత్యాల టౌన్, నవంబర్13, ప్రజాజ్యోతి
జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఇండక్షన్ ప్రోగ్రామ్ వైట్ కోట్ సెర్మోని కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మొదటి సంవత్సరం లో ఉత్తమ పలితాలు సాధించి డిస్టింగ్షన్ లో పాసైన విద్యార్థులను ప్రశంసా పత్రాలు మెడల్స్ అందజేసి సత్కరించారు అనంతరం ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ని మెమెంటో అందజేసి శాలువా తో సత్కరించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ మొదటి సంవత్సరం వైద్య విద్యార్థులకు వైట్ కోటు, కడవెరిక్ ఓత్ కార్యక్రమం వైద్య నైతికత, క్రమశిక్షణ, సేవాతత్వం మీద ప్రాముఖ్యత అని అన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాల ప్రాంగణం 2025 నవంబర్ 13న వైద్య విద్యారంగపు పవిత్రమైన ఆరంభానికి సాక్ష్యమైంది. ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం 100 మంది విద్యార్థుల కోసం నిర్వహించిన వైట్ కోట్ సెరిమనీ కడవెరిక్ ఓత్ కార్యక్రమాలు అత్యంత ఘనంగా, ఉత్సాహభరిత వాతావరణంలో సాగాయి. ఈ వేడుకలో విద్యార్థులు వైద్య వృత్తిలో అడుగు పెట్టే తొలి మెట్టు వేస్తూ తమ జీవిత లక్ష్యాన్ని సేవగా మలచుకోవాలని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం విద్యార్థులకు వైట్ కోటులను స్వయంగా అందజేసి ఆశీర్వచనాలు అందించారు. వైద్య వృత్తి కేవలం ఉద్యోగం కాదని, అది ఓ పావన యజ్ఞమని, ప్రతి వైద్యుడు తన జీవితంలో సేవను ధ్యేయంగా మలచుకోవాలని ఆయన విద్యార్థులను ఉద్దేశించి ప్రేరణాత్మకంగా ప్రసంగించారు. సమాజం వైద్యులపై ఉంచే నమ్మకం, ఆపదలో ఉన్న ప్రాణాలను రక్షించే బాధ్యతను ఆయన స్ఫురింపజేశారు. వైద్య వృత్తిలో నైతిక విలువలు, క్రమశిక్షణ, శ్రద్ధ, కరుణ వంటి గుణాలు ఎంత ముఖ్యమో వివరించారు.ప్రతి వైద్యుడు తెల్ల కోటు ధరించిన తర్వాత, అది కేవలం దుస్తుల మార్పు కాదు అది ఒక కొత్త బాధ్యత. మీరు ఇప్పుడు మనుషుల ప్రాణాలతో ముడిపడిన సేవలో ప్రవేశిస్తు న్నారు. మీ జ్ఞానం, నైపుణ్యం, మానవత్వం సమాజానికి వెలుగునిచ్చే దీపంలా ఉండాలి అని పేర్కొన్నారు. వైద్య విద్యార్థులు కష్టపడి చదివి, రోగుల కష్టాన్ని తమ కష్టంగా భావించి, సేవాభావంతో ముందుకు సాగాలని సూచించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సునీల్ మాట్లాడుతూ వైట్ కోటు ప్రతి వైద్యుడి నిబద్ధత, నైతికత, మానవత్వానికి ప్రతీక అని వివరించారు.కడవెరిక్ ఓత్ సమయంలో విద్యార్థులు మృతదేహ దాతల పట్ల కృతజ్ఞతాభావాన్ని వ్యక్తం చేస్తూ, వైద్య విద్యను పవిత్ర ధ్యానంలా కొనసాగించేం దుకు సంకల్పం చేశారు. వైద్య విద్యలో కడవెరిక్ ఓత్ ఎంతో ముఖ్యమని, ఇది మానవ జీవితం విలువను బోధించే తొలి పాఠమని ఆయన వివరించారు.కార్యక్ర మంలో వైస్ ప్రిన్సిపాల్ అర్చన మాట్లాడుతూ వైద్య విద్యార్థులు తమ విద్యా ప్రయాణంలో ప్రతీ అడుగులోనూ నైతిక దృక్పథంతో ముందుకు సాగాలని సూచించారు.విద్య అంటే కేవలం పుస్తకాల జ్ఞానం కాదు,అది సేవాతత్వంతో మానవతా స్ఫూర్తిని జతచేసే సద్గుణ మార్గమని ఆమె వివరించారు.తదుపరి సూపరిండెంట్ డాక్టర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య కళాశాల స్థాపనతో జగిత్యాల జిల్లాలో వైద్య రంగం అభివృద్ధికి దోహదం జరుగుతోందని, కొత్త తరపు వైద్యులు సాంకేతికతతో పాటు మానవతా దృక్పథాన్ని కూడా అలవర్చుకోవాలని సూచించారు.పలువురు విద్యార్థులు మాట్లాడుతూ వైద్య వృత్తిలో చేరడం తమ జీవిత లక్ష్యమని, ప్రజలకు సేవ చేయడం తమ ప్రధాన కర్తవ్యమని తెలిపారు. కళాశాల ప్రాంగణం ఆనందో త్సాహాలతో నిండిపోయింది విద్యార్థుల కళ్లలో కొత్త ఆశలు, కొత్త లక్ష్యాలు మెరిసాయి.ప్రభుత్వ వైద్య కళాశాల జగిత్యాల లో నిర్వహించిన ఈ వైట్ కోట్ సెరిమనీ కేవలం విద్యార్థుల ఆరంభ వేడుక మాత్రమే కాదు, ఒక కొత్త బాధ్యత ప్రారంభం కూడా. సేవ, నైతికత, మానవత ఈ మూడు మూలాలపై నిలిచే వైద్య వృత్తి పట్ల ప్రతి విద్యార్థి చిత్తశుద్ధితో కట్టుబడి ఉంటే, మన సమాజానికి నూతన ఆరోగ్య యుగం ఆరంభమ వుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.సునీల్ సూపరిండెంట్ డా.కృష్ణ మూర్తి,వైస్ ప్రిన్సిపాల్ అర్చన,ప్రొఫెసర్స్ హెచ్ ఓ డి లు మెడికల్ విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్, నవంబర్ 13,ప్రజాజ్యోతి
జగిత్యాల పట్టణం15వ వార్డు శంకులపల్లి లో మెప్మా ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి వార్డు లో 15 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు



డా.సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన డిఈ ఆనంద్ మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ అడువాల లక్ష్మణ్ మాజీ కౌన్సిలర్ తోట మల్లికార్జున్ మెప్మ ఏఓ శ్రీనివాస్ ఏఈ అనిల్ శరన్ టీపీఓ శ్రీకర్ టీఎంసీ రజిత నాయకులు డిష్ జగన్ కుసరి అనిల్,పిట్ట ధర్మరాజు, శ్రీనివాస్ రెడ్డి రవీందర్ రావు పంబల రాము కూతురు రాజేష్ దుమాల రాజ్ కుమార్ శరత్ రావు కూతురు శేఖర్

**మున్సిపల్ అధికారులు వార్డు నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.**

## జ్యోతి హైస్కూల్ ఐఐటీ అకాడమీ లో అంబరాన్ని అంటిన ముందస్తు బాలల దినోత్సవ సంబరాలు

జగిత్యాల టౌన్, నవంబర్ 13,ప్రజాజ్యోతి
జగిత్యాల పట్టణంలోని జ్యోతి హై స్కూల్ ఐఐటీ అకాడమీలో బాలల దినోత్సవం ముందస్తుగా ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని పాఠశాల డైరెక్టర్స్ బియ్యాల హరి చరణ్ రావు పూజా కార్యక్రమంతో ప్రారంభించి, విద్యార్థులకు ఆశీర్వచనాలు అందించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం రంగు రంగుల అలంకరణలతో పండుగ వాతావర ణాన్ని సంతరించుకుంది.విద్యార్థులు తమ ప్రతిభను వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, పాటలు, నృత్యాలు, వేషధారణ పోటీలు ద్వారా ప్రదర్శించారు.90's కిడ్స్ అనే ప్రత్యేక స్కిట్ ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆ కాలపు బాల్యస్మృతులు, ఆటలు, పాఠశాల జీవితం అందరికీ మధురాను భూతి కలిగించాయి.అలాగే విద్యార్థులు వివిధ రకాల గెటప్‌లలో ఆకట్టుకున్నారు పుష్పాలు, దేవతలు, జంతువులు, పక్షులు, కార్టూన్ పాత్రలు, పోలీసు, డాక్టర్, లాయర్, భారత్ మాత, సైనికుడు, రైతు మరెన్నో రూపాల్లో తమ సృజనాత్మకతను ప్రదర్శించారు. పాఠశాల డైరెక్టర్ బియ్యాల హరి చరణ్ రావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ బాలలే దేశ భవిష్యత్తు, వారి కలలు ఈ దేశానికి దిశానిర్దేశం చేస్తాయి. మన పాఠశాలలో ప్రతి విద్యార్థి ఒక ప్రతిభావంతుడే. చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడలు, సేవా కార్యక్రమాలలో చురుకైన పాత్ర




పోషించడం ద్వారా సమగ్ర అభివృద్ధి సాధించాలి అని అన్నారు.పిల్లలలో ఆత్మవిశ్వాసం, సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు పెంపొందించడానికి ఇలాంటి ఉత్సవాలు ఎంతో సహాయకారం. ఉపాధ్యాయులు తల్లిదండ్రులు కలిసి ప్రతి చిన్నారి లోని ప్రతిభను గుర్తించి, దాన్ని ప్రోత్సహించాలి అని అన్నారు.అదే విధంగా భవిష్యత్తులో డాక్టర్, ఇంజనీర్, శాస్త్రవేత్త, క్రీడాకారుడు, కళాకారుడు, సైనికుడు ఏ రంగంలో ఉన్నా, నిజాయితీ, కృషి, శ్రమతో ముందుకు సాగితే విజయం నిశ్చయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ బియ్యాల హరి చరణ్ రావు , శ్రీధర్ రావు, మౌనిక రావు, అజిత, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీనివాసంజనేయ భవాని శంకర దేవాలయం లో నూతన ఉత్సవ మూర్తుల ప్రతిష్ట

జగిత్యాల టౌన్, నవంబర్13, ప్రజాజ్యోతి
జగిత్యాల జిల్లా కేంద్రం కూర గాయల మార్కెట్ లోని శ్రీ శ్రీనివాసంజ నేయ భవాని శంకర దేవాలయం లో త్రాయాహనిక ఏక కుండాత్మక దేవాలయ సంప్రోక్షణ, నూతన ఉత్సవ మూర్తుల ప్రతిష్ట పురస్కరించుకుని 2వ రోజు మాధవానంద సరస్వతి స్వామి జీ రంగం పేట పీఠం వెంచేసి





అనుగ్రహ భాషణం చేసారు.అర్చక బృందం, నంబి నర్సింహ ఆచార్యులు, ( చిన్న స్వామి ) మేడిపల్లి రాజన్న శర్మ,సభాపతి తీగుళ్ల సూర్య నారాయణ శర్మ, ప్రముఖ పౌరానిక పండితులు సభాపతి తీగుళ్ల విషు శర్మ, రుద్రంగి శశాంక మౌళి, గోపాలకృష్ణ శర్మ వేద మంత్రాల మధ్య ఆలయంలో వేద మంత్రాలు పఠనం చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ, ఆలయ కార్య వర్గం, ధర్మ కర్తలు, భక్తులు, మాతలు అధిక సంఖ్య లో పాల్గొన్నారు తదుపరి తీర్థ ప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త తవుటు రాంచంద్రం ఆలయ ఈవో ఎస్ సురేందర్, చైర్మన్ బాసెట్టి లవ కుమార్, గౌరిశెట్టి రాజు, గౌరిశెట్టి గణేష్,బంగ్లా శేఖర్,రాగి వెంకటేశం వొల్లాల సత్తయ్య, గౌరిశెట్టి సాధన, అను మల్ల ఉమాభారతి, తదితరులు పాల్గొన్నారు.

## శాశ్వత బీటీ ఏర్పాటు కొరకు మంత్రికి వినతి

బుగ్గారం, నవంబర్ 13 (ప్రజాజ్యోతి):
బుగ్గారం మండలంలోని రైతులు తమ గ్రామం లో శాశ్వత బీటీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని రాష్ట్ర సంక్షేమ మంత్రి లక్ష్మన్ కుమారు ను గురువారం ధర్మపురి క్యాంప్ ఆఫీస్ లో కలిశారు. ప్రతి సీజన్‌లో తాత్కాలికంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం వల్ల రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు మంత్రికి వినతిపత్రం అందజేసి బుగ్గారం మండలంలో పెద్ద సంఖ్యలో వరి పంట సాగు జరుగుతుంది. ప్రతి సంవత్సరం పంట సేకరణ సమయంలో తాత్కాలిక బీటీ కేంద్రం ఏర్పాటు చేస్తారు. ఆ కేంద్రాలు సరైన మౌలిక సదుపాయాలు లేకపోవడంతో తూకం, నిల్వ, రవాణా వంటి అంశాల్లో రైతులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. పంటలు తడిసి పోయి నాణ్యత కోల్పోతున్నాయి. ఒక శాశ్వత బీటీ కేంద్రం ఉంటే ఈ సమస్యలు తగ్గుతాయి, రైతులు నష్టపోరు అని వివరించారు. వర్షాల ప్రభావంతో ఈ సీజన్‌లో ధాన్యం తడిసి పోయే ప్రమాదం ఉందని, ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని వారు కోరారు. బుగ్గారం మండలాన్ని కేంద్రంగా తీసుకుని శాశ్వత ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తే పరిసర గ్రామాల రైతులందరికీ ప్రయోజనం చేకూరు తుందని పేర్కొన్నారు. మంత్రి రైతుల అభ్యర్థనకు సానుకూలంగా స్పందించి వ్యవసాయ శాఖ మరియు మార్కెటింగ్ అధికారులను సంప్రదించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



ఆయన మాట్లాడుతూ రైతుల సమస్యలను ప్రభుత్వం అర్థం చేసుకుంటోంది. అవసరమైతే బుగ్గారం మండలంలో శాశ్వత కేంద్రం ఏర్పాటు విషయాన్ని పరిశీలిస్తాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘ నాయకులు,ప్రజాప్ర తినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## స్వగ్రామానికి చేరిన గల్ఫ్ కార్మికుడి మృతదేహం

మల్లాపూర్, నవంబర్ 13 (ప్రజాజ్యోతి):
జీవితాన్ని మెరుగుపరచుకోవాలనే కలలతో గల్ఫ్ దేశాలకు వెళ్ళిన కార్మికుడు చివరికి మృతదేహంగా స్వగ్రామానికి చేరాడు.మల్లాపూర్ మండలంలోని వాల్గొండ తాండాకు చెందిన లాకావత్ రమేష్ (42) గత నెల 8న యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోని షార్జాలో గుండెపోటుతో మృతి చెందాడు. రమేష్ మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించడంలో తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి కీలక పాత్ర పోషించింది.సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కల్లెడ భూమయ్య, యూఏఈ అధ్యక్షుడు ఏరుకల రాజుగౌడ్ వ్యక్తిగతంగా చొరవ చూపడంతో రమేష్



మృతదేహం గురువారం స్వగ్రామానికి చేరింది. మృతుడి కుటుంబం కన్నీరు మున్నీరై తల్లడిల్లింది. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో చేరి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి తరఫున భూమయ్య మాట్లాడుతూ,"గల్ఫ్ దేశాల్లో కష్టాలు పడుతూ కుటుంబాలను నడిపే కార్మికులు ఇలాంటి విషాదంలో చిక్కుకున్నప్పుడు వారిని ఆదుకోవడం ప్రభుత్వంతో పాటు సమాజం బాధ్యత'' అని పేర్కొన్నారు.మృతుడి కుటుంబానికి రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ఆర్థిక సాయం మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ సేవా కార్యక్రమంలో మహమ్మద్ అలీం,కుమారపు రమేష్,మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ ఘటనపై కోరుట్ల న్యాయవాదుల ఆగ్రహం

- విధుల బహిష్కరణ

కోరుట్ల, నవంబర్ 13 ప్రజాజ్యోతి
నిర్మల్ కోర్టు ప్రాంగణంలో నవంబర్ 12న న్యాయవాది పుట్ట అనిల్‌కుమార్‌పై పోలీసులు చేసిన దాడిని కోరుట్ల బార్ అసోసియేషన్ తీవ్రంగా ఖండించింది. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు బైరి విజయ్‌కుమార్ మాట్లాడుతూ, న్యాయవాదులపై దాడులు న్యాయవ్యవస్థపైనే దాడులుగా మేము భావిస్తున్నాం. న్యాయవ్యవస్థ గౌరవం, న్యాయవాదుల భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్‌ను అమలులోకి తేవాలని డిమాండ్ చేశారు.
అసోసియేషన్ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానిస్తూ, భవిష్యత్తులో న్యాయవాదు లపై మరెవ్వరైనా దాడులు చేస్తే, రాష్ట్రవ్యాప్తంగా సమస్త న్యాయవాదులు ఏకమై తీవ్రంగా పోరాడతామని హెచ్చరించారు.అదేవిధంగా, ఇటీవల ఢిల్లీలోని ఎర్రకోట వద్ద జరిగిన బాంబు దాడిలో మృతులైన వారికి రెండు నిమిషాల మౌన నివాళి అర్పించారు. గాయపడిన వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి విజయ్‌కుమార్, కార్యదర్శి కొంపల్లి సురేష్, జాయింట్ సెక్రటరీ



చిలివేరి రాజశేఖర్, స్పోర్ట్స్ సెక్రటరీలు ఫసియుద్దీన్, సుతారి నవీన్‌కుమార్, సీనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ కడకుంట్ల సదాశివరాజు, గోనే సదానంద్ నేత, చాప వందన, జూనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ రాసభక్తుల రాజశేఖర్, ఊరడి నరేందర్, లైబ్రరీ సెక్రటరీ మర్రిపల్లి గంగాధర్, సీనియర్ న్యాయవాదులు చాప కిషోర్, కోలుగూరి శ్రీపతిరావు, అలాగే పలువురు జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు



## బొప్పాపూర్ విద్యార్థి అథ్లెటిక్స్ లో రాష్ట్రస్థాయికి ఎంపిక.....

ఎల్లారెడ్డిపేట నవంబర్ 13( ప్రజా జ్యోతి)
ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ పాఠశాల నుంచి అండర్14 అథ్లెటిక్స్ లో హై జంప్ లాగిన్ లో ప్రథమ స్థానం పెద్దూరి అమర్ నిలిచి రాష్ట్రస్థాయికి ఎన్నికైనట్లు జెడ్ పి ఎస్ ఎస్ రాచర్ల బొప్పాపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుమాలతి పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ అక్బర్ తెలిపారు. ఈనెల 16న అజీమ్ ఖాన్ స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారు. వీరిని పాఠశాల ఉపాధ్యాయ బృందం కిష్టారెడ్డి, రామ్మోహనరావు ,రమేష్ ,అక్బర్ అలీ, విద్యార్థిని విద్యార్థులు అభినందిస్తూ ఆత్మీయ సన్మానం చేశారు.

## గోల్డ్ మెడల్ సాధించిన సైనిక్ విద్యార్థి

చొప్పదండి, నవంబర్ 13(ప్రజా జ్యోతి):
కరీంనగర్ ప్రాంతీయ క్రీడా పాఠశాలలో జరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీలలో చొప్పదండి మండలం రుక్మాపూర్ సైనిక్ స్కూల్ విద్యార్థులు పాల్గొని మెడల్ లు సాధించారు. జే.అభిలాష్ ( 100 మీటర్లు, 200 మీటర్ల పరుగు పందెం), లాంగ్ జంప్ లో గోల్డ్ మెడల్ సాధించగా, ఏం. హరీష్ 800 మీటర్ల పరుగులో సిల్వర్ మెడల్ గెలుచుకు న్నాడు. ఈ విద్యార్థులు త్వరలో హైదరాబాదులో జరిగే 69వ రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు. విజేతలైన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ రాజా దత్త, ప్రిన్సిపాల్ లింగయ్య అభినందించారు.




## కూరగాయల సాగు భలే బాగు..!

ప్రత్యామ్నాయ పంటల వైపు రైతుల దృష్టి
అదనపు పంటలతో అధిక లాభాలు.

ఎలిగేడు నవంబర్ 13(ప్రజా జ్యోతి):
ప్రతి ఏటా ఒకే రకమైన వరి పత్తి వంటి దీర్ఘకాల పంటలు సాగుచేస్తూ భూసారం తగ్గి ఆశించిన మేర దివడి రాకపోవడంతో రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారిస్తున్నారు ఎస్సారెస్పీ డి_86 ప్రధాన కాలువ సాగునీరు
పెద్దపెల్లి నియోజకవర్గంలో మొదట ఈ ప్రాంతంలోని వ్యవసాయ భూములకు అందుతున్నాయి ఎలిగేడు మండలంలో భూములకు సాగునీటి లభ్యత అధికంగా లభిస్తుండడంతో 90 శాతం మంది రైతులు వరి పంటను సాగు చేస్తున్నారు. పంట మార్పిడి విధానాన్ని పాటించకుండా ఒకే రకమైన పంటలను వేయడం వల్ల రోజు రోజుకు తగ్గిపోయి భూసారం తగ్గి పెట్టుబడులు పెరిగిపోయి ఆశించిన దిగుబడి రాకపోవడం వల్ల రైతులు నష్టాలను చవిచూ స్తున్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా లాభదాయకమైన పంటలను సాగు చేసేందుకు ముందుకు వస్తున్నారు మార్కెట్లో అత్యధిక ధరలు పలికే క్యాబేజీ, కాలీఫ్లవర్ ,బీర , చిక్కుడు,టమాట,సొర,క్యాబేజీ,కాకర, వంకాయ,బెండ తదితర కూరగాయ పంటలను సాగు చేస్తున్నారు. ప్రస్తుతం మండలంలోని ఎలిగేడు,లాల పల్లి, దూళికట్ట, నారాయణ పల్లి ,
సుల్తాన్ పూర్ తదితర గ్రామాల్లో రైతులు 200 ఎకరాలకు పైగా కూరగాయ పంటలను సాగు చేస్తున్నారు. ఈ గ్రామాల్లో పండించిన కూరగాయలను పెద్దపల్లి,సుల్తానాబాద్, చొప్పదండి, కరీంనగర్ తదితర పట్టణాలలోని మార్కెట్లకు తరలిస్తున్నారు.



## ఉద్దేశపూర్వకంగానే మాజీ కౌన్సిలర్ ఇంటి ముందు నిరసన

మెట్ పల్లి, నవంబర్ 13,ప్రజా జ్యోతి:
గత నెలలో అక్టోబర్ 11న
13 మంది ట్రాక్టర్ డ్రైవర్లు, యజమానులు 23 వార్డు కౌన్సిలర్ ఓజ్జల బుచ్చిరెడ్డి ఇంటి ముందు రోడ్డు ను నిర్బంధించినా 13మందిని తహసిల్దార్ ముందు బైండోవర్ చేసిన పోలీసులు. ఇంట్లోకి చొరబడి కౌన్సిలర్ బుచ్చిరెడ్డి ఇంట్లో లేని సమయంలో ఆందోళన చేపట్టి తన ఇంటి మహిళలపై దురుసుగా మాట్లాడుతూ రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారని మాజీ 23 వ వార్డు కౌన్సిలర్ ఓజ్జల బుచ్చిరెడ్డి అన్నారు. గురువారం పత్రిక విలేకరుల సమావేశంలో ఏర్పాటు చేసి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అట్టి వ్యక్తులపై పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు విచారణ చేపట్టగా ట్రాక్టర్ డ్రైవర్లు,యజమానులు మేము మొరం తరలిస్తుంటే ఆ ప్రాంత రైతులందరితో కలిసి అధికారులకు ఫిర్యాదు చేస్తున్నాడని ఉద్దేశపూర్వకంగానే ఆందోళన చేపట్టడం మాది తప్పని పోలీసుల ముందు తప్పు ఒప్పుకున్నారు, దీంతో పోలీసు అధికారులు తహసిల్దార్ ముందు నవంబర్ 11న 13మంది వ్యక్తులు అయ్యప్ప గుడి ఏరియాకి చెందిన ఇరుగదిండ్ల వెంకటేష్,
రాపాని భీమయ్య,రాపాని నరసయ్య, ఇరగదిండ్ల లక్ష్మణ్, మక్కల శంకర్, పిట్ల సాయి, రాపాని సురేష్,మాక్కల మహదేవ్, ఇరగదిండ్ల రాములు, దారంగుల్ నవీన్, రాపన్ తిమ్మన్న, పల్లపు ఉపేందర్, పల్లపు సంతోష్ లను తాసిల్దార్ నందు వీరిని బైండోవర్ చేయడం జరిగిందని వీరిని మొదటి తప్పుగా భావించి మరోసారి ఇలాంటి తప్పులు పునర్వృతం అయితే ఐదు లక్షల జరిమానా విధించబడును హెచ్చరించారని తెలిపారు.

## మహాత్ముడా.. ప్రభుత్వాల మనసులు మార్చు

జగిత్యాల టౌన్, నవంబర్ 13,ప్రజాజ్యోతి
రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని జగిత్యాల బీసీ జేఏసీ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపు మేరకు జగిత్యాల బీసీ జేఏసీ నాయకులు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42% రిజర్వేషన్లు అమలు చేయాలని ఇందు కోసం రాజ్యాంగ సవరణ చేసైనా సరే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచి రిజర్వేషన్ల ప్రక్రియ అమలయ్యేలా చర్యలు చేపట్టాలనే డిమాండ్ లతో తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపునందుకొని అష్టాంగ ఆందోళన కార్యక్ర మాలలో భాగంగా గురువారం రోజు



రాష్ట్ర వ్యాప్తంగా బీసీల ధర్మ పోరాట దీక్షలు చేపట్టాలని బిసి జేఏసీ నిర్ణయించడం తెలిసినదే.అందులో భాగంగా జగిత్యాల పట్టణంలో స్థానిక తహసీల్దార్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం చేపట్టి, అనంతరం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు.అనంతరం బీసీ సంక్షేమ సంఘం నాయకులు చింతల గంగాధర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ లో భాగంగా కేటాయించిన 42 శాతం బీసీ రిజర్వేషన్లకు కట్టుబడి ఉందంటూ చెబుతూనే చట్టబద్ధత లేని 9 జీవో పేరా కాలయాపన చేస్తున్నారని, మేం రిజర్వేషన్లు ప్రకటించాం, కేంద్రం ఆమోదించడమే తరువాయి అంటూ ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడంతోనే సరిపోతుందని, ఇరు పార్టీలు బీసీలను ఓటు బ్యాంకుగా వాడుకుంటుంది తప్పా రిజర్వేషన్ ప్రక్రియ మాత్రం ముందుకు సాగడం లేదని వాపోయారు.ఇది ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ నాయకులు చింతల గంగాధర్, హరి అశోక్ కుమార్, గంగం జలజ, గంగిపెల్లి వేణుమాధవ్,పెండెం గంగాధర్, గుగ్గిళ్ళ సత్యనారాయణ, గాజుల శ్రీనివాస్, గాజుల నాగరాజు, అనుమల సామ్రాట్, చేని తిరుపతి, రాపర్తి రవి, ఓరుగంటి భార్గవరాం, బాజోజి ముకేష్, బింగి రాజేశం, లక్ష్మి , శ్రీ మంజరి తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం నాయకురాలికి ఘన నివాళి

ముదిగొండ నవంబర్ 13( ప్రజా జ్యోతి)
ముదిగొండ మండలం ఎడవల్లి గ్రామంలో సిపిఎం పార్టీ సానుభూతిపరులు చెరుకుపల్లి పెంటమ్మ మృతి చెందారు. వారి దిశ దిన కార్యక్రమానికి సిపిఎం పార్టీ మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు పాల్గొని పెంటమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు .ఈ కార్యక్రమంలో



సిపిఎం పార్టీ ముదిగొండ మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం చింతకాని పార్టీమండల కార్యదర్శి రాచబంటి రాము సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్ర శ్రీనివాసరావు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మెరుగు సత్యనారాయణ సిపిఎం పార్టీ మధిరడివిజన్ కమిటీ సభ్యులు టివిఎస్ కళ్యాణ్ వేల్పుల భద్రయ్య. పార్టీ మండల కమిటీ సభ్యులు. ఇరుకు. నాగేశ్వరరావు.రైతు సంఘం మండల అధ్యక్షులు కందుల భాస్కరరావు కమలాపురం గ్రామ శాఖ కార్యదర్శి కుక్కల కుటుంబరావు.ఎడవల్లి గ్రామ శాఖ కార్యదర్శి ఎరుకల ఉపేందర్ ఉప్పలయ్య సైదులు రమేష్ గోపి మల్లయ్య వెంకన్న లక్ష్మయ్య సురేష్ నగేష్ వీరితోపాటు మృతురాలు కుమారులు చెరుకుపల్లి ముత్తయ్య వసంతరావు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సుందర మౌలేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన

### ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క
### రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు

ముదిగొండ నవంబర్ 13 (ప్రజా జ్యోతి )
ముదిగొండ మండలం గంధసిరి గ్రామంలో రూ.2కోట్ల వ్యయంతో కాకతీయుల కాలం నాటి శ్రీ సుందర మౌలేశ్వరస్వామి పురాతన ఆలయ



పునర్నిర్మాణ పనులకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు,డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.ముందుగా హెలిపాడ్ వద్ద భట్టి విక్రమార్క కి రాయల నాగేశ్వరరావు శాలువా కప్పి స్వాగతం పలికారు

## త్రివేణి లో కన్నుల విందుగా వార్షిక క్రీడా సంబరం

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
స్థానిక బాలల దినోత్సవ సందర్భంగా ఖమ్మం త్రివేణి ప్రైమరీలో వార్షిక క్రీడా ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ క్రీడాంశాలలో పాల్గొని తమ ప్రతిభను చాటారు. కార్యక్రమం ప్రారంభంలో




భాగంగా విద్యార్థులు నిర్వహించిన మార్చ్ ఫాస్ట్ విద్యార్థులను, అతిధులను అలరించింది. ఈ క్రీడా ఉత్సవ కార్యక్రమానికి అతిథులుగా ఖమ్మం నగరంలోని గురుదత్త నేత్రాలయ కు చెందిన ప్రముఖ నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ ఎం నందనందన్ హాజరయ్యారు ఈ కార్యక్రమంలో వివిధ క్రీడాంశాల్లో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల మానసిక శారీరక వికాసానికి అత్యంత తోడ్పాటును అందిస్తాయని తెలిపారు ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి పాల్గొని విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధికి క్రీడలు ఎంతో దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వర రావు పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మరియు వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ మరియు సందీప్ సిబ్బంది పాల్గొని విజేతలైన విద్యార్థులను అభినందించారు.

## ఫైర్ ఎగ్జాస్టింగ్ గ్యాస్ సిలిండర్ ఉపయోగించే విధానం పై అవగాహన కల్పించిన ఫైర్ సిబ్బంది

పినపాక,నవంబర్ 13(ప్రజాజ్యోతి)
ఫైర్ ఎగ్జాస్టింగ్ గ్యాస్ సిలిండర్ ఆపద సమయంలో ఉపయోగించే విధానంపై పినపాక ఫైర్ స్టేషన్ సిబ్బంది గురువారం షాపు యజమానులకు అవగాహన కల్పించారు.పినపాక ఫైర్ స్టేషన్ ఎస్ఐ పి.వినోద్ కుమార్ ఆధ్వర్యంలో ఫైర్ సిబ్బంది ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఫైర్ ఎగ్జాస్టింగ్ గ్యాస్ సిలిండర్లు అనేవి అగ్నిని త్వరగా సమర్థవంతంగా ఆర్పివేయడానికి ఉపయోగించే ప్రత్యేక పరికరాలు అని తెలిపారు. ఇవి నీటి తో ఆర్పే వాటి కంటే భిన్నంగా పనిచేస్తాయని , ప్రత్యేకించి సున్నితమైన ఎలక్ట్రానిక్ పరికరాలు లేదా దహనశీల ద్రవాలు పెట్రోల్,డీజిల్



పంపులు, ఉన్న ప్రదేశాలలో మంటలు చెలరేగినప్పుడు వాటిని ఆర్పడానికి ఉపయోగపడతాయి అని అన్నారు. ఈ సందర్భంగా పలువురికి ప్రత్యక్షంగా ఫైర్ ఎగ్జాస్టింగ్ గ్యాస్ సిలిండర్ ని అగ్ని సంభవించినప్పుడు ఎలా ఉపయోగించాలో ప్రత్యక్షంగా చూపెట్టారు.ఈ కార్యక్రమంలో పినపాక ఫైర్ స్టేషన్ సిబ్బంది,ఎల్ ఎఫ్ భాస్కర్,ఫైర్ మెన్ ఎన్ అజయ్ కుమార్,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంత క్రికెటర్లను ప్రోత్సహించడమే టీసిఏ ప్రధాన లక్ష్యం

- తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ గోల్డ్ కప్ టోర్నమెంట్
- టి సి ఏ ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ ప్రదీప్ కుమార్ వీరేష్ గౌడ్
- గోల్డ్ కప్ జోనల్ టీం సెలక్షన్ కు షెడ్యూల్ ప్రకటించిన డాక్టర్ ప్రదీప్ కుమార్
- హెచ్సీఏ అక్రమాల పరంపరను విమర్శించిన టి సి ఏ ఖమ్మం జిల్లా బాధ్యులు
- ఐదు జోన్ల నుండి 30 జట్లు ఎంపికకు రంగం సిద్ధం
- మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన టిసిఏ బాధ్యులు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
స్థానిక తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో త్వరలో జరగబోయే తెలంగాణ గోల్డ్ కప్ క్రికెట్ టోర్నమెంట్ కు ముందస్తుగా ఐదు జోన్లలో ఒక్కో జోన్ నుంచి ఐదు జట్లను ఎంపిక చేసేందుకు ఈనెల 18వ తేదీ నుంచి ఆయా జోన్లలో ఓపెన్ సెలక్షన్స్ జరుగుతాయని టి సి ఏ ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ వీరేష్ గౌడ్ తెలిపారు. గురువారం ఖమ్మం లోని సీక్వెల్ రిసార్ట్స్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈస్ట్ జోన్ పరిధిలోకి వచ్చే ఖమ్మం భద్రాది కొత్తగూడెం సూర్యాపేట కోదాడ మహబూబాబాద్ వరంగల్ భూపాల్ పల్లి ములుగు పరకాల హనుమకొండ స్టేషన్ ఘన్పూర్ జిల్లాల నుండి ఆరు క్రికెట్ జట్లను సెలక్షన్ చేసి ఫైనల్ టోర్నమెంట్ కు పంపిస్తామన్నారు నవంబర్ 18 వ తేదీ నుంచి ఖమ్మం జిల్లా వేపకుంట్ల గ్రామంలోని ఎస్ ఎస్ క్రికెట్ గ్రౌండ్ లో ఉదయం 9 గంటల నుండి ఓపెన్ సెలక్షన్ నిర్వహిస్తామని వారు తెలిపారు క్రికెట్ పోటీల్లో సెలక్షన్ కు వచ్చే అభ్యర్థులు తమ డేటాఫ్ బర్త్ తో ఉన్న ఆధార్ కార్డు గాని పుట్టిన తేదీని ధ్రువీకరించే పాన్ కార్డు పదో తరగతి మెమో ఏదో ఒకటి తీసుకొని రావాలని డాక్టర్ ప్రదీప్ కుమార్ కోరారు.తెలంగాణ గోల్డ్ కప్ కు సంబంధించి ఫైనల్ షెడ్యూల్లో నవంబర్ చివరి వారంలో విడుదల చేస్తామని డాక్టర్ ప్రదీప్ కుమార్ తెలిపారు ఈస్ట్ వెస్ట్ నార్త్ సౌత్ సెంట్రల్ జోన్లు





కలుపుకొని మొత్తం ఐదు జోన్ల నుంచి ఒక్కోజోన్ తరఫున ఆరు జట్లను ఎంపిక చేసి మొత్తం 30 జట్లతో కలిపి గోల్డ్ కప్ టోర్నమెంటుకు ఆడేలా ఎంపిక చేస్తున్నామన్నారు క్రికెట్ సెలక్షన్కు వచ్చేవారుక్రికెట్ సెలక్షన్కు వచ్చేవారు ఏమైనా సందేహాలు ఉంటే 9848882551,7989134190 నంబర్లకు ఫోన్ చేసి ఎంట్రీలను నమోదు చేసుకోవాలని సూచించారు. ఈస్ట్ జోన్ తరఫున ఖమ్మం జిల్లాలో జరిగే క్రికెట్ జట్టు ఎంపిక సంబంధించి ఆసక్తి ఉంటే నేరుగా ఓపెన్ సెలక్షన్ లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.గ్రామీణ ప్రాంత క్రికెటర్లకు పెద్దపీట వెయ్యడమే టిసిఏ లక్ష్యం 2025 తెలంగాణ గోల్డ్ కప్ ప్రతిష్టాత్మకంగా తెలంగాణ రాష్ట్రంలోనే అన్ని జిల్లాలు అన్ని మండలాలను కలుపుకొని ఒక రూరల్ క్రికెట్ ని డెవలప్ చేయడం చేయాలనే ఉద్దేశంతో తెలంగాణ గోల్డ్ కప్ 2025 నిర్వహిస్తున్నామని డాక్టర్ ప్రదీప్ కుమార్ తెలిపారు.కానీ హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ గతంలో దుర్వినియోగం పాల్పడి చేసిన తప్పులన్నీ కూడా రుజువై ఈరోజు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ బాధ్యులు అందరూ కూడా జైల్లో ఉన్నారని తెలిపారు. హెచ్ సి ఏ చేసిన అవినీతి మనందరికీ తెలిసిందే అని అని తెలిపారు. ఈ క్రమంలో తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఒక కొత్త ఫామ్ తీసుకుని నిజాయితీగా నిక్కచ్చిగా పనిచేద్దామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి గ్రామంలో ప్రతి మండలంలో ప్రతి జిల్లాలో క్రికెట్ ని అభివృద్ధి చేయాలనేది తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ లక్ష్యం అన్నారు. తెలంగాణ గోల్డ్ కప్ నవంబర్ ఆఖరివారం నుంచి డిసెంబర్ వరకు ఉంటుందన్నారు.ఖమ్మం జిల్లా క్రికెటర్లకు మొండి చేయి చూపిన హెచ్ సి ఏ గత 30,35 సంవత్స రాలుగా జిల్లా క్రికెట్ దుస్థితి ఏంటి అనేది మనందరం కూడా చూసాము.. ఇందులో చాలామంది క్రికెట్ కోసం వాళ్ళ జీవితాల్ని కూడా త్యాగాలు చేసి అటు, ఇటు గాని సిచువేషన్ లో ఉన్నారు. టాలెంట్ ని డెవలప్ చేయాలంటే వాళ్ళ టాలెంట్ బయటకు తీసుకురావాలని డా. ప్రదీప్ కుమార్ తెలిపారు. ఖమ్మం జిల్లా క్రికెట్ కి ఒక మంచి పేరు తీసుకురావాలి అనే ఒకే ఒక్క ఉద్దేశం తో కమిటీ ఫామ్ చేయడం జరిగింది. ఇంతకుముందు ఎప్పుడు లేని విధంగా ఈ సెలక్షన్స్ ఉండబోతోందని వారు తెలిపారు.హెచ్ సి ఏ అక్రమాల పుట్ట నరాల నరేష్ మోహన్ నాయుడు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ క్రికెటర్ల పాలిట చీడపురుగుల మారిందని ఎన్నో ఆశలతో క్రికెట్ కోసం త్యాగం చేసిన వారికి అన్యాయం చేసిందని తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు నరాల నరేష్ మోహన్ నాయుడు అన్నారు. తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ కు పోటీగా వచ్చిన టువంటి వ్యవస్థ కాదు 1986 లోనే పాలవాయి గోవర్ధన్ రెడ్డి తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ స్థాపించడం జరిగిందని నరేష్ మోహన్ తెలిపారు. 2014లోనే బీసీసీ ఆమోదంతో ఇది ముందుకెళ్ళింది మీకు తెలిసి చేస్తున్నటువంటి అన్యాయాలు అక్రమాలు అరాచకాలు దృష్టిలో ఉంచుకొని తెలంగాణ గ్రామీణ క్రీడాభివృద్ధి కోసం ప్రతి జిల్లాలో కూడా తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ తరఫున కమిటీ వేసి ఆ కమిటీ ద్వారా సెలక్షన్ చేయాలని ఒక ఉద్దేశాన్ని ముందుకు తీసుకు వచ్చినట్టు తెలిపారు. ప్రతి సంవత్సరం వచ్చిన టువంటి 30 లక్షల రూపాయల్లో సదుపాయాలు కాకుండా ఈ డబ్బులు దుర్వినియోగం చేసి ఎంతోమంది క్రీడాకారుల భవిష్యత్తుని నాశనం చేసిన ఘనత ఖమ్మం జిల్లా సెక్రటరీకి దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ క్రికెటర్ అసోసియేషన్ కోశాధికారి వీర్ల రవికుమార్ ఉపాధ్యక్షులు నరాల నరేష్ మోహన్ నాయుడు జాయింట్ సెక్రెటరీ వీడిఐ రాజీవ్ రాజ్ క్రికెటర్లు ఎండి ఇర్షాద్ రాజశేఖర్ వెంకట్ ఫణి ఖయ్యూం రాధిక, తదితరులు పాల్గొన్నారు.

## బిసిల స్మశాన వాటికకు స్థలం కెటాయించాలి...

### తహాశీల్దార్కు పలు బిసీ కులాల నాయకుల వినతి...

ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :
తర తరాలుగా వారసత్వంగా కొనసాగుతునన్న బిసీల స్మశాన వాటిక స్థలాన్ని వేరొక సామాజిక వర్గం వారు తమదేనని వాదిస్తూ బిసీలకు అన్యాయం చేస్తున్నారని రెవిన్యూ అధికారులు వెంటనే జోక్యం చేసుకుని ఎన్నో సంవత్సరాలుగా ఉన్న సాంప్రదాయాన్ని కొనసాగించుకునేలా న్యాయం చేయాలని మండల పరిధిలోని ఎం.వెంకటాయాలెం గ్రామానికి చెందిన పలు బీసీ కుల సంఘాల నాయకులు తహాశీల్దారు వినతి పత్రం అందజేశారు. గురువారం మండల రెవిన్యూ కార్యాలయంలో ఖమ్మం రూరల్ తహాశీల్దార్ రాంప్రసాద్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఎం. వెంకటాయపాలెం గ్రామం శివారులో గ్రామానికి చెందిన చాకలి, పద్మశాలి, ముదిరాజ్, కుమ్మరి, గౌడ, మంగళి, కంసలి, యాదవ తదితర బిసీ కులాల ప్రజలు గ్రామ శివారులోని స్థలాన్ని సృశానవాటికకు వినియోగించుకున్నామని, అక్కడ కొంత స్థలంలో విధ్యుత్ సబ్ స్టేషన్ ను నిర్మంచారని ఆ ప్రక్కను గ్రామంలోని మరో సామాజిక వర్గానికి చెందిన వారిది స్మశానవాటిక ఉందన్నారు. ఐతే అక్కడ ఉన్న ప్రభుత్వ భూమిని మొత్తం సర్వే చేసి వందల ఏండ్ల నుండి కొనసాగుతున్న విధంగానే



తమ కులాలకు స్మశాన వాటికకు స్థలం కెటాయించాలని వారు తహాశీల్దారు ను కోరారు. తహాశీల్దారు కు వినతి పత్రం ఇచ్చిన వారిలో వివిధ బిసీ కులాలకు చెందిన మునిగంటి వెంకన్న, నేరెళ్ల నాగేశ్వరరావు, దేవరకొండ ఉపేందర్, మునిగంటి నర్సింహారావు, ఉపేందర్, కుర్రా వెంకన్న, బాల్నె యాదగిరి, తోకల పెద్ద వెంకన్న, నిధిగొండ బిక్షం, నిదిగొండ వెంకటేశ్వర్లు, రామగిరి నాగరాజు, గుండాల సమ్మయ్య , పడిగల నాగేశ్వరరావు, మునిగంటి భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

## విస్తృత తనిఖీలతో చట్ట వ్యతిరే కార్యాకాలాపాల కట్టడి అనుమానిత వ్యక్తుల వివరాలు సేకరణ

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
స్థానిక నేరాల నియంత్రణ,చట్ట వ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చేసేందుకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు పోలీస్ యంత్రాంగం పోలీస్ కమిషనరేట్ పరిధిలో విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నారు.విజబుల్ పోలీసింగ్ పటిష్టంగా అమలు చేస్తేనే నేరాలు,దొంగతనాలు నియంత్రణలో వుంటాయన్న నేపథ్యంలో అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసు అధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. అవసరం లేకున్న అర్ధరాత్రి రోడ్లపై తిరుగుతున్న అనుమానిత వ్యక్తులు, వాహనాలు తారసపడితే వాటి గురించి పూర్తి వివరాలను సేకరించి సిటీ పోలీస్ యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తున్నారు.అదేవిధంగా సరిహద్దు రాష్ట్రాల మీదుగా గంజాయి , రేషన్ బియ్యం, ఇసుక



వంటి అక్రమ రవాణా,పాత నేరస్తుల కదలికలను కట్టడి చేసేలా జిల్లా పోలీస్ యంత్రాంగం వాహన తనిఖీలు ముమ్మరం చేస్తున్నారు.

## ఏజెన్సీ ప్రాంతాల్లో గౌడ సోదరులకు తీవ్ర అన్యాయం

### – సొసైటీ హక్కులు పునరుద్ధరించాలని డిమాండ్
### -పినపాక గౌడ సంఘం మండల అధ్యక్షుడు కొంపెల్లి మల్లేష్ గౌడ్

పినపాక,నవంబర్ 13(ప్రజాజ్యోతి):
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం ఏజెన్సీ ప్రాంతాల్లో తరతరాలుగా తాడిచెట్టు ఆధారంగా జీవనోపాధి కొనసాగిస్తున్న గౌడ సోదరులు ప్రస్తుతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 170 యాక్ట్ అమలులోకి వచ్చిన తర్వాత గౌడ సోదరులు తమ సొసైటీ హక్కులను కోల్పోయి, ప్రభుత్వ సబ్సిడీలు మరియు ప్రమాద బీమా 50 సంవత్సరాలు నిండినటువంటి గౌడులకు పెన్షన్ వంటి ప్రయోజనాల నుండి దూరమయ్యారని గీతా కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గౌడ సోదరులు తాడిచెట్టు పైనే తమ జీవనాధారాన్ని కొనసాగిస్తున్నప్పటికీ, చెట్టు పైనుండి పడిపోయి ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారికి వికలాంగులుగా మారిన వారికి ప్రభుత్వ నుండి ఎటువంటి ఆర్థిక సహాయం అందడం లేదని వారు తెలిపారు. సేఫ్టీ కిట్లు



మాత్రమే కొంతమందికి ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు ఏజెన్సీ ప్రాంతంలోని గీతా కార్మికుల గౌడ సొసైటీలు లేనందున ప్రమాద బీమా నిధుల కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించకపోవడంతో అనేక కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాయని తెలిపారు.ఇటీవల తెలంగాణ ప్రభుత్వం బార్‌షాప్ టెండర్లలో గౌడ సోదరులకు 15 శాతం కేటాయించినప్పటికీ, ఏజెన్సీ ప్రాంతంలోని గౌడులకు బార్ షాపులకు టెండర్లు వేసే అవకాశం లేదని ఆవేదన వ్యక్తం చేసారు ఏజెన్సీ ప్రాంతంలోని గౌడులకు కూడా బార్ షాప్ టెండర్లను అవకాశం కల్పించాలని గౌడ సోదరులు కోరుతున్నారు "ఏజెన్సీ ప్రాంతాల్లో గౌడ సోదరులకు న్యాయం జరగాలంటే సొసైటీ హక్కులు పునరుద్ధరించాలి, ప్రమాద బీమాకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని కొంపెల్లి మల్లేష్ గౌడ్ ప్రభుత్వాన్ని ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులను కోరారు

## ఏజెన్సీ ప్రాంతంలో రిజిస్ట్రేషన్ లేని చీటీ వ్యాపారస్తులపై చర్యలు తీసుకోవాలి

### - దాసరి శేఖర్

భద్రాచలం టౌన్, నవంబర్ 13(ప్రజాజ్యోతి)
భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో రిజిస్ట్రేషన్ లేని చీటీ వ్యాపారస్తులపై చర్యలు తీసుకోవాలి అని భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు దాసరి శేఖర్



కోరారు. పట్టణంలో స్థానిక అశోక్ నగర్ కాలనీ నందు మాల మహానాడు పట్టణ అధ్యక్షులు చనగా అర్జున్ అధ్యక్షతన జరిగిన మాల మహానాడు పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశంలో అయన మాట్లాడుతూ పట్టణంలో చట్టాలకు విరుద్ధంగా కొంతమంది వలస వచ్చి చీటీ వ్యాపారాలతో ప్రజలను మభ్యపెడుతున్నారని కమిషన్లు ఎక్కువ వస్తున్నాయని ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, భద్రాచలంలో చీటీ వ్యాపారాలు నడుపుతున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, రిజిస్ట్రేషన్ లేని సిటీలు ప్రజలు వేయవద్దని దాసరి శేఖర్ కోరారు.ఈ కార్యక్రమంలో కందుల పాపయ్య,రమేష్,శీను కుమార్, రామకృష్ణ, బాబురావు, బుర్రి బేబీ, రమాదేవి కుమారి,ఉష తదితరులు పాల్గొన్నారు.

## రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యం:ఎమ్మెల్యే

ఇల్లందు, నవంబర్ 13, ప్రజాజ్యోతి:
ఆరుకాలం కష్టంచి పంట పండించిన రైతులు రాజుగా చేయడమే ప్రజా పాలన ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కోరం కనకయ్య స్పష్టం చేశారు. గురువారం మండల పరిధిలోని కొమరారం గ్రామంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల పంటలకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మండలానికి ఒక కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, రాష్ట్రస్థాయి అధికారుల సహకారంతో రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా ఇల్లందు మండలంలో రెండవ మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. ఈ ప్రాంతంలో రైతుల పంటలకు నిరంతరం నీరు అందే అవకాశం లేనందున, వర్షాలు, బోర్ల ద్వారానే పంటలను పండించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈసారి అధిక వర్షాల వల్ల కొంత ఇబ్బంది కలిగిన పంటను సైతం కొంత రేటు తగ్గించైనా సరే కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. దళారుల వద్ద పంటలను అమ్మి రైతులు ఆర్థికంగా నష్టపోవద్దని సూచించారు. రైతుల పంటలకు పెట్టుబడి పెట్టిన వ్యాపారస్తులకు పంటను అమ్మిన తర్వాత అయినా, లేనియెడల ప్రభుత్వం నిర్ణయించిన ధరకు వారికే విక్రయించాలని కోరారు. వ్యాపారస్తులకు సక్రమంగా డబ్బులను చెల్లిస్తేనే మరల రైతులకు వారు పెట్టుబడి పెడతారన్నారు. రైతులను ఎవరైనా





ఇబ్బందులకు గురి చేసి తక్కువ ధరకు పంటను కొనుగోలు చేయాలని చూస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, పిఎసిఎస్ చైర్మన్ మెట్ల కృష్ణ, పిఎసిఎస్ వైస్ చైర్మన్ పోలేపల్లి నాగేశ్వరరావు, పిఎసిఎస్ డైరెక్టర్ కిన్నెర నర్సయ్య, ఆత్మ కమిటీ డైరెక్టర్లు రమేష్, వసంతరావు, మండల వ్యవసాయ శాఖ అధికారి సతీష్, ఇల్లందు పిఏసీఎస్ సీఈఓ హీరాలాల్, మాజీ వైస్ యంపిపి మండల రాము, ఎస్ఐలు నాగుల్ మీరా, సమ్మిరెడ్డి, నాయకులు ముక్తి కృష్ణ, బండి ఆనంద్, రైతులు, పిఏసీఎస్ సిబ్బంది, వ్యాపారులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

ఇల్లందు, నవంబర్ 13, ప్రజాజ్యోతి:
ఇల్లందు జమియత్ – ఎ – ఉలమా ఆధ్వర్యంలో ఇల్లందు పట్టణంలోని అయితా ఫంక్షన్ హాల్ లో ఈ నెల 16న ఇండోకేర్ హాస్పిటల్ ఖమ్మం వారిచే జరగనున్న ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇనాయతుల్లా రషిది, గౌస్ లు కోరారు. గురువారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఉచిత వైద్యశిబిరంలో డాక్టర్ ఫయ్యాజ్ షేక్ పర్యవేక్షణలో దీర్ఘకాలిక దగ్గు, అలెర్జీ, అస్తమా, క్షయ (టీబి), గురక, న్యూమోనియా, ఫ్లూరల్, ఎఫ్యూషన్, సైనసైటీస్, ఛాతి నొప్పి, షుగర్, నిద్ర సమస్యలతో పాటు ఊపిరితిత్తుల సామర్థ్య పరీక్ష, షుగర్, గుండె పరీక్ష, 2డి ఎకో, గుండెకు సంబందించిన అన్ని చికిత్సలతో పాటు పరీక్షలు చేయడం జరుగుతుందని తెలిపారు. 16వ తేదీ ఆదివారం ఉదయం 8:30 గంటల నుండి సాయంత్రం 4 గంటల వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ముఫ్తీ ఇలియాస్ కాష్ మీ, ముఫ్తీ అమానా తుల్లా, మాల్వి సర్వర్, ఆఫీస్ అఖిల్, ఇబ్రహీం, యాకుబ్ ఆలం, అబ్రార్, అబ్దుల్ రెహమాన్, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.



# తమిళనాడు తరహాలో రాజ్యాంగ సవరణ చేసి 9వ షెడ్యూల్లో పెట్టాలి

**ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాస్**
**బీసీ సమాజ్ ఆధ్వర్యంలో బీసీ సమాజ్ "చాయ్ పే చర్చ"**

మంచిర్యాల ,13,నవంబర్ (ప్రజాజ్యోతి ) : తమిళనాడు తరహాలో రాజ్యాంగ సవరణ చేసి 9వ షెడ్యూల్లో పెడితేనే బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత ఉంటుందని బీసీ సమాజ్ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాస్ అన్నారు. బీసీ సమాజ్ మంచిర్యాల జిల్లా ఆధ్వర్యంలో మంచిర్యాలొని బాయ్స్ హై స్కూల్ మైదానంలో "చాయ్ పే చర్చ" కార్యక్రమంలో బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ, బీసీలకు రిజర్వేషన్లు అమలు కావాలంటే అన్ని పార్టీలు చిత్తశుద్ధితో



పనిచేస్తేనే సాధ్యమవుతాయని అన్నారు. బీసీలకు 42 శాతం విద్య, ఉద్యోగ ,స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇవ్వాలని లేనిపక్షంలో బీసీల నుంచి తీవ్ర వ్యతిరేకతను మూటగట్టుకోవాల్సి వస్తుందన్నారు. వివిధ కుల సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ, బీసీ భావజాలాన్ని నియోజకవర్గాలకు మండలాలకు గ్రామస్థాయికి విస్తరించినప్పుడే బీసీలకు రాజ్యాధికారం సిద్ధిస్తుందని, మన ఓటు మనకే వేసుకుని బీసీలను అత్యధిక మందిని చట్టసభల్లోకి పంపేందుకు కంకణబద్ధులై పని చేయాలని సూచించారు.ఈ దీక్ష కార్యక్రమంలో కర్రే లచ్చన్న సీనియర్ అడ్వకేట్ బిసి జిల్లా నాయకులు. కరుణ శ్రీధర్ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు. రంగు రాజేశం సామాజిక న్యాయవేదిక కన్వీనర్. కనుకుంట్ల మల్లన్న బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు. కామిల్ల జయ రావు సామాజిక ఉద్యమ నాయకులు.రిటైర్డ్ ఎం ఈ ఓ దుర్గం రాజేశం గౌడ్. బీసీ సమాజ్ జిల్లా నాయకులు. వైద్య భాస్కర్. పొట్టాల మల్లేష్.ఏదునూరి రమేష్. మంచెర్ల సదానందం.వెన్నంపల్లి రవీందర్ .నులిగొండ ప్రకాష్. చల్ల విజయ్ కుమార్. తాటిపాముల సమ్మయ్య. చంద్రగిరి శంకర్. దీటి సతీష్. నీరేటి రాజన్న. రాపోలు సంతోష్. బీసీ నాయకులు పాల్గొన్నారు.

# పేలుడు ఘటనలో 13కు చేరిన మృతుల సంఖ్య

మొదటిపేజీ తరువాయి..

మరో 20 మంది క్షతగాత్రులను చికిత్స నిమిత్తం లోక్‌నాయక్ జయప్రకాష్ నారాయణ్ తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మరుసటి రోజు ముగ్గురు ప్రాణాలు కోల్పోగా.. ఇప్పుడు మరో వ్యక్తి మృతి చెందినట్లు అధికారులు తెలిపారు. మిగతావారికి ఆసుపత్రిలో చికిత్స కొనసాగుతోంది. ఘటనాస్థలంలో భయానక దృశ్యాలు ప్రతి ఒక్కరినీ కలచివేస్తున్నాయి. ఆ పేలుడు తీవ్రతకు మృతదేహాలు ఛిద్రమై మాంసపు ముద్దలు కొన్ని వందల మీటర్ల దూరంలో ఎగిరిపడ్డాయి. తాజాగా లజపతిరాయ్ మార్కెట్‌లోని ఓ దుకాణంపై తెగిపడిన చేయిని దర్యాప్తు అధికారులు గుర్తించారు.ఎర్రకోట కారిడార్‌కు ఎదురుగా ఉన్న ఈ దుకాణం.. పేలుడు జరిగిన ప్రాంతానికి దాదాపు 300 మీటర్ల దూరంలో ఉంది. ఈ దుకాణం పైకప్పుపై మోచేతి కింది భాగం వరకు ఉన్న చేయిని ఫోరెన్సిక్ అధికారులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. డీఎన్ఏ పరీక్షలతో ఈ శరీర భాగం మృతుల్లో ఎవరిదో గుర్తించనున్నారు. ఇక, ఈ పేలుడులో మృతిచెందిన వారి శరీరాలకు పోస్ట్‌మార్టం నిర్వహించారు. చాలా మృతదేహాలపై బలంగా దెబ్బలు తగిలిన గాయాలున్నట్లు గుర్తించారు. పేలుడు తీవ్రతకు వారు ఎగిరి సమీపంలోని గోడకు లేదా నేలపై బలంగా పడిపోయి ఉంటారని ఫోరెన్సిక్ అధికారులు అనుమానిస్తున్నారు. ఇక, మృతుల్లో చాలామందికి ఊపిరితిత్తులు, చెవులు, ఉదరభాగం తీవ్రంగా దెబ్బతిన్నట్లు ఫోరెన్సిక్ నివేదిక వెల్లడించింది.ఈ ఘటనకు హైగ్రేడ్ పేలుడు పదార్థాలను వినియోగించినట్లు ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ అధికారులు వెల్లడించారు. ఘటనాస్థలం నుంచి దాదాపు 40 నమూనాలను సేకరించారు. వీటిల్లో బు÷-లలెట్లు, రెండు వేర్వేరు రకాల పేలుడు పదార్థాలు ఉన్నట్లు గుర్తించారు. అందులో ఒకటి అమ్మోనియం నైట్రేట్‌ను పోలినట్లుగా ఉందన్నారు. రెండోది దీనికంటే శక్తిమంతమైనది అయి ఉండొచ్చని అనుమానిస్తున్నారు. సోమవారం సాయంత్రం 6.50 గంటల ప్రాంతంలో ఈ పేలుడు ఘటన చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. ఇందులో మృతుల సంఖ్య 13కు పెరిగినట్లు పోలీసులు తాజాగా వెల్లడించారు. భాగ్యనగరంలో హైఅలర్ట్ కొనసాగుతోంది. దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన బాంబు పేలుళ్ల నేపథ్యంలో మెట్రో నగరాల్లో హై అలర్ట్ కొనసాగుతోంది. బస్టాండ్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లు , శంషాబాద్ ఎయిర్ పోర్టులలో విస్తృత తనిఖీలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో రైల్వే పోలీసులు తనిఖీలు చేపట్టారు. రైల్వే స్టేషన్‌లో బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో అధికారులు తనిఖీలు నిర్వహించారు. మతపరమైన ప్రాంతాలు, పర్యాటక ప్రాంతాలు, షాపింగ్ మాల్స్‌లోనూ సోదాలు జరుగుతున్నాయి. అనుమానాస్పద వస్తువులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సిటీ పోలీసులు ఆదేశాలు జారీ చేశారు. హోటల్స్‌పై పోలీసులు నిఘా పెంచారు. ఇక.. దేశంలో ఎక్కడ, ఏ ప్రాంతంలో పేలుళ్లు జరిగినా వాటి మూలాలు హైదరాబాద్‌లో ఉండటం తీవ్ర కలకలం రేపుతున్న విషయం. ఎన్ఐఏ, వివిధ రాష్ట్రాలకు చెందిన పోలీసులు రాష్ట్రంలో తనిఖీలు చేయగా.. అనుమానిత వ్యక్తులు పట్టుబడటం ఆందోళన కలిగిస్తోంది. ఇటీవల రాజేంద్రనగర్‌లో ఉగ్రవాద ఆరోపణలతో డాక్టర్ అహ్మద్ మొహియుద్దీన్ సయ్యద్‌ను గుజరాత్ ఏటీఎస్ పోలీసులు అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. గత అర్ధరాత్రి సయ్యద్ ఇంట్లో సోదాలు జరిపిన గుజరాత్ పోలీసులు.. పలు వస్తువులను స్వాధీనం చేసుకున్నారు.÷ూగా... రెండు రోజుల క్రితం ఢిల్లీలో భారీ పేలుడు ఘటన దేశాన్ని ఉలిక్కిపడేలా చేసింది. ఎర్రకోట మెట్రోస్టేషన్ సిగ్నల్ వద్ద నిలిచిన ఓ కారులో పేలుడు సంభవించింది. ఈ ఘటనలో పలువురు ప్రాణాలు కోల్పోగా.. అనేక మంది తీవ్రంగా గాయపడ్డారు. ఢిల్లీ బ్లాస్ట్‌తో దేశవ్యాప్తంగా మెట్రో నగరాల్లో హైఅలర్ట్ కొనసాగుతోంది.

# రాజకీయ పార్టీలు బీసీల రిజర్వేషన్ పైన చిత్తశుద్ధిగా వ్యవహరించాలి

## బీసీ రిజర్వేషన్లను పార్లమెంట్లో పెట్టాలని బీసీల ధర్మపోరాట దీక్ష

మంచిర్యాల ,13,నవంబర్ (ప్రజాజ్యోతి ) : రాజకీయ పార్టీలు బీసీల రిజర్వేషన్ పైన చిత్తశుద్ధిగా వ్యవహరించాలని బీసీ జేఏసీ నాయకులు కోరారు . బీసీ జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంచిర్యాల జిల్లా కేంద్రం ఐబీ చౌరస్తాలో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ముందు బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బీసీల ధర్మపోరాట దీక్షను నిర్వహించారు . దీక్షకు ముందుగా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కు పూలమాల వేసి బీసీ జేఏసీ నాయకులు కు బీసీ జేఏసీ జిల్లా కుల సంఘాల నాయకులు సంగెపు ఎల్లయ్య, వైద్య భాస్కర్, రాజేశం గౌడ్, పూల మాలలు వేసి దీక్షను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ జేఏసీ మంచిర్యాల జిల్లా కో - ఆర్డినేటర్ ఒడ్డేపల్లి మనోహర్,జాతీయబీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీసీజేఏసీ జిల్లా నాయకులు డా. నిలకటేశ్వర్ గౌడ్ లు మాట్లాడుతూ, సుప్రీంకోర్టు నిబంధనలకు అనుకూలంగా బీసీ రిజర్వేషన్లకు రాష్ట్రంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు స్థానిక సంస్థల రిజర్వేషన్ కల్పిస్తూ జీవోను తీసుకొని రావడం జరిగిందని, కానీ కొంతమంది అగ్రకుల నాయకులు బీసీల రిజర్వేషన్లను సహించలేక తెలంగాణ హైకోర్టుకు పోవడం జరిగిందన్నారు . కావున బీసీలకు రావలసిన రిజర్వేషన్లను అడ్డుకోవడం మూలంగా స్థానిక సంస్థలలో బీసీలకు రావాల్సిన 42 శాతం రిజర్వేషన్ రాకుండా పోవడం వల్ల బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బీసీల ధర్మపోరాట దీక్షను చేయడం జరిగిందన్నారు . ఇప్పటికైనా బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి మద్దతు తెలుపుతూ కేంద్రంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం , ముఖ్యంగా ఎన్డీఏ ప్రభుత్వానికి పెద్దన్న పాత్ర పోషిస్తున్న బిజెపి ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం తీసుకునే నిర్ణయానికి



మద్దతుగా పార్లమెంటులో చట్ట సవరణ చేసి , 9 షెడ్యూల్లో పెట్టి బీసీలకు చట్టబద్ధంగా రిజర్వేషన్లను అందించాలని బీసీ జేఏసీ డిమాండ్ చేస్తుందన్నారు . లేనిపక్షంలో రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు బీసీ ప్రజలు ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు . అన్ని రాజకీయ పార్టీలు బీసీ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఈ పోరాటాలకు మద్దతు ఇవ్వాలని కోరారు . ఇప్పటికైనా రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం , అఖిలపక్ష కమిటీని ఎన్డీఏ ప్రభుత్వం నడిపిస్తున్న బీసీ ప్రధానమంత్రి అయిన నరేంద్ర మోడీ దగ్గరికి తీసుకుపోవాలని కోరారు . దశాబ్దాల కాలంగా జరుగుతున్న బీసీ రిజర్వేషన్ పోరాటం తుది దశకు చేరిందని, ఈ పోరాటాన్ని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు గుర్తించాలని లేనిపక్షంలో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బీసీ ప్రజలందరి చేత తెలంగాణ ఉద్యమ తరహాలో ఉద్యమాలను చేయడానికి బీసీ జేఏసీ సిద్ధంగా ఉందన్నారు .. ఈ బీసీల ధర్మ పోరాట దీక్షలో బీసీ జేఏసీ జిల్లా నాయకులు కర్రే లచ్చన్న,కట్కోజుల రమణ,యాదబోయిన రాజన్న యాదవ్, సంగేపు ఎల్లన్న , వైద్య భాస్కర్, దేవసాని నాగరాజు, దుర్గం రాజేశం గౌడ్, ముదిగుంట కిష్టయ్య,కొండిల్ల శ్రీనివాస్, కుందారపు రవి, మార్త మారుతి, శ్రీనివాస్ గౌడ్, గుత్తుల రాంబాబు, ఆడెపు గణేష్,వేముల మల్లేష్ బీసీ జేఏసి మహిళా జిల్లా నాయకులు వనజ,లక్ష్మి, బీసీ స్టూడెంట్ నాయకులు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా రెసోనెన్స్ రెసోఫెస్ట్ 2025

శేరిలింగంపల్లి,నవంబర్ 13 (ప్రజాజ్యోతి): రెసోనెన్స్ జూనియర్ కాలేజీలు, స్కూళ్లు సంయుక్తంగా వార్షిక సాంస్కృతిక,విద్యా మహోత్సవం రెసోఫెస్ట్ 2025'ను గచ్చిబౌలీ ఇండోర్ స్టేడియంలో నిర్వహించారు. విద్యార్థుల సృజనాత్మకతకు వేదికగా ఈ వేడుక వైభవంగా సాగింది.రెండు రోజుల ఈ వేడుకలో మొదటి రోజు హైదరాబాద్, తెలంగాణలోని 35 క్యాంపస్‌లకు చెందిన ఏడు వేల మందికి పైగా విద్యార్థులు ఉ



త్సాహంగా పాల్గొన్నారు.ఈ ప్రారంభ వేడుకకు వివిధ రంగాల ప్రముఖులు హాజరయ్యారు.వీరిలో తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి ఎస్ కృష్ణ ఆదిత్య,జాగిల్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్,రాజ్ పీ నారాయణ, బ్రహ్మోస్ ఎయిరోస్పేస్ సీఈఓ,ఎండీ డాక్టర్ జయతీర్థ్ ఆర్ జోషి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ వేడుకకు ప్రముఖ సినీ తారలు విచ్చేశారు. దర్శకులు నాగ్ అశ్విన్,నటులు శర్వానంద్, కిరణ్ అబ్బవరం, ప్రియదర్శి,యాంకర్ సుమ కనకాల, సినీ నటి ఆనంది పాల్గొన్నారు.ఈవెనింగ్ వేడుకలో నృత్యం,సంగీతం,నాటక రంగాల్లో ప్రదర్శనలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి.

అంతర్ క్యాంపస్ పోటీల్లో విజేతలైన విద్యార్థులను, ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థల్లో ప్రవేశం పొందిన వారిని సత్కరించారు.ఈ




సందర్భంగా రెసోనెన్స్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ మేనేజింగ్ డైరెక్టర్,ఐఐఎం అహ్మదాబాద్ పూర్వ విద్యార్థి ఎన్ పూర్ణచంద్రరావు మాట్లాడుతూ... 'రెసోఫెస్ట్' అనేది జిజ్ఞాస,సృజనాత్మకత, స్వభావం అనే మూడు అంశాలపై పండుగ అన్నారు. ఇది ఒక కార్యక్రమం మాత్రమే కాదని,రెసోనెన్స్ ఆత్మను ప్రతిబింబించే ఒక కార్యక్రమం అన్నారు. ఇక్కడ విద్యార్థులు తమ బలాలను గుర్తించవచ్చన్నారు.రెసోనెన్స్ తాత్త్విక దృక్పథం 'నిష్ఠతో మేధస్సును పెంపొందించడం'అనే విలువలపై ఆధారపడి ఉందన్నారు. క్రమశిక్షణ, నైతికత, సృజనాత్మకత, భావోద్వేగ మేధస్సు మధ్య సమతుల్యత సాధించే పాఠశాల వాతావరణాన్ని నిర్మించామని తెలిపారు. రెసోనెన్స్ ఒకే విజన్ నుంచి ప్రారంభమై స్కూల్స్, జూనియర్ కాలేజీలు,ఫౌండేషన్ ప్రోగ్రామ్‌లు, ఈ-లెర్నింగ్ విభాగాలను కలిగి ఉన్న సమగ్ర విద్యా వ్యవస్థగా ఎదిగిందన్నారు.విద్యార్థులను విజయం కోసం మాత్రమే కాకుండా,అర్థవంతమైన జీవితం కోసం కూడా సిద్ధం చేస్తుందనితెలిపారు.హైదరాబాద్‌లో 16 కొత్త రెసోనెన్స్ స్కూల్ క్యాంపస్‌లను ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కొత్త క్యాంపస్‌లు ఆధునిక బోధనా విధానాలు సంప్రదాయ విద్యా విలువలతో సమన్వయం చేస్తూ,విద్యార్థుల్లో విమర్శనాత్మక ఆలోచన,ఆత్మవిశ్వాసం, బాధ్యతతో జీవించే గుణాలను పెంపొందించే సమగ్ర విద్యా అనుభవాన్ని అందించనున్నామని చెప్పారు.రెసోనెన్స్‌లో మా లక్ష్యం కేవలం విద్యను అందించడం కాదని, విద్యార్థులను ఉన్నత స్థాయికి చేర్చడం అన్నారు. ప్రతి విద్యార్థి తన సామర్థ్యాన్ని గుర్తించడం, ఉత్తమ భవిష్యత్తుకు దోహదపడే వ్యక్తిగా మారడం మా లక్ష్యమన్నారు.ఈ కొత్త పాఠశాలలు ఆ దృష్టి కోణాన్ని ప్రతిబింబిస్తున్నాయని తెలిపారు.

# నేడు బీహార్ ఎన్నికల ఫలితాలు

మొదటిపేజీ తరువాయి..

అధికారాన్ని నిలబెట్టుకుంటారా? లేదా? అనేది నేటితో తేలిపోతుంది. ఎగ్జిట్ పోల్ సర్వేల ప్రకారం మళ్లీ ఎన్‌డిఎ గెలుస్తుందని ప్రకటించారు. అయితే దీనిని తేజస్వియాదవ్ కొట్టి పారేశారు. సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిగా చేసి రికార్డు నెలకొల్పిన నితీశ్ కుమార్ ఈసారి గెలిస్తే సరికొత్త చరిత్ర సృష్టించిన వారవుతారు. ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభం కానుంది. ఓట్ల లెక్కింపు కోసం అన్ని ఏర్పాట్లు చేసినట్టు ఎన్నికల సంఘం ఇటీవల తెలిపింది. కౌంటింగ్ సెంటర్లలో రెండంచెల భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేశామని వెల్లడించింది. మొదటి భద్రతా వలయంలో కేంద్ర పారామిలిటరీ దళాలు, ఆ తరువాత రాష్ట్ర పోలీసు బలగాలతో పహారాను ఏర్పాటు చేసినట్టు తెలిపింది. 24/7 సీసీటీవీ నిఘా కూడా ఉంటుందని వెల్లడించింది. ఇక ఓట్లు భద్రపరిచిన ప్రతి స్ట్రాంగ్ రూమ్ క్యాంపస్ వద్ద జిల్లా సీనియర్ అధికారుల పర్యవేక్షణలో ఓ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. జిల్లా ఎలక్షన్ ఆఫీసర్లు, రిటర్నింగ్ ఆఫీసర్లు స్టాం÷-రగ్ రూమ్‌లను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని ఈసీ ఆదేశించింది. ఈసారి ఎన్నికల్లో ఓటింగ్ భారీ స్థాయిలో నమోదైన విషయం తెలిసిందే. 243 అసెంబ్లీ నియోజకవర్గాలకు నవంబర్ 6, 11 తేదీల్లో రెండు దశల్లో ఓటింగ్ నిర్వహించగా రికార్డు స్థాయిలో 67.13 శాతం మేర పోలింగ్ జరిగింది. దీంతో, ప్రజాతీర్పుపై ఉత్కంఠ పతాకస్థాయికి చేరుకుంది. ఈ ఎన్నికల్లో ఎన్డీయే క్లీన్ స్వీప్ చేస్తుందని ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. ప్రతిపక్ష మహాగఠ్‌బంధన్ కూటమి నేత తేజస్వీ యాదవ్ మాత్రం ఈ అంచనాలను కొట్టిపారేశారు. తమ కూటమి



మంచి మెజారిటీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని అన్నారు.సీఎం నితీశ్ సారథ్యంలోని జేడీ(యూ), బీజేపీతో సహా ఎన్డీయే (ఔఆం) కూటమిలోని ఐదు పార్టీలు బరిలో నిలిచాయి. జేడీ(యూ), బీజేపీలు 101 నియోజకవర్గాల్లో తమ అభ్యర్థులను బరిలోకి దింపాయి. ఇక ఆర్‌జేడీ, కాంగ్రెస్, సీపీఐ(ఎమ్ఎల్) లిబరేషన్, ఇతర లెఫ్ట్ పార్టీలు, వికాస్‌శీల్ ఇన్సాన్ పార్టీలు మహాగఠ్‌బంధన్‌గా (మహాకూటమి) ఏర్పడి ఎన్నికల్లో తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నాయి. బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన ఓట్ల లెక్కింపు ప్రక్రియకు ఎన్నికల సంఘం రంగం సిద్ధం చేసింది. శుక్రవారం ఉదయం 8.00 గంటలకు ఈ ఓట్ల లెక్కింపు ప్రారంభం కానుంది. తొలుత పోస్టల్ బ్యాలెట్ల ఓట్ల లెక్కింపు జరుపుతారు. అనంతరం అంటే.. 8.30 గంటలకు ఓట్లు లెక్కింపు ప్రారంభమవుతుంది. అందుకోసం 243 రిటర్నింగ్ అధికారులు, 243 పరిశీలకుల ఈ ఓట్ల లెక్కింపును పర్యవేక్షించనున్నారు. ప్రతి టేబుల్ వద్ద ఒక సూపర్‌వైజర్, కౌంటింగ్ అసిస్టెంట్, మైక్రో- అబ్జర్వర్లతో సిబ్బందిని ఏర్పాటు చేశారు. అందుకోసం ఎన్నికల సంఘం 4,372 కౌంటింగ్ టేబుల్స్ ఏర్పాటు చేసింది. అభ్యర్థులు నియమించిన 18 వేల మందికిపైగా ఏజెంట్స్ సైతం ఈ లెక్కింపు ప్రక్రియను పర్యవేక్షిస్తారు. రాష్ట్రంలోని మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకు రెండు విడతలుగా పోలింగ్ నిర్వహించారు. నవంబర్ 6వ తేదీన 121 స్థానాలకు, నవంబర్ 11వ తేదీన 122 స్థానాలకు పోలింగ్ నిర్వహించారు. ఈ రెండు విడతల్లో ఓటర్లు భారీగా పోలింగ్ కేంద్రాలకు క్యూకట్టారు. దీంతో 67.13 శాతం పోలింగ్ నమోదయింది. 1951 తర్వాత.. ఆ రాష్ట్రంలో ఇంత భారీగా పోలింగ్ నమోదకావడం ఇదే తొలిసారి. ఇక ఈ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయం సాధిస్తుందంటూ ఇప్పటికే ఎగ్జిట్ పోల్స్ సర్వేలు స్పష్టం చేశాయి. మరి ఏ పార్టీకి ఓటరు పట్టం కట్టాడనే దానిపై శుక్రవారం సాయంత్రానికి స్పష్టత రానుంది. మరో వైపు ఈ అసెంబ్లీ ఎన్నికలతోపాటు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో జరిగిన ఉప ఎన్నికల ఫలితాలు కూడా ఇదేరోజు ప్రకటించనున్నారు. అందుకు సంబంధించిన ఏర్పాట్లును ఎన్నికల సంఘం సిద్ధం చేసింది. అందులో హైదరాబాద్ నగరంలోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానం సైతం ఉంది. ఈ అసెంబ్లీ స్థానానికి మంగళవారం అంటే.. నవంబర్ 11వ తేదీన ఉప ఎన్నికను నిర్వహించారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో ఫీజులు కడతా..

ఙమొదటిపేజీ తరువాయి..

విద్యార్థులందరికీ ఎస్ఎస్‌సీ బోర్డు పరీక్ష ఫీజును తానే కడతానని ప్రకటించారు. ఈ మొత్తాన్ని ఎంపీగా తనకు వచ్చే వేతనం నుంచి భరించాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ అందించిన అంత్యోదయ స్ఫూర్తితోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన 'ఎక్స్' వేదికగా ప్రకటించారు. పదో తరగతి పరీక్షలు రాయనున్న విద్యార్థులకు ఈ సందర్భంగా ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ అంశంపై హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందనకు రాసిన లేఖను ఆయన 'ఎక్స్'లో షేర్ చేశారు. ఏ ఖాతాలో ఈ మొత్తాన్ని డిపాజిట్ చేయాలనే విషయాన్ని తనకు తెలియజేయాలని కలెక్టర్‌ను కోరారు. అలాగే, పాఠశాలల వారీగా పదో తరగతి విద్యార్థుల వివరాలు, ఎంత మొత్తాన్ని జమ చేయాలనే వివరాలను కూడా తెలియజేయాలన్నారు. ఇదిలావుంటే కరీంనగర్‌లో ఇంతకుముందే ఇదే విధానాన్ని మరో కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రకటించారు.

# కౌంటర్ దాఖలు చేయడంలో నిర్లక్ష్యం

మొదటిపేజీ తరువాయి..

దాఖలు చేయడం లేదని ప్రభుత్వంపై మండిపడింది. వికారాబాద్ జిల్లాలో నేవీ రాడార్ స్టేషన్ కేసు విచారణ సందర్భంలో తెలంగాణ హైకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. తదుపరి విచారణ డిసెంబర్ 12కు వాయిదా వేసిన హైకోర్టు.. డిసెంబర్ 12లోపు కౌంటర్ దాఖలు చేయకుంటే.. ప్రభుత్వానికి జరిమానా విధిస్తామని హైకోర్టు హెచ్చరించింది.

# తెలంగాణ టెట్ నోటిఫికేషన్ విడుదల

మొదటిపేజీ తరువాయి..

31వ తేదీ వరకు టెట్ పరీక్షలు నిర్వహిస్తారు. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ గురువారం నోటిఫికేషన్ విడుదల చేసింది. కాగా.. 2025 ఏడాదికి సంబంధించి తొలి విడత టెట్ నోటిఫికేషన్ గత జూన్‌లో విడుదల చేశారు. ఇప్పటికే పరీక్షలు పూర్తి చేయగా.. జులై 22న ఫలితాలు సైతం వెల్లడించారు. తాజాగా రెండో విడత టెట్ నోటిఫికేషన్ గురువారం విడుదల చేశారు. ఇక ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు సైతం టెట్‌లో అర్హత సాధించాలంటూ ఇప్పటికే సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ఈ నేపథ్యంలో తమ ఉద్యోగాల్లో కొనసాగాలంటే.. టీచర్లంతా ఈ టెట్ పాస్ కావాల్సి ఉంది. ఈ పరీక్షకు శుక్రవారం ( నోటిఫికేషన్ విడుదల చేస్తారు. శనివారం నుంచి నవంబర్ 29 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఏటా రెండుసార్లు టెట్ నిర్వహించాల్సి ఉండగా.. ఈ ఏడాది జూన్‌లో తొలి విడత పరీక్షలు నిర్వహించి.. జులై 22న ఫలితాలు వెల్లడించిన విషయం తెలిసిందే. రెండో విడత టెట్‌కు శనివారం నుంచి దరఖాస్తుల ప్రక్రియ మొదలుకానుంది.

# చెట్టును ఢీకొట్టిన కారు: ఇద్దరుమృతి

హన్మకొండ,నవంబర్13(ప్రజాజ్యోతి): కారు చెట్టును ఢీకొట్టిన ఘటనలో ఇద్దరు మృతి చెందగా.. మరో ఇద్దరికి గాయాలయ్యాయి. ఈ ఘటన హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం కొత్తగట్టు శివారులో బుధవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం రేపాక పల్లికి చెందిన పార్శ సంపత్, హనుమకొండ జిల్లా పరకాల మండలానికి చెందిన బొంపల్లి కిషన్, వెంకటేశ్ , ఆత్మకూరుకు చెందిన చింతపట్ల మురళీకృష్ణలు కలిసి కారులో పరకాల నుంచి హనుమకొండ వైపు వెళ్తున్నారు. అర్ధరాత్రి సమయంలో కొత్తగట్టు శివారులో కారు అతివేగంగా వెళ్తూ రహదారి పక్కనున్న చెట్టును బలంగా ఢీకొట్టింది.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967